ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు : fb.com/vaartha Digital
Published from Guntur, Ongole,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-6-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 136 పేజీలు: 12 వెల: 6.50

ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడిన రష్యా
కర్ణాటకలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలు
9లో

# ఎపిలో పెట్టుబడులకు రండి

## సింగపూర్‌లో భారత్ హైకమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సిఎం చంద్రబాబు భేటీ

### ఎపి విద్యాసంస్థలతో భాగస్వామ్యానికి సిఎం వినతి

### షిప్ బిల్డింగ్ పరిశ్రమకు ఎపి అనుకూలమని వెల్లడి


సోమవారం సింగపూర్‌లో ఇండియన్ హైకమిషనర్ డా. శిల్పక్ అంబులేతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ టెక్ రంగ అవసరాలు తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ యువత సిద్ధంగా ఉందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎపిలో పెట్టుబడులకు ముందుకు రండి, అన్ని విధాలుగా సహకరిస్తాం స్పష్టం చేసారు.. తొలిరోజు పర్యటనలో ముందుగా... సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. భారత్‌లో సింగపూర్‌కు ఉన్న ఆర్థిక, వాణిజ్య ఒప్పందాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఎపి అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని సిఎం స్పష్టం చేశారు. సింగపూర్ కంపెనీలు ఎపిలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని సిఎం కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని సిఎం వివరించారు. ఎపిలో కొత్తగా అందుబాటులోకి పోర్టులు అందుబాటులోకి వస్తున్నందున షిప్ బిల్డింగ్, సివిల్ ఏవియేషన్, మెయింటెనెన్సు, రిపేర్స్ ఓవర్ హాలింగ్ కేంద్రాలకు నెలకొల్పేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎపిలో హార్టికల్చర్ ఉత్పత్తుల ట్రేసింగ్, సర్టిఫికేషన్‌కు వెళ్తున్నామని సిఎం వివరించారు. రోబోటిక్స్, మెడికల్ డివైజెస్, హార్డ్ >>2

## సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ, జూన్15,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ ప్రధాన మంత్రి లారెన్స్ వాంగ్‌తో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాద పూర్వకంగా భేటీఅయ్యారు.సింగపూర్ ప్రధాని అధికారిక నివాసంలో 30 నిముషాల సేపు సమావేశమైన ఇరువురు నేతలు పలు అంశాలు చర్చించారు. టెక్నాలజీ, సెమీకండక్టర్లు, క్వాంటం, ఎఐ, యూనివర్సిటీల్లో పరిశోధనలకు సంబంధించి సహకారం అందించాలని సిఎం చంద్రబాబు కోరారు. సెమీ కండక్టర్ల తయారీ ఎకోసిస్టమ్, కెపాసిటి బిల్డింగ్‌లో తోడ్పాటు ఇవ్వాలని సింగపూర్ ప్రధానిని ముఖ్యమంత్రి కోరారు. అమరావతి సహా రాష్ట్రంలోని వివిధ నగర, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ గవర్నెన్స్‌లోనూ సహకారం అందివ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం ద్వారా పంటలు పండిస్తున్నట్టు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌కు ముఖ్యమంత్రి తెలి >>2


సోమవారం బ్రాటిస్లావాలో భారత్-స్లోవేకియా మధ్య ఒప్పందాలు జరిగిన దృశ్యం

# స్లోవేకియాతో వాణిజ్య భాగస్వామ్యం

### డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, సైబర్ సెక్యూరిటీ తదితర రంగాలలో ద్వైపాక్షిక ఒప్పందాలు

### భారత్‌కు రావాలని స్లోవేకియా ప్రధాని రాబర్ట్ ఫికోకు ప్రధాని మోడీ ఆహ్వానం

**బ్రాటిస్లావా, జూన్ 15:** స్లోవేకియాలో తొలిసారిగా పర్యటించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, స్లోవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిపారు. డిజిటల్ టెక్నాలజీలు, రక్షణ, సైబర్ సెక్యూరిటీ, శాస్త్రీయ పరిశోధన, మొబిలిటీ, వర్ధమాన టెక్నాలజీల రంగాలలో అనేక ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భంగా భారత్ స్లోవే కియా >>2

# రాష్ట్రంలో మొదలైన 'సర్'



### జులై 14 దాకా ఇంటింటికి బిఎల్‌ఒలు

### తర్వాత ముసాయిదా ఓటర్ల జాబితా

### ఆగస్టు 20 దాకా అభ్యంతరాలు దాఖలు

### సెప్టెంబరు 22న ఓటర్ల తుది జాబితా

**విజయవాడ, జూన్ 15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ(సర్) ప్రారంభమైంది. ఇవాళ్టినుంచి అత్యంత కీలకమైన ఇంటింటి సర్వే ప్రారంభం కావడం విశేషం. జులై 14 వరకూ నెల రోజులు పాటు బూత్‌స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లనున్నారు. ఆపై ఎన్యుమరేషన్ పత్రాలను బిఎల్‌ఒలు ఇవ్వనున్నారు. మొత్తం 4.16 కోట్ల ఎన్యుమరేషన్ ఫామ్‌లు ముద్రణ కాగా, సర్వేలో 46,397 మంది బిఎల్‌ఒలు పాల్గొననున్నారు. ఇంటింటి సర్వే పూర్తయిన తర్వాత జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. ఆ రోజు నుంచి ఆగస్టు 20 వరకూ క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్తగా ఓటరుగా చేరాలంటే ఫాం6లో, చిరునామా మార్పునకు ఫాం8లో, మృతులు, అనర్హులపేర్లు తొల >>2

# అడ్డగోలు విభజనతో ఎన్నో సమస్యలు

### తెలంగాణ ఏర్పాటును మేం అడ్డుకోలేదు..

### 2 కోట్లమంది ప్రజలు నిర్వాసితులయ్యారు

### జాతీయ సమైక్యతే జనసేన లక్ష్యం

### ఢిల్లీలో జనసేన పార్టీ సమావేశంలో డి.సిఎం పవన్


సోమవారం న్యూఢిల్లీలో జరిగిన జనసేన సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్ 15, ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన జాతీయ సమైక్యతను, దేశ సంఘటితను ఆశించి,ఆ దిశలో కార్యచరణతో పని చేస్తుందని అని జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. జాతీయవాదాన్ని, దేశభక్తిని నిజంగా అర్థం చేసుకోవాలంటే ఢిల్లీ కేంద్రంగానే మాట్లాడాలని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జనసేన ప్రజాప్రతినిధులతో జరిగిన జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం ఉన్నత స్థాయి సమావేశంలో పవన్ కల్యాణ్ పాల్గొని జాతీయ సమైక్యతపై పార్టీ శ్రేణులకు కీలక దిశా నిర్దేశం చేశారు. మనం గీసుకున్న చిన్న సరిహద్దుల్లోనే ఉండిపోవడం కాకుండా, విశాల ప్రపంచాన్ని చూడటానికే ఢిల్లీని వేదికగా చేసుకున్నట్లు పవన్ ప్రకటించారు. దేశ సమగ్రతను బలి చేసేందుకు కొన్ని దేశద్రోహ శక్తులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయని, అలాంటి శక్తులకు వ్యతిరేకంగా జనసేన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశ స్ఫూర్తిని కాపాడుకోవడం అనేది ఒక్క రోజుతో అయ్యే పని కాదని, ప్రతి తరం దీనిని బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

చాలాసార్లు మనకు మనం తక్కువగా అంచనా వేసుకుంటామని, కానీ సమాజంలో ప్రతి ఒక్క వ్యక్తి కూడా మార్పు తీసుకురాగలడని పవన్ భరోసా ఇచ్చారు. "ఇటీవల కాలంలో 'కాక్రోచ్' సిద్ధాంతాలు ఎలా పుట్టుకొస్తున్నాయో చూస్తున్నాం. ఆ పరిస్థితులను చూస్తుంటే నాకు చిన్నప్పుడు చదువుకున్న చలిచీమల పద్యం గుర్తుకొచ్చింది" అని పవన్ వ్యాఖ్యానించారు. 'చలిచీమలు కూడా పామును చంపవా' అన్నట్లు ఐక్యతతో ఉంటే ఎంతటి బలమైన శక్తులనైనా ఓడించవచ్చని వివరించారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జనసేన పార్టీ ఏనాడూ అడ్డు చెప్పలేదన్నారు. కానీ, ఆనాడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విభజించిన అనాలోచిత విధానం వల్ల ఇరు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, అశాంతి నెలకొన్నాయన్నారు. ఆ అడ్డగోలు విభజన సమయంలో దాదాపు 2 కోట్ల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడి నిర్వాసితులయ్యారని గుర్తుచేశారు. విభజన జరిగి ఇన్నేళ్లయినా ఆస్తుల పంపిణీ లాంటి వారసత్వ సమస్యలు ఇవాళ్టికీ అలానే ఉండిపోయాయన్నారు. ఆనాడు రాష్ట్రాన్ని ముక్కలు చేసిన >>2

# శాంతి బాటలో అమెరికా-ఇరాన్

### 19న ఒప్పందాలపై సంతకాలు!

### ట్రంప్ వెల్లడి, ఇరాన్ ధ్రువీకరణ

### ఆ డీల్ తమకు తెలీదన్న ఇజ్రాయెల్


అమెరికా అధ్యక్షుడు ట్రంప్


ఇరాన్ ఉపవిదేశాంగ మంత్రి కాజెమ్ గరీబాబాది

**వాషింగ్టన్/ టెహ్రాన్, జూన్ 15:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరపడింది. దౌత్యపరమైన చర్చలు సఫలీకృతమైందని, గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు ముగింపు పడిందని అమెరికా అధినేత స్పష్టం చేశారు. అమెరికా - ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినట్లు ప్రపంచ దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుభవార్త చెప్పారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరిందని, హర్మూజ్ జలసంధి ఇకపై తెరిచే ఉంటుందని ట్రంప్ వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అంతకుముందు ఈ ఒప్పందం చరిత్రాత్మక దౌత్య విజయంగా అభివర్ణిస్తూ, హార్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని ముగించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుందని ట్రంప్ తెలిపారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! హర్మూజ్ జలసంధిని టోల్ లేకుండా తిరిగి తెరిచేందుకు నేను పూర్తి అధికారం ఇస్తున్నాను. అదే సమయంలో అమెరికా నౌకా దిగ్బంధనాన్ని తక్షణమే తొలగించాలని ఆదేశిస్తున్నాను. ప్రపంచ నౌకలారా, మీ ఇంజిన్లు ప్రారంభించండి" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ నెల 19న రెండు దేశాలు దీనిపై సంతకాలు చేసే అవకాశాలున్నాయి. అయితే,ఇరుదేశాలమధ్య కచ్చితంగా ఏఅంశాలు,షరతులపై ఒప్పందం >>2



## నేటినుంచి 'స్టాప్ డయేరియా'

### చిన్నారులకు ఉచితంగా మందుల పంపిణి: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాకాల ప్రారంభాన్ని దృష్టిలో పెట్టుకుని మంగళవారం(ఈ నెల16) నుంచి జులై 31వ తేదీ వరకు "స్టాప్ డయేరియా" కార్యక్రమాలు జరగనున్నాయి. 'స్టాప్ డయే రియా' కార్యక్రమం కింద రాష్ట్రంలో ఐదేళ్లలోపు ఉన్న 37,53,850 మంది చిన్నారులకు ఉచితంగా రెండు ఒఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ ట్యాబ్‌లెట్ల పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం >>2

# తిరగబడిన ఆదివాసీలు

### గిరిజనులు, పోలీసుల మధ్య తోపులాట, పాడేరులో ఉద్రిక్తత

**పాడేరు,జూన్15,ప్రభాతవార్త:** హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతంలో ప్రభుత్వ చర్యలన్ని రాజ్యాంగ వ్యతిరేక చర్యగానే ఉన్నాయని,. ఆదివాసి ప్రజలను రెచ్చగొడితే తీవ్ర ప్రతిఘటన తప్పదని.అల్లూరి జిల్లా కలెక్టర్ జియోలాజికల్ సర్వేకు ఇచ్చిన అనుమతులు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలోప్రాజెక్ట్ పరిసర గ్రామాల గిరిజనులతో పాడేరులో బారీ నిరసర్యాలీ సోమవారం నిర్వహించారు.పాడేరుప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్టీసీ మెయిన్ రోడ్డు మీదుగా జిల్లా కలెక్టరేట్ వరకు ఆదివాసిలు నిరసన ప్రదర్శన చేసారు.అసమాయ బారీ ఎత్తున ఎదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతున్నా లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ గిరిజనులు నిరసన ప్రదర్శన చేసారు. అయితే గిరిజనులు కలెక్టర్ కార్యాలయంభారీ గేటును తోసుకుని కార్యాలయం లోపటికి ప్రవేశించడానికి ప్రయత్నించగా అప్పటికే బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు అడ్డుకోగా గిరిజనులు..పోలీసుల మధ్య తోపులాట జరగటంతో ఉద్రిక్తతగా మారింది. అయితే గిరిజనులు కలెక్టరేట్ ముట్టడి చేసారు.ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కలెక్టరేట్‌గేటును మూసి వేయడంతో పెద్ద ఎత్తున గేటు ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పీ.అప్పలనరస మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టుతున్న హైడ్రో పవర్ ప్రాజెక్టుల్లో జరుగుతున్న అన్యాయాలు, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను సమగ్ర సమాచారంతో ప్రజల ముందు బయట పెట్టామన్నారు.

గ్రామ సభల ఆమోదం లేకుండా బలవంతపు సర్వేలు వల్ల ఆదివాసులను రెచ్చ గొట్టడం సరైన పద్ధతికాదని ఆదివాసీలను రెచ్చ గొడితే తీవ్ర పరిణామాలు తప్పవని ప్రభుత్వాన్ని అప్పలనరస హెచ్చరించారు.పీసా చట్టం, పంచాయతీ రాజ్ చట్టం, రాజ్యాంగ 5వ షెడ్యూల్ ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో గ్రామసభ అనుమతి తప్పనిసరి అయినప్పటికీ, గ్రామసభలను పక్కనపెట్టి సర్వేలు, భూ అన్వేషణలు, డ్రిల్లింగ్ పనులు చేపట్టడం జరుగుతోందనీ అయన తెలిపారు.. ఇది ముమ్మాటికీ రాజ్యాంగ వ్యతిరేక చర్యనీ ఆయన స్పష్టం చేశారు.ఆదివాసీలను రెచ్చగొట్టే, భయపెట్టే చర్యలు ప్రభుత్వం మానుకోవాలనీ అయన అన్నారు.

# తెరుచుకున్న హార్మూజ్



### అమెరికా, ఇరాన్ మధ్య ప్రాథమిక ఒప్పందంతో జలసంధిని దాటిన నౌక 'దిశ'

### 19న గుజరాత్‌లోని దహేజ్ పోర్టుకు చేరుతుందని అంచనా

**న్యూఢిల్లీ, జూన్ 15:** అమెరికా, ఇరాన్‌ల మధ్య ప్రాథమిక ఒప్పందం కుదిరినట్లు ప్రకటించిన నేపథ్యంలో, భారతదేశానికి చెందిన పెట్రోనెట్ ఎల్ఎన్‌జి సంస్థ అద్దెకు తీసుకున్న ఒక ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జి) ట్యాంకర్, హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించిన తొలి వాణిజ్య నౌకలలో ఒకటిగా నిలిచింది. ఖతార్‌లోని రాస్ లఫాన్ ఎగుమతి టెర్మినల్ వద్ద లోడ్ చేసుకున్న ఎల్ఎన్‌జిని తీసుకువెళ్తున్న మాల్టా జెండా గల 'దిశ' అనే ట్యాంకర్, సోమవారం ఈ వ్యూహాత్మక జలమార్గాన్ని దాటి గుజరాత్‌లోని దహేజ్ పోర్టుకు బయలుదేరింది. షిప్‌ట్రాకింగ్ డేటా ప్రకారం, ఈ నౌక జూన్ 19, శుక్రవారం నాడు చేరుకుంటుందని అంచనా. మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంఘర్షణల కారణంగా నెలల తరబడి అంతరాయం ఏర్పడిన తర్వాత, సముద్ర రవాణా క్రమంగా సాధారణ స్థితికి రాగలదనడానికి ఈ ప్రయాణం ఒక తొలి సూచనగా నిలుస్తోంది. సముద్ర ట్రాకింగ్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి అందిన డేటా ప్రకారం, అమెరికా-ఇరాన్ ఘర్షణల కారణంగా మార్చి 2 నుంచి ఈ నౌక రాస్ లఫాన్‌లోనే నిలిచిపోయింది. అయితే శాంతిఒప్పందం అనంతరం మళ్లీ ప్రయాణం ప్రారంభించినట్లు మెరైన్ >>2

16-06pg2exHMNWJQE_16-06pg2exHMNWJQE.qxd 16/Jun/26 12:23 AM Page 1





సోమవారం ఢిల్లీలో అమరవీరుల స్తూపం వద్ద డి.సిఎం పవన్, మంత్రి నాదెళ్ల, నాగబాబు తదితరులు

# విభజనతో ఎన్నో సమస్యలు

>> నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ ధోరణి ఏమాత్రం మారలేదని మండిపడ్డారు. దీనికి ఉదాహరణగా ఇటీవల తెలంగాణలో జనసేన సభ సంపూర్ణంగా నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకున్న పరిస్థితిని ఆయన ప్రస్తావించారు. గతంలో దేశ స్వాతంత్ర్యం తర్వాత సంస్థానాలు విలీనమైనప్పుడు కూడా కొన్ని శక్తులు ఇలానే ఒప్పుకోని పరిస్థితిని సృష్టించాయని పవన్ వివరించారు. జనసేన పార్టీని స్థాపించి విజయవంతంగా 12 ఏళ్లు పూర్తయినట్లు పవన్ వెల్లడించారు.ఢిల్లీ మెడలు వంచుతాం, మా తడాఖా చూపిస్తాం అంటూ చాలామంది నేతలు పెద్ద పెద్ద మాటలు చెబుతారు. కానీ, వాస్తవానికి అలాంటి నాయకులు ఢిల్లీకి రాగానే భయంతో వెనక్కి తగ్గుతారన్నారు. 2014 సాధారణ ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందే సాహసోపేతంగా పార్టీని ప్రారంభించామన్నారు. అప్పట్లో పార్టీ పెట్టినప్పుడు దేశ శ్రేయస్సు తప్ప మాకు వేరే ఎలాంటి స్వార్థ ఆలోచనా లేదన్నారు. అసలు భవిష్యత్తులో మాకు అధికారం వస్తుందో, రాదో కూడా తెలియని స్థితిలో అడుగులు వేశామన్నారు. ఈ 12 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో జనసేన పార్టీ ఎన్నో ప్రజా పోరాటాలు చేసిందని, మరెన్నో పరాజయాలను కూడా చూసిందని పవన్ తెలిపారు. మారుతున్న సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పార్టీ నడుచుకున్నప్పటికీ, తాను నమ్ముకున్న 7 ప్రాథమిక సూత్రాలను ఏనాడూ వదిలిపెట్టలేదని స్పష్టం చేశారు. ఆ నిర్దిష్ట ఆచరణాత్మక విధానంతోనే ఈరోజు 21 మంది ఎమ్మెల్యే స్థానాలను, 3 ఎంపీ స్థానాలను గెలుచుకుని ఘన విజయం సాధించామన్నారు. ఒకప్పుడు కేవలం లక్ష మంది సభ్యత్వంతో ప్రారంభమైన జనసేన, నేడు 20 లక్షలకు పైగా సభ్యత్వాలతో బలీయమైన పార్టీగా ఎదిగిందన్నారు. ఇటీవల అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు పార్టీ వైఖరిని మెచ్చి స్వచ్ఛందంగా చేరుతున్నారని పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో చర్చనీయాంశమైన కాక్రోచ్ జనతా పార్టీఉద్యమంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు.చిన్న చిన్న శక్తులను తక్కువ అంచనా వేయకూడదని, అవి బలమైన ప్రభావాన్ని చూపగలవని సుమతీ శతకాన్ని ఉటంకిస్తూ వ్యాఖ్యానించారు.దేశంలో అవినీతి, నిరుద్యోగం, విద్యావ్యవస్థలోని లోపాలను నిరసిస్తూ యువత సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన ఉద్యమమే కాక్రోచ్ జనతా పార్టీ ఈ పేరుతో పలుచోట్ల నిరసనలు కూడా జరుగుతున్నాయి. దేశ సమగ్రతకు భంగం కలిగించే శక్తులు సిద్ధంగా ఉన్నాయని, అటువంటి విభజనవాద ఆలోచనల్లో చిక్కుకోకూడదనే ఉద్దేశంతోనే ఢిల్లీలో సమావేశమయ్యామని పవన్ తెలిపారు. కోట్ల మంది కలిస్తే మంచి లేదా చెడు ఏదైనా బలమైన ప్రభావాన్ని చూపించగలరని పేర్కొన్నారు. విభజనవాదాన్ని సృష్టిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో మనం అందులో భాగస్వాములం కాకుండా, ఐక్యంగా ఎదురొడ్డి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# వాణిజ్య భాగస్వామ్యం

>> నర్ షిప్' స్థాయికి తీసుకెళ్లాలని ఇరు దేశాలు నిర్ణయించినట్లు మోడీ ప్రకటించారు. ఈ భాగస్వామ్యం ఉమ్మడి విలువలు, ప్రాధాన్యతలు, భవిష్యత్ లక్ష్యాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సంబంధాలను సమగ్ర భాగస్వామ్య స్థాయికి ఉన్నతీకరించారు. ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. ద్వైపాక్షి క చర్చల అనంతరం బ్రాటిస్లావాలో విడుదల చేసిన సంయుక్త పత్రికా ప్రకటనలో ప్రధాని మోడీ, తనకు లభించిన ఆత్మీయ స్వాగతానికి ఫికోకు ధన్యవాదాలు తెలిపారు. ఆయనను భారతదేశానికి సన్నిహిత మిత్రుడిగా అభివర్ణించారు."ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు, భారతదేశానికి నిజమైన మిత్రుడు. భారత్-స్లోవేకియా సంబంధాలను కొత్త శిఖరాలకు చేర్చడంలో ఆయన స్నేహం, అచంచలమైన నిబద్ధత కీలక పాత్ర పోషించాయి. ఈ రోజు ఆయనను కలుసుకునే అవకాశం లభించడం, మన సంబంధాలలో ఈ చారిత్రాత్మక ఘట్టానికి సాక్షి గా నిలవడం నాకు చాలా ఆనందంగా ఉంది," అని ప్రధాని మోడీ అన్నారు.

ఈ పర్యటన ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, ద్వైపాక్షి క సంబంధాల ఉన్నతీకరణను ప్రధాని మోడీ ప్రకటించారు. "ఒక భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ చారిత్రాత్మక సందర్భంలో, మన సంబంధాలను సమగ్ర భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇది మన ఉమ్మడి విశ్వాసానికి, ఉమ్మడి ప్రాధాన్యతలకు, ఉమ్మడి భవిష్యత్తుకు ప్రతీక" అని ఆయన అన్నారు.ఇండియా-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) ఖరారులో స్లోవేకియా అందించిన సహకారానికి ప్రధాని ఫికోకు మోడీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందాన్ని వీలైనంత త్వరగా అమలు చేయడానికి కలిసి పనిచేస్తామని చెప్పారు. దీంతో ఇరు దేశాల



సోమవారం సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# ఎపిలో పెట్టుబడులకు రండి

>> వేర్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో సింగపూర్ సహకారం కోరుతున్నామని అన్నారు. సింగపూర్ ఎపి విద్య సంస్థల మధ్య భాగస్వామ్యం ఏర్పాటుకు కృషి చేయాలని సిఎం కోరారు. ఈ సమావేశానికి మంత్రి పి.నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఇడిబి సిఇఒ షన్మోహన్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. భారతదేశంలో సింగపూర్‌కు ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను శిల్పక్ అంబులే వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని సిఎం చంద్రబాబు కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో రాష్ట్రంలో ఉన్న అనుకూలతలను సిఎం వివరించారు. షిప్ బిల్డింగ్‌కు, సివిల్ ఏవియేషన్‌లో ఎంఆర్‌ఒ కేంద్రాలు నెలకొల్పేందుకు అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. ప్రకృతి సేద్యం విషయంలో కొత్త లక్ష్యాలను సాధిస్తున్నామని సిఎం చంద్రబాబు వివరించారు. ప్రపంచ స్థాయి నాణ్యమైన ఉత్పత్తులు ఎపిలోని రైతులు పండిస్తున్నారన్నారు. హార్టికల్చర్ పంట ఉత్పత్తులు ఎగుమతులు చేసే స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఆహార రంగంలో ట్రేసబులిటీ స్థాయికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎపిలో రోబోటిక్స్, మెడికల్ డివైసెస్, హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల్లో సహకారం కోరుతున్నామన్నారు. సింగపూర్ టెక్ రంగ అవసరాలు తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ యువత సిద్ధంగా ఉందని సిఎం తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడుల విషయంలో పొలిటికల్ సిస్టం, బ్యూరోక్రసీలో జాప్యం లేకుండా ప్రధాని మోడీ చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. భారతదేశాన్ని నంబర్ 1 చేయాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. పాలసీలు, సాంకేతిక నిపుణులు, అవసరమైన ఎకో సిస్టంతో ప్రధాని దేశాన్ని పెట్టబడులకు సిద్దంగా ఉంచారన్నారు. తద్వారా పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ఇదే సరైన సమయమన్న చంద్రబాబు, పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఉందని, ఆవిష్కరణల్ని ప్రోత్సహించేందుకు వెంచర్ కాపిటలిస్టులు ముందుకు రావాలని సిఎం చంద్రబాబు సమావేశంలో కోరారు. తయారీ రంగాన్ని ప్రోత్సహించేలా ఆంధ్రప్రదేశ్‌లో వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానాన్ని అనుసరిస్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఎపిలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సిఎం వివరించారు. భూ సమీకరణ విధానంద్వారా ప్రాజెక్టులకు భూములు ఇస్తున్నామని చెప్పారు. సింగపూర్ విశ్వవిద్యాలయాలు-ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల మధ్య భాగస్వామ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్ ఎకో సిస్టంలో సింగపూర్ చాలా ముందు ఉందని అంబులే తెలిపారు. భారత్‌లోని వివిధ రాష్ట్రాలతో సింగపూర్ కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉందని అన్నారు. ఏపీలో పెట్టుబడులకు అసవరమైన సహకారాన్ని అందిస్తామని అంబులే తెలిపారు.గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్ ఎకో సిస్టంలో సింగపూర్ చాలా ముందుందని భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులే అన్నారు.

## ప్రధాని లారెన్స్ వాంగ్‌తో సిఎం చంద్రబాబు భేటీ

>> పారు. ఎపిలోని ఉద్యాన, ఆక్వా ఉత్పత్తులను సింగపూర్ దిగుమతి చేసుకునే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ప్రకృతి సేద్యం ద్వారా సాగైన ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.పోర్టులు ఎయిర్ పోర్టుల అభివృద్ధితో పాటు వివిధ అవకాశాలను అందిపుచ్చుకునేలా ఎపి సింగపూర్‌లు కలిసి పనిచేయాలని సిఎం కోరారు. అమరావతి రాజధాని నిర్మాణాల గురించి ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్న సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్.విద్యాసంస్థలు, మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో చేపడుతున్న నిర్మాణాల గురించి అడిగి తెలుసుకున్న సింగపూర్ ప్రధాని అమరావతి అత్యంత నివాసయోగ్యమైన నగరాల సరసన చేరనుందని ముఖ్యమంత్రి వివరించారు. ఎపిలో ప్రజారోగ్యానికి సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పాపులేషన్ మేనేజ్మెంట్ అంశాలను వివరించారు.160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసే దిశగా ఎపి ముందుకు వెళ్తోందని సింగపూర్ ప్రధానికి ముఖ్యమంత్రి వివరించారు. అందుబాటులో గృహ నిర్మాణం, శిశువులు, చిన్నారుల సంరక్షణ లాంటి చర్యలపై నేతల మధ్య చర్చ జరిగింది. సేవల రంగం తరహాలోనే తయారీ, సప్లై చైన్ రంగాలు కూడా భారత్‌లో విస్తృతం అవుతాయని ఇరువురు నేతలు ఆశాభావం వ్యక్తం చేసారు.

# అమెరికా-ఇరాన్

>> కుదిరింది అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. పలు అంతర్జాతీయ మీడియా సంస్థల అంచనా ప్రకారం ఆయా అంశాల అజెండా ఆధారంగా అమెరికా, ఇరాన్ ఒక ఒప్పందానికి వచ్చాయని సమాచారం. అవి. దాడులు సహా ఇతర యుద్ధ చర్యల్ని వెంటనే ఆపేయాలి.

వాణిజ్య రవాణాకు అనుగుణంగా హార్ముజ్ జలసంధిని వెంటనే పూర్తిస్థాయిలో తెరవాలి. ఇరాన్ పోర్టుల మీద అమెరికా విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలి. చర్చల సందర్భంగా ఎలాంటి కొత్త ఆంక్షలు విధించరాదు. ఇరాన్ చమురుపై తాత్కాలిక మినహాయింపులు ఇవ్వాలి. స్తంభింపజేసిన, స్వాధీనం చేసుకున్న ఇరాన్ ఆస్తుల్ని విడుదల చేయాలి. 60 రోజులపాటు చర్చల కాలపరిమితి కొనసాగించాలి. అణ్వాయుధాల్ని ఇరాన్ కలిగి ఉండకూడదు. మిగిలిన యురేనియాన్ని శుద్ధి చేయకూడదు. ఇరాన్ అణుకేంద్రాల్ని నిషేధించాలి. ఇరాన్ వద్ద మిగిలిన యురేనియంపై చర్చలు జరగాలి. ప్రాంతీయంగా ఉద్రిక్తతలు తగ్గేందుకు చర్యలు తీసుకోవాలి. ఆర్థిక పరమైన, పునిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. తుది ఒప్పందంపై చర్చలకు అవకాశం ఇవ్వాలి. ఇందులో 300 బిలియన్ డాలర్ల పునరావాస ప్యాకేజీతోపాటు, దీర్ఘకాలిక పెట్టుబడులు, ఆర్థిక సహకారం వంటివి ఇరాన్ అడిగినట్లు కూడా తెలుస్తోంది.

**హర్ముజ్ ఇక సుంకం రహితం: ట్రంప్**

ఇరాన్‌తో తమ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం హర్ముజ్ జలసంధిని "శాశ్వతంగా సుంకం రహితంగా" మారుస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం అన్నారు. ఈ ఒప్పందం ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన ఇంధన కారిడార్లలో ఒకదానిని సురక్షి తం చేయడంతో పాటు, టెహ్రాన్ అణ్వా యుధాన్ని అభివృద్ధి చేయకుండా నిరోధిస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, ఈ ఒప్పందం విస్తృత ప్రాంతీయ సంఘర్షణ ప్రమాదాన్ని తగ్గిస్తూ, అంతిమంగా ఈ వ్యూహాత్మక జలమార్గం తెరిచి ఉండేలా చూస్తుందని అన్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల చర్యలు దౌత్య ప్రక్రియకు సహాయపడ్డాయని ట్రంప్ వారిని ప్రశంసించారు. అదే సమయంలో, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును "చాలా కష్టమైన వ్యక్తి"గా అభివర్ణిస్తూ విమర్శించారు.

**కాల్పుల విరమణకు, నావికా దిగ్బంధనాన్ని ఎత్తివేయడానికి అంగీకారం: ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి**

ఇరాన్‌పై అమెరికా విధించిన నావికా దిగ్బంధనాన్ని సోమవారం రాత్రి నుంచి ఎత్తివేస్తున్నట్లు, లెబనాన్‌తో సహా అన్ని రంగాలలో యుద్ధానికి, సైనిక కార్యకలాపాలకు తక్షణ, శాశ్వత ముగింపు పలుకుతున్నట్లు ఇరాన్ న్యాయ, అంతర్జాతీయ వ్యవహారాల ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ గరీబాబాది ప్రకటించారు. ఇరాన్ పాక్షి కఅధికారిక తస్నీమ్ వార్తాసంస్థప్రకారం, జూన్ 19న స్విట్జర్లాండ్‌లో శాంతి అవగాహన ఒప్పందం తుది ముసాయిదాపై ఇరాన్, అమెరికా సంతకాలు చేయనున్నాయని గరీబాబాది తెలిపారు. స్విట్జర్లాండ్‌లో సంతకాల కార్యక్రమం అనంతరం హర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకుంటుందని తస్నీమ్ పేర్కొంది.

**ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోడీ**

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాంతంలో వివాదానికి ముగింపు పలికేందుకు ఇరు దేశాల మధ్య అవగాహన కుదరడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వాగతించారు. ఈ ఒప్పందం అమలుతో పశ్చిమాసియాలో తిరిగి శాంతి,

# మొదలైన 'సర్'

>> గింపునకు ఫాం7లో దరఖాస్తు చేసుకోవాలి. సెప్టెంబరు 18 వరకూ వాటిని పరిశీలించి, అర్హతలు ఉంటే తుది జాబితాలో పేరు చేర్చుతారు. అనర్హులుగా తేలితే తొలగిస్తారు. సెప్టెంబరు 22న ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వేలో పాల్గొననున్న బిఎల్‌ఒలు ప్రతి ఓటరుకూ రెండు ఎన్యుమరేషన్ ఫాంలు ఇస్తారు. వాటిలో ఓటరు పేరు, ఫొటో గుర్తింపుకార్డు నంబరు, చిరునామా వివరాలతో పాటు ఓటరు పాత ఫొటో ముద్రించి ఉంటాయి. మిగతా వివరాలను ఓటరు నింపాలి. అందుకు బిఎల్‌ఒలు సహకరిస్తారు. పూర్తిచేసిన ఫాంలను బిఎల్‌ఒలు వచ్చి తీసుకుంటారు. మొత్తం నెలరోజుల పాటు జరిగే ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫాంలు ఇవ్వడానికి, నింపినవాటిని తిరిగి తీసుకోవడానికి మూడుసార్లు బిఎల్‌ఒలు ప్రతి ఇంటికీ వెళ్తారు. ఇందుకు సంబంధించిన శిక్షణను ఇప్పటికే ఇసి బిఎల్‌ఒలకు ఇచ్చింది. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకుని ప్రస్తుత జాబితాను పరిశీలించి మ్యాపింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4,16,18,359 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,68,86,239 మందికి 2002లో జరిగిన సర్ ఓటర్ల జాబితాతో ఇప్పటికే మ్యాపింగ్ పూర్తిచేశారు. మరో 1,47,32,120 మంది మ్యాపింగ్ కావాల్సి ఉంది. ఓటర్ల జాబితాలో పేరున్నవారు ఎన్యుమరేషన్ ఫాంతో పాటు, 2002 నాటి జాబితాలో వారి లేదా కుటుంబీకుల వివరాలు పొందుపరిచి ఇస్తే చాలు. ఇతర పత్రాలేవీ అక్కర్లేదు. రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు ఒక్కొక్కరు గరిష్ఠంగా 50 ధ్రువీకరించిన ఫాంలను బిఎల్‌ఒలకు సమర్పించొచ్చు. 2002 నాటి జాబితాలో మీ పేరుంటే ఆ వివరాలు ఎన్యుమరేషన్ ఫాంలో నింపాలి. అప్పటి జాబితాలో మీ పేరు లేకపోతే మీ తల్లిదండ్రులు లేదా భార్య లేకుంటే భర్త లేదా ఇతరత్రా కుటుంబీకులు, సంబంధీకుల పేర్లు ఎవరివి ఉంటే వారి వివరాలు నమోదు చేయాలి. వీటితో పాటు పుట్టిన తేదీ, ఆధార్, మొబైల్ నంబరు, తండ్రి లేదా సంరక్షకుడి పేరు, తల్లి పేరు, భార్య లేదా భర్త పేరు, వారి ఎపిక్ నంబరు వివరాలు నింపి, కొత్త కలర్ ఫొటోలు అతికించి బిఎల్‌ఒకివ్వాలి. రెండు ఫాంలలో ఒకదానిపై బిఎల్‌ఒ సంతకం చేసి దాన్నే రసీదుగా ఓటరుకు ఇస్తారు. దీన్ని భద్రపరుచుకోవాలి. వీటిని బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఒలు) రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల నుంచి కూడా పొందవచ్చు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల విషయంలో, గణన (ఎన్యుమరేషన్) ఫారమ్‌ను ఇంటి యజమానికి లేదా కుటుంబంలోని ఇతర సభ్యులకు అందజేస్తారు.పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంలను ఓటర్లు జులై 14లోగా తిరిగి బిఎల్‌ఒలకు సమర్పించాలి. ఈ ఫాంలు వెనక్కి ఇవ్వనివారి పేర్లు జులై 21న విడుదలయ్యే ముసాయిదా జాబితాలో ఉండవు. ఎన్యుమరేషన్ ఫారాలు వెనక్కి ఇవ్వని ఓటర్లపై బిఎల్‌ఒలు క్షేత్రస్థాయిలో విచారణ చేస్తారు. తెలుసుకున్న కారణాలను పోలింగ్ కేంద్రంలోని నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తారు. సరైన విచారణ చేపట్టకుండా, నోటీసు ఇచ్చి మాట్లాడే అవకాశం కల్పించకుండా జాబితా నుంచి ఎవరి ఓట్లూ తొలగించరు. ఇఆర్‌ఒఇ నిర్ణయంపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, 15 రోజుల్లోపు జిల్లా మేజిస్ట్రేట్ వద్ద లేదా 30 రోజుల్లోపు సిఇఒ వద్ద అప్పీల్ దాఖలు చేయవచ్చు. పోలింగ్ కేంద్రాల వారీగా విభజించిన 2002 నాటి ఓటర్ల జాబితాలు ప్రస్తుతజాబితాలు సిఇఒ ఆంధ్రవెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. వారు ఓటరు వివరాలను పూరించి, ఓటరు తరపున సంతకం చేసి, ఆ ఫారమ్‌ను బిఎల్‌ఒకు సమర్పించాలి.

## వారం - వర్జ్యం

16-06-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, మృగశిర కార్తె
విదియ రా.12.55, ఆరుద్ర సా.4.15
వర్జ్యం : రా.2.58-3.4.24
దు.ఉ.8.11-ఉ.9.03,
2) రా.11.66-రా.12.48
శుభసమయం: ఉ.7.00-8.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

మేషం : సోదరుల నుండి శుభవార్తలు అందుకుంటారు. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. [illegible]

వృషభం: విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. [illegible]

మిథునం: భాగస్వామ్య వ్యాపారాలు [illegible]

కర్కాటకం: సంతాన విద్యా విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. [illegible]

సింహం: [illegible] ఉద్యోగావకాశాలు లాభిస్తాయి.

కన్య : [illegible] వాహన సౌఖ్యం.

తుల : కుటుంబ వ్యవహారాలలో [illegible]

వృశ్చికం: [illegible]

ధనుస్సు: [illegible]

మకరం : ముఖ్యమైన విషయాలలో తొందర పడకుండా [illegible] ఎంతో ఉత్తమము.

కుంభం : [illegible]

మీనం : [illegible]

- [illegible], హైదరాబాద్



సోమవారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి శ్రీశైలం ఖండం పుస్తకంను అందజేస్తున్న ఇఒ శ్రీనివాసరావు

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**శ్రీశైలం ప్రాజెక్టు,జూన్15,ప్రభాతవార్త:** అష్టదశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సతిసమేతంగా శ్రీభ్రమరాంబ, మల్లికార్జునస్వామివార్లను దర్శించుకున్నారు. ముందుగా అతిధి గృహం వద్ద నుండి ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్నారు.అక్కడ శ్రీశైలదేవస్థానం ఇఒ ఎం.శ్రీనివాసరావు,అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయ ప్రవేశం చేసి ప్రత్యేక పూజలు చెసుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకారమండపంలో వేదపండితులు వేధాశీర్వచనం వల్లించగా,అర్చకస్వాములు తీర్ధ ప్రసాదాలను అందజేసారు.తదుపరి ఆలయ ఇఒ శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.తదుపరి మంత్రికి శ్రీశైలఖండం పుస్తకంను ఇఒ అందజేసారు.

# నేటినుంచి 'స్టాప్ డయేరియా'

>> నుంచి ప్రారం భిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇదే సమయంలో అవగాహన కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తామని చెప్పారు. చిన్నారులు ఉండే ఇళ్లకు, అంగన్వాడీ కేంద్రాలకు ఎఎన్ఎంలు, ఆశాలు వెళ్లి ఒఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఇస్తారని మంత్రి తెలిపారు. డయేరియా లక్షణాలతో వచ్చిన వారికి కూడా ఒఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఇచ్చేందుకు అన్నిరకాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్రంలోని 37,53,850 మంది చిన్నారులకు కలిపి 95,37,141 ఒఆర్ఎస్ ప్యాకెట్లు, 5,25,53,908 జింక్ మాత్రలు ఇవ్వనున్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఇచ్చిన మార్గదర్శకాలు అనుసరించి, రాష్ట్ర ప్రభుత్వం 'స్టాప్ డయేరియా' కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధంచేసింది.

**ప్రభుత్వ శాఖల సమన్వయం**

భారతదేశంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో డయేరియా 5వ స్థానంలో ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదిక పేర్కొంది. తాజా జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే6 ప్రకారం ఐదేళ్లలోపు ఉన్న చిన్నారుల్లో డయేరియా కేసుల శాతం 7.2 (ఎన్ఎఫ్ హెచ్ఎస్5) నుంచి 4.8 కు తగ్గింది. గ్రామీణ స్థాయిలో అవగాహన, పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి సదుపాయాల విస్తరణ ఇందుకు దోహదపడింది. జులై 31వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో తల్లి పాల ప్రాధాన్యం, సబ్బుతో చేతులు కడుక్కోవడం, సురక్షిత తాగునీరు వినియోగం, పరిశుభ్ర ఆహారం అందించడం వంటి అంశాలపై వైద్య, ఆరోగ్య శాఖ అవగాహన కల్పించనుంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, జలజీవన్ మిషన్, మున్సిపల్ శాఖ, విద్యాశాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. శిశుమరణాలను తగ్గించడంలో 'స్టాప్ డయేరియా' కార్యక్రమం బాగా దోహదం చేస్తుందని తెలిపారు.

# 5 రోజుల పనివిధానం యేడాది పొడిగింపు

**విజయవాడ,జూన్ 15, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు వారానికి 5 రోజుల పని విధానం ప్రభుత్వం మరో ఏడాదిపాటు పొడిగించింది. సచివాలయం, శాఖాధిపతులకు వారానికి 5 రోజుల పని విధానం ఇప్పటికే అమలులో ఉంది. అలాగే రాజధాని ప్రాంతంలోని కార్పొరేషన్లు, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులకు ఇది వర్తిస్తుంది. ఈ ఉద్యోగులకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 వరకు పని వేళలు ఉంటాయి. 2016 నుంచి ఖివారానికి ఐదు రోజుల పని విధానంఖిఅమల్లో ఉంది. దీన్ని మరో ఏడాది పొడిగిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# తెరుచుకున్న హర్ముజ్

>> ట్రాఫిక్ డేటా వెల్లడించింది. 277 మీటర్ల పొడవు, 44 మీటర్ల వెడల్పు ఉన్న ఆ నౌక మూడు నెలలకు పైగా పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకుపోయింది. బ్లూమ్‌బెర్గ్ సేకరించిన షిప్‌ట్రాకింగ్ సమాచారం ప్రకారం, మార్చి 1న ఈ ట్యాంకర్ ఎల్ఎన్‌జి సరుకును లోడ్ చేసుకుని బయలుదేరేందుకు సిద్ధమైంది. కానీ యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రయాణం నిలిచిపోయింది. ఇప్పుడు ఒప్పందం కుదరడంతో హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే తొలి ట్యాంకర్‌గా 'దిశ' గుర్తింపు పొందుతోంది. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటన తర్వాత హోర్మ్యాజ్ జలసంధిని దాటనున్న తొలి పెద్దట్యాంకర్‌గా 'దిశ' నిలిచింది. ఈ నౌక జలసంధిలో ప్రయాణిస్తున్నప్పుడు తన ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఎఐఎస్)ను యాక్టివ్‌గా ఉంచినట్లు సమాచారం. ఈ మార్గం ద్వారా వాణిజ్య కార్యకలాపాలను సురక్షి తంగా పునఃప్రారంభించవచ్చా లేదాఅని అంచనా వేస్తున్నం దున, షిప్పింగ్‌కంపెనీలు, బీమాసంస్థలు, వస్తు వ్యాపారులు దీని ప్రయాణాన్ని నిశితంగా

# నటుడు ప్రకాశ్ రాజ్‌పై తిరుపతి కోర్టులో క్రిమినల్ ఫిర్యాదు

**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** రామాయణం, శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బిజెపి నేత, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి సోమవారం తిరుపతి కోర్టులో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో మతవిద్వేషాలను రెచ్చగొట్టే సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో సినీనటుడు ప్రకాశ్‌రాజ్ చేసిన వ్యాఖ్యల ఆధారంగా ఈ ఫిర్యాదు చేయడం జరిగిందని భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ప్రకాశ్ రాజ్‌పై తిరుపతి కోర్టులో సోమవారం క్రిమినల్ ఫిర్యాదు దాఖలైంది. రామాయణం, హిందూ దేవతలపై ఆయన చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ టిటిడి ధర్మకర్తల మండలి సభ్యుడు జి. భానుప్రకాశ్ రెడ్డి ఈ ఫిర్యాదు చేశారు.

# మైనర్ బాలికపై అత్యాచారం

**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి**: తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ పరిధిలో అభంశుభం తెలియని ఓ బాలికపై బాలుడు అత్యాచారం చేశాడు. ఆపై ఏమీ తెలియనట్లు మొహం చాటేశాడు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో పరిధిలో ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బాధితురాలి ఫిర్యాదుతో ఈ ఘటన గుప్పుమనడంతో సంచలనంగా మారింది. రెండు సంవత్సరాల క్రితం ఓ యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అతనికి భార్యఉండగానే ఇంటి సమీపంలోని మరో బాలికను(15) మాయమాటలతొ నమ్మించి తనవద్దకు చేరదీశాడు. అతని మాటలు నమ్మిన బాలికపై అత్యాచారం చేశాడు. కొద్దిరోజుల తరువాత బాలికకు కడుపు నొప్పితో బాధపడుతుండటంతో తల్లిదండ్రులు గమనించి ఆసుపత్రికి తరలించారు. వైద్యం అందించిన వైద్యులు బాలిక గర్భవతి అని తేల్చారు. చెప్పిన వివరా మేరకు బాలిక తల్లిదండ్రులు ఎంఆర్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో ఫోక్సో కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన చంద్రగిరి డిఎస్పి. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## నేషనల్ వార్ మెమోరియల్‌ను సందర్శించిన పవన్

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** భారత సైనికుల త్యాగం, ధైర్యం, దేశభక్తికి చిరస్మరణీయ ప్రతీకగా నిలిచే ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ ను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందర్శించారు. అమరస్థూపం వద్ద వీర జవాన్లకు పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ వందనం సమర్పించారు. కల్నల్ ఆర్.కె. ఆనంద్ , కెప్టెన్ రోహిత్ గార్గ్ నేతృత్వంలో ఈ వందన సమర్పణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ దేశ భద్రత కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల జీవితాలను సైనికాధికారులను వివరిస్తుంటే శ్రద్ధగా ఆలకించారు. సైనికుల ప్రాణత్యాగాల తాలూకు ఔన్నత్యాన్ని తెలుసుకునే అవకాశం దక్కడం, వారికి నివాళులు అర్పించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపారు.అనంతరం వార్ మెమోరియల్ లో త్యాగచక్ర పేరిట అమర జవాన్ల పేర్లతో చెక్కిన వివరాలను సందర్శించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వీర జవాన్ జి .ఎన్.ఆర్. సతీష్ తదితరుల పేర్లతో చెక్కిన గోడలకు నివాళులు అర్పించారు. సౌర్య చక్ర రాజ్ కుమార్, హావల్దార్ అరుణ్ కుమార్ ల పేర్ల వద్ద పుష్పాలు ఉంచి అంజలి ఘటించారు. అనంతరం వార్ మెమోరియల్ సందర్శనకు గుర్తుగా డిజిటల్ బుక్ లో సంతకం చేశారు.

# డిజిటల్ గవర్నెన్స్‌లోనూ గూగుల్ భాగస్వామ్యం




## వివిధ రంగాల్లో గూగుల్‌తో కలిసి పని చేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్

## ఎపిలో లాజిస్టిక్ పార్కులు, సప్లై చైన్ సిటీ నిర్మాణానికి విస్తృత అవకాశాలు: సిఎం చంద్రబాబు

### గూగుల్ ఆసియాపసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సమావేశమైన సిఎం

**విజయవాడ, జూన్ 15, ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ రంగాల్లో సంయుక్తంగా పనిచేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ నిర్ణయించాయి. సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం గూగుల్ ఆసియాపసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సమావే శమయ్యారు. ఈ మేరకు జరిగిన చర్చల్లో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేం దుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలనే అభిప్రాయానికి ఇరువురు వచ్చారు.

అలాగే డిజి టల్ గవర్నెన్స్‌లో గూగుల్ భాగస్వామి కావాలని కరణ్ బజ్వాను ముఖ్యమంత్రి కోరారు. రెండు రోజుల సింగపూర్ పర్యటనకు వెళ్లిన ముఖ్య మంత్రి వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా గూగుల్ ఆసియా పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడితో జరిగిన సమావేశంలో వివిధ కీలక అంశాలు ప్రస్తా వనకు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ, డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా తీర్చిదిద్దే అంశాలపై చర్చించారు. మరోవైపు ప్రభుత్వ సేవల్లో ఏఐ విని యోగంపై గూగుల్ క్లౌడ్ సహకారాన్ని ముఖ్య మంత్రి కోరారు. ఆధునిక క్లౌడ్ సాంకేతికతలను వినియోగించుకుని రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలనేది తమ సీఎం వివరించారు. అలాగే ఏఐ, మెషిన్ లెర్నిం గ్, క్లౌడ్ టెక్నాలజీలలో యువతకు భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు. గూగుల్ క్లౌడ్‌తో కలిసి ఏఐ స్కిల్లింగ్, క్లౌడ్ సర్టిఫికేషన్ కార్యక్రమాలను విస్తరించాలని భావిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలి పారు. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశా లల్లో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ కేంద్రాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసు కుంటున్నామని, దీనికి గూగుల్ నుంచి సహకారం కావాలన్నారు. ఇదే కాకుండా వైద్యసేవలు అందించే విషయంలో సాంకేతికను పూర్తి స్థాయిలో వినియోగించు కుంటూ సంజీవని ప్రాజెక్టు అమలు చేస్తున్నట్ట ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టులో గూగుల్ సంస్థ భాగస్వామి కావాలని కోరారు. ఇక డేటా సెంటర్లకు, వివిధ పరిశ్రమలకు అవసరమైన విద్యుత్‌కోసం తాము గ్రీన్ ఎనర్జీ రంగాన్ని ప్రోత్స హిస్తున్నట్లు సీఎం వివరించారు. ఈ మేరకు గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రభుత్వ విజయాలను గూగుల్ ప్రతినిధి కరణ్ బజ్వాకు చంద్రబాబు చెప్పారు.

**లాజిస్టిక్స్ రంగంలో అపార అవకాశాలు:** సింగపూర్ వేదికగా సీఎం చంద్రబాబు జరిపిన వరుస సమావేశాల్లో భాగంగా వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సునీల్ నంబియార్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సప్లై చైన్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై వైసీహెచ్ గ్రూప్‌తో సీఎం చర్చించారు. ఆటోమేటెడ్, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భారీ సప్లై చైన్ సిటీని ఏపీలో నిర్మించే అంశంపై ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. ఏపీలో 1,053 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం ఉందని, లాజిస్టిక్స్ పరంగా పెట్టుబడులు పెట్టేందుకు అనేక అనుకూలతలు ఉన్నాయని సీఎం వివరించారు.

హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ ఉందని, లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికతో పని చేస్తున్నామంటూ ఏపీలోని లాజిస్టిక్స్ వసతులు, ఉన్న వనరులను వైసీహెచ్ గ్రూప్ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.

మరోవైపు రాష్ట్రంలో ఉద్యానరంగంలో రూ.1లక్ష కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. ఆక్వాకల్చర్‌లో ఏపీ నెంబర్ 1స్థానం లో ఉందని, ఆహార ఉత్పత్తులకు మరింత విలువ జోడించడం ద్వారా ఎగుమతులు పెరిగాయని వివరించారు. రాష్ట్రం అమలు చేస్తున్న పాలసీలు, అనుకూలతలు చూసి పెట్టుబడులు పెట్టాలని వైసీహెచ్ గ్రూప్‌ను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సమావేశాల్లో మంత్రి నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.37.80 లక్షల విలువ గల 2 పనులకు షార్ట్ నిట్ నెం. 13 & 14/ EE/(R&B)/GNT/2026-27, తేది: 09.06.2026 ద్వారా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 17.06.2026, మ.3.30 గం.ల వరకు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, గుంటూరు
DIPR.No.20641/CL/Advt/1/1/2022-23, తేది: 15.06.2026

# యుఎన్ హాబిటాట్‌తో సంపూర్ణ భాగస్వామ్యం




## ఎపిలో 'రైజప్' కార్యక్రమం అమలు చేయాలి

### సింగపూర్‌లో యుఎన్ హాబిటాట్ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,జూన్15, ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్‌లో యూఎన్ హాబిటాట్ యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రోస్‌బాక్‌తోను ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఈ సందర్భంగా వారిని కోరారు. భూమి కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం వెల్లడించారు. యూఎన్ హాబిటాట్‌తో సంపూర్ణ భాగస్వామ్యం కోరుకుంటున్నామన్నారు.

వర్సిటీల మధ్య భాగ స్వామ్యం, ప్రణాళిక దశలో ఎస్డీజీను చేర్చడం, ప్రొఫెషనల్స్ నెట్‌వర్క్ సహకారంపైనా చర్చిం చారు. 2028 నాటికి లక్ష్యాలు చేరేలా కార్యా చరణకు ఎంవోయూ ద్వారా టైమ్‌లైన్ ఉం డాలన్నారు. ఏపీ పట్టణాల సుస్థిర అభివృద్ధికి యూఎన్ హాబిటాట్ సహకారం కోరారు. రైజప్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలని ప్రతిపాదించారు. వాతావరణ మార్పుల నుంచి తీరప్రాంత నగరాలను రక్షించేందుకు రైజప్ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. పట్టణాల్లో మురికివాడల అభివృద్ధికి పార్టిసిపేటరీ స్లమ్ అప్‌గ్రేడింగ్ ప్రోగ్రాం అమలుపైనా చర్చించారు. సానుకూలంగా స్పందించిన యూఎన్ హాబిటాట్ ప్రతినిధులు. విశ్వవిద్యాలయాల మధ్య భాగస్వామ్యం, ప్రణాళిక దశలో ఎస్డీజీలను చేర్చడం, ప్రొఫెషనల్స్ నెట్‌వర్క్ సహకారంపైనా చర్చ జరిగింది. మున్సిపల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం - స్థానిక ఆదాయ వనరులను పెంచేందుకు వాల్యూ కాప్చర్ ఫైనాన్సింగ్ వంటి పద్ధతులను ప్రవేశపెట్టడం అంతర్జాతీయ వాతావరణ నిధుల సమీకరణ తదితర అంశాలపైనా చర్చలు జరిగాయి.




## యువ ఆర్చర్ ధీరజ్‌కు సిఎం చంద్రబాబు ప్రశంసలు

**విజయవాడ, జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయ వాడకు చెందిన యువ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవరపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. టర్కీలోని అంటాల్యాలో జరిగిన ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్3 పోటీల్లో ధీరజ్ రెండు స్వర్ణ పతకాలు సాధించి చరిత్ర సృష్టించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నీలో ధీరజ్ అసాధారణ ప్రదర్శన కనబరిచారు. మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కుంకుమ్ అనిల్ మోహోద్‌తో కలిసి దక్షిణ కొరియా అగ్రశ్రేణి జోడీని ఓడించి స్వర్ణం కైవసం చేసుకున్నారు. అనం తరం అదే రోజు జరిగిన పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఫైనల్‌లో ఒలింపిక్ పతక విజేత లీ వూసియోక్‌పై 73 తేడాతో ఘనవిజయం సాధించి, తన కెరీర్‌లో తొలి వ్యక్తిగత వరల్డ్ కప్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ ఘనతపై ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. 'బలమైన ప్రత్యర్థులపై అద్భుత ప్రదర్శన కనబర్చి ధీరజ్ సాధించిన ఈ విజయం రాష్ట్రానికే కాకుండా యావత్ దేశా నికి గర్వ కారణమన్నారు.

# ఎపిలో ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెట్టవచ్చు

## సిఐఐ ఎపి బిజినెస్ డెలిగేషన్‌తో సిఎం చంద్రబాబు భేటీ

### పాల్గొన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు పారిశ్రామిక వేత్తలు



**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:**సింగపూర్‌లో సోమవారం సీఐఐ ఏపీ బిజినెస్ డెలిగేషన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు., భేటీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ప్రపంచంలో అనేక చోట్ల కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో తెలుగు పారిశ్రామిక వేత్తలు ఉన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. నేడు టెక్నాలజీ యుగంలో కొత్త ఆలోచనలు చేయాలన్నారు. రాష్ట్రం, దేశం తరుపున విదేశీ పర్యటనల్లో పారిశ్రామిక వేత్తలను భాగస్వాములను చేస్తామన్నారు. ఏపీలో ఉన్న అవకాశాలు విదేశాల్లో వివరించే బాధ్యతను కూడా పారిశ్రామిక వేత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడం అంటే సొంత రాష్ట్రంలో అవకాశాలను సృష్టిం చడమే అన్నారు. మన బలాలు వివరించి విదేశీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావాలని, అవసరం అయితే విదేశీ కంపెనీ భాగస్వామ్యంతో పరిశ్రమలు స్థాపించాల న్నారు. అదే విధంగా ఇతర దేశాల్లో ఉన్న టెక్నాలజీని, వ్యాపారాన్ని రాష్ట్రానికి పరిచయం చేయాలన్నారు. ఏపీలో మంచి పాలసీలు ఉన్నాయని, సహకరించే ప్రభుత్వం ఉందన్నారు. మానవ వనరులు, భూములు, నీళ్లు ఉన్నాయి. ఏ రంగంలో అయినా ఏపీలో పెట్టుబడులు పెట్టవచ్చు. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి సెమీ కండక్టర్ వరకు మనం బెస్ట్ పాలసీలతో సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని విదేశాల్లో బ్రాండ్ చేసే బాధ్యతను పారిశ్రామిక వేత్తలు తీసుకోవాలి అన్నారు.

Vi!

మాతో చెప్పండి

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

Vi కేర్

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయిల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌లో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి Vi యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరెన్నో అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు, భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు

Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శిరీష్ తుంగారే, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు, ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శిరీష్ తుంగారే, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN – L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్ - 500016 కి పోస్ట్ చేయడం ద్వారా. మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

రిజిస్టర్డ్ కార్యాలయం

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్ ఫో: +91 796671 4000

Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345

# నేడు వరల్డ్ సిటీస్ సదస్సులో పాల్గొననున్న సిఎం చంద్రబాబు

## బిజినెస్ రోడ్ షోకు హాజరుకానున్న ముఖ్యమంత్రి

### రాష్ట్రానికి పెట్టుబడులు, అమరావతి అభివృద్ధిపై వివిధ సంస్థల ప్రతినిధులతో సిఎం వరుస భేటీలు

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్‌లో రెండో రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ కీలక సమావేశాల్లో పాల్గొననున్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, అమరావతి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రణాళికలు, సెమీకండక్టర్ రంగ విస్తరణే లక్ష్యంగా మంగళవారం పలు అంతర్జాతీయ ప్రతినిధుల బృందాలు, ప్రపంచ స్థాయిపారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు చర్చలు జరపనున్నారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి కీలకోపన్యాసం చేయనున్నారు. ముందుగా కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీబీఎన్ 361 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఆసియాపసిఫిక్ సెమికాన్ ఎకోసిస్టమ్‌పై నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు. తర్వాత సుర్బానా జురాంగ్ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. పట్టణాభివృద్ధి ప్రణాళికలపై సుర్బానా జురాంగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, నిపుణులతో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా చర్చిస్తారు. మధ్యాహ్నం సింగపూర్ ఉప ప్రధాని, వాణిజ్యపరిశ్రమల శాఖ మంత్రి గాన్ కిమ్ యాంగ్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి గాన్ సియో హువాంగ్, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు. అలాగే వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో లీడర్‌షిప్ ప్లీనరీ2 విభాగంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్ ఎగ్జిబిషన్ స్టాళ్లు, సింగపూర్ పెవిలియన్, గూగుల్ స్టాళ్లను పరిశీలిస్తారు. సాయంత్రం సీట్రియం ప్రతినిధులతో సమావేశమై పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ, మెరైన్ రంగాలపై చర్చిస్తారు. అనంతరం ఐహెచ్‌సీ, సీఐఐ పీఎస్ 2026 బిజినెస్ రోడ్‌షోలో పాల్గొని ఏపీ వ్యాపార ప్రతినిధుల బృందంతో కలిసి పెట్టుబడిదారులతో ముఖాముఖి చర్చిస్తారు. దీంతో రెండు రోజుల సింగపూర్ పర్యటన ముగుస్తుంది. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాల్లో మంత్రి నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. మంగళవారం రాత్రికి సింగపూర్ నుంచి తిరుగు ప్రయాణమై స్వదేశానికి చేరుకుంటారు.

# ఎలైట్ బిజినెస్ మీట్ పై కలెక్టర్ సమీక్ష

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త:** జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపునిచ్చే లక్ష్యంతో ఈనెల 22న ఒంగోలులో నిర్వహించనున్న ఎలైట్ బిజినెస్ మీట్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒంగోలులోని ఎస్‌జీవీఎస్ కన్వెన్షన్ హాల్‌లో జరగనున్న ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న సహజ వనరులు, మానవ వనరులు, పారిశ్రామిక అవకాశాలు, రవాణా సదుపాయాలు, పోర్టులకు అనుసంధానం, పారిశ్రామిక పార్కుల వివరాలను పెట్టుబడిదారులకు సమగ్రంగా వివరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం ఉందని, పెట్టుబడిదారులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.



## FORMAT C-7

(For Political Party to Publish in website, Newspaper, TV)

**Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also to why other individuals without criminal antecedents could not be selected as candidates.**

(As per the Commission's directions issued in Pursuance of the order Dt.13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition (C) No.2192 of 2018 in WP(C) No.536 of 2011)

Name of the Political Party : JANASENA PARTY
Name of Election : To the Council of States (Rajya Sabha) by the Members of the Legislative Assembly
Name of State / UT : Andhra Pradesh
Name of the Candidate : Lingamaneni Ramesh

| Sl.No | | | |
|---|---|---|---|
| 1. | Criminal Antecedents | | |
| A. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.292/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| B. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.294/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| C. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.296/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| D. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.311/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.15836/2024 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.03.01.2025 and extended vide Order Dt.06.05.2026 |
| E. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.313/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| F. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.314/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| G. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.315/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| H. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.345/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.284/2025 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.24.01.2025 and extended vide Order Dt.06.05.2026. |
| I. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.819/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| J. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1160/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| K. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1192/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| 2. | The reasons for the Selection of the Candidate, Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate and not mere winnability at the Polls (Not more than 100 Words) | | Sri.Lingamaneni Ramesh has been selected in recognition of his distinguished achievements as an entrepreneur, institution builder and philanthropist, and for his proven contribution to economic development, infrastructure growth and social welfare. He has consistently supported initiatives in education, healthcare and community development, demonstrating a sustained commitment to public service. Associated with Jana Sena Party since its formative years, he has shown unwavering dedication, integrity and loyalty to its ideals. His extensive experience in industry, governance-related matters and public affairs is expected to contribute valuable practical insights and informed perspectives to the deliberations of the Rajya Sabha. |
| 3. | Reasons as to why other individuals without Criminal antecedents could not be selected as Candidates (Not More than 100 Words) | | Upon a comparative assessment of merit, experience, contribution to public life and suitability for parliamentary responsibilities, Sri.Lingamaneni Ramesh was found to be the most appropriate candidate. The pending cases against him primarily arise from complaints under Section 138 of the Negotiable Instruments Act in connection with his position as Director of a company and do not involve allegations of moral turpitude, violence, corruption or offences against society. Moreover, one of the similar cases has already been quashed by the Hon'ble High Court of Telangana at Hyderabad, while in two other matters, proceedings are presently stayed and orders have been reserved. His distinguished professional achievements, philanthropic contributions and long-standing commitment to the Party's ideals outweighed such considerations. |

RAM TALLURI, GENERAL SECRETARY, JANASENA PARTY.

16-6pg4_16-6pg4.qxd 15/Jun/26 10:55 PM Page 1




వార్త

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

న-ఫిలప్ మాసింగర్


# శాంతి ముహూర్తం?

పశ్చిమాసియాలో శాశ్వత శాంతిపవనాలు వీచే సమయం దగ్గరైంది. నేడో రేపో అనుకుంటున్న శాంతి ఒప్పందానికి ఈ నెల 19న సంతకాలు చేసుకునే ముహూర్తం కుదిరింది. ఈ విషయంలో శ్వేతసౌధాధిపతి ట్రంప్ చేయని ప్రయత్నం లేదు. ఆడని అబద్ధం లేదు. వేయని పాచిక లేదు. ఎవరెంత చీకాకు పెట్టినా ఎవరెంతగా బిగుసుకుపోయినా 'ముళ్ల మీద బట్ట'ను హుంకరింపులతోనైనా నెమ్మదిగా లాక్కోగలుగుతున్నారు. ఒప్పంద మార్గంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తనకు కొరకరాని కొయ్యగామారాడని ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. ఎన్ని ఒప్పందాలు జరిగినా, ఎన్ని ఒడంబడికల మీదసంతకాలు చేసుకున్నా ఎక్కడో నెతన్యాహు మాట తప్పుతాడని భయం కాబోలు ఈ ఒప్పంద అమలుకు తానే భరోసా ప్రకటించుకున్నారు. లేకుంటే ఇరాన్ కూడా బిగుసుకుపోయి ఉండేది. ముందుకు రకడాలు, వెనక్కి తగ్గడాలు వంటివి ట్రంప్ పరిభాషలో వెనుక ముందు చూడకుండా అప్రయత్నంగా దొర్లే పదాలే. చివరాఖరికి బెదిరించి దారిలోకి తెచ్చుకోవడమూ ఆయన నైజమే. ఒకవేళ ఒప్పంద అమలులో తేడా జరిగితే బాధిత దేశాలకు తానే గార్డియన్‌గా ఉంటానని చెప్పుకున్నారు. నిన్న మొన్నటి వరకు ఇరాన్‌ను వైమానిక దాడులతో బుగ్గిపాలు చేస్తామన్న ట్రంప్ అదే మాట మీద ఉండి దౌత్యవ్యవహారం నడిపించారని నేరుగా చెప్పలేం. మధ్యలో జరిగిన ఒకటి రెండు సంఘటనలు అమెరికాను ఆత్మరక్షణలో పడివేసినట్లున్నాయి. ఒమెన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న 'సెట్‌బెల్' అనే వాణిజ్య ట్యాంకర్‌పై అమెరికా చేసిన దాడిఅమెరికా, భారత్‌ల మధ్య చిచ్చుపెట్టింది.చెప్పాలంటే అంతర్జాతీయ చమురు సహజవాయువుల రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పరాకాష్ఠకు చేరాయి. అక్కడ వాణిజ్య నౌకలపై ఇరాన్ డ్రోన్‌లు బీభత్సం సృష్టించాయి. మారిటైమ్ ఆర్గనైజేషన్ గణాంకాల ప్రకారం ఈ జలసంధి ప్రాంతంలో అంతర్జాతీయ నౌకలపై 46 దాడులు జరిగితే 14 మంది అంతర్జాతీయ నావికులు చనిపోయారు. ఇరాన్, అమెరికాల మధ్య ఒప్పందం అనే వార్తలతో ఇరానీయులు నిరసనలు వెలిబుచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ దేశ ప్రయోజనాలకు భంగం కలుగకుండా ఒప్పందం కుదరడమే తమకు ఆవశ్యకమని వారి డిమాండ్. అక్కడ అతివాదులు ఈ ఒప్పందం విషయంలో అనుమానాలు వ్యక్తం చేశారు. ఒప్పంద సంగతులు తెలియకుండా 'డీల్' కుదిరిపోయిందన్న వార్తలకు ఇరాన్ ఏమాత్రం సుముఖంగా లేదు. ఇదే సందర్భంలో ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు దూకుడుపై కూడా ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులను ట్రంప్ ఖండించారు. ఏమయితేనేం మధ్య ప్రాచ్యంలో శాంతి ఒప్పందం దాదాపు ఖరారైంది. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధ్యక్షుడు షెహబాజ్ ధృవీకరించారు. శాంతి యత్నాలకు విఘాతం కలిగించవద్దని ట్రంప్ పదేపదే ఇతర దేశాలకు విజ్ఞప్తిచేస్తున్నారు. ఇకపై ఎలాంటి దాడులు చేసుకున్నా సహించబోనని ట్రంప్ తీవ్రస్థాయిలో హుంకరించారు. దాడులు,ప్రతిదాడులు కారణంగా'శాంతి' ఒప్పందం సంక్లిష్టంలో పడుతుందని ఆయన నమ్మకం. ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించడం ఎంతో ముఖ్యం. ప్రస్తుతం శాంతిసంధి పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, టర్కీల కీలక మధ్యవర్తిత్వంతో కుదిరింది. సంతకాలు పెట్టుకునే వేదుక స్విట్జర్లాండ్‌లో జరుపుకోవాలని ఉభయ పక్షాలు అంగీకరించాయి. దౌత్యపరమైన చర్యలనంతరం యుద్ధంలో వ్యూహ, ప్రతివ్యూహాలు, దాడులు ప్రతిదాడులు చేసుకుంటున్న దేశాలు తమ శత్రుత్వాలను పక్కన బెట్టి లెబనాన్ సహా అన్ని ప్రాంతాలలో సైనిక చర్యలను శాశ్వతంగా నిలిపివేయడానికి అంగీకరించినట్లు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌లో ఒప్పంద పరిణామాల గురించి ట్రంప్ కూడా తన ట్రూత్‌సోషల్ ఖాతాలో ధృవీకరించారు. తక్షణమే హర్మూజ్ జలసంధిపై ఉన్న అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని తొలగిస్తున్నట్లు ఆయన ప్రపంచ దేశాల దృష్టికి తీసుకొచ్చారు. ఇరాన్ కూడా ఈ వివరాలను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ద్వారా షెడ్యూల్ ప్రకటించింది. తాజా ఒప్పందం ప్రకారం ప్రాథమికంగా కాల్పుల విరమణ 60 రోజులు అమలులో ఉంటుంది. అయితే ట్రంప్ ఎప్పటివలెనే ఒప్పంద వివరాలేకాకుండా తాను అనుకుంటున్న మరిన్ని అంశాలను కూడా వెల్లడించారు. ఒప్పందంపై సంతకాల తతంగం పూర్తయితే ఇరాన్‌లోని యురేనియంను తాము తెచ్చుకోగలమని ట్రంప్ ప్రకటించారు. ఈ అంశంపై తాము ససేమిరా అని ఇరాన్ ఆది నుంచి ఖచ్చితంగా వ్యవహరిస్తుండగా, అమెరికా ప్రకటనను ఇరానీయులు తప్పుపడుతున్నారు. అమెరికాతో 'డీల్' వద్దంటూ దేశంలోని పలు పట్టణాలు, నగరాల్లో వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇరాన్ వద్ద శుద్ధిచేసిన యురేనియం 440 కిలోల వరకుఉందని ఒక అంచనా. దీనికోసమే అమెరికా దుందుడుకుగా వ్యవహరిస్తోంది. కాగా ఇతరత్రా పరిస్థితుల రీత్యా అమెరికా లొంగింది కానీ లేకుంటే విజయమో,వీరస్వర్గమో తేల్చుకునే ఉండేది. ట్రంప్ నిర్ణయాలు, ఒప్పందాలు ఇజ్రా యెల్‌ను ప్రభావితం చేయజాలవని నెతన్యాహు ఇప్పటికే బహిరంగంగానే చెబుతున్నారు. ఈ శాంతి ఒప్పందం సంతకాలు వరకు వెళ్లోందన్న సమాచారంతో అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్‌లు ముందుకు నడుస్తున్నాయి. కాగా ఈ ఒప్పందంలో ఇజ్రాయెల్ పాత్ర విషయమై అనుమానాలున్నందున వాణిజ్యవర్గాలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి.



చేయకూడని పనులు చేసినందు వల్ల మనిషి ఏ విధంగా చెడుతాడో, చేయవలసిన పనులు చేయకపోయినా అలాగే చెడుతాడు.

జె.ముర్రే



చదవడం వల్ల ప్రయోజనం ఏమిటంటే నలుమూలల నుంచి వచ్చే విజ్ఞానాన్ని అంగీకరించడం దాని నుండి గుణపాఠాలు నేర్చుకోవడం.

మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



### పోస్టల్ డిపాజిట్లపై నిబంధనలు రద్దు చేయాలి

బ్యాంకుల్లో డిపాజిట్ వున్న వ్యక్తి చనిపోతే సదరు వ్యక్తి మరణ ధృవీకరణపత్రం తీసుకొని ఆ వ్యక్తి తెల్పిన జీవిత భాగస్వామికో,వారి పిల్లలకో వెంటనే డబ్బు చెల్లిస్తారు. కానీ పోస్టల్‌శాఖలో మాత్రండబ్బు నామినీకి చెల్లించకుండా, నామినీకి తెలిసిన మరో ఇద్దరు బయటి వ్యక్తులు వారి ఆధార్, పాన్‌కార్డులు పోస్టాఫీసులో ఇచ్చి సాక్షి సం తకాలు పెట్టాలనే రూలు పెట్టారు.బయట వ్యక్తులు తమ పనులువదిలి ఆఫీసు చుట్టూ తిరగలేరు. అంతేగాక పది, ఇరవైవేల చిన్నమొత్తాలకి కూడా వేరేవూళ్ళో వుండే నామి నీలు నాలుగైదు సార్లు పోస్టాఫీసుల చుట్టూ తిరగటం కష్టం.ఈలావాదేవీల్లో అక్రమాలు ఉండవు. ఉంటే నామినీపై, వారసులపై చర్యలు తీసుకోవచ్చు. బయటి వారికి సంబంధం లేదు.ఆ కొద్దిమొత్తం కోసం తిరగలేక, ఆ వివరాలు తెలియక క్లెయిమ్ చేయని సామాన్యుల సొమ్ము ఇప్పటికే బ్యాంకులు, పోస్టాఫీసుల వద్ద భారీగా లక్ష కోట్ల రూపాయలకి పైగా వుందట. కనుక ఇకనైనా లక్ష రూపాయల్లోపువున్న చిన్నఖాతాలకి బయటివారి ఆధార్, పాన్ కార్డుల సమర్పణ వంటి నిబంధనలను రద్దు చేయాలి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### మధ్యవర్తులతో జాగ్రత్త

నేటి కాలంలో మనుషులు స్వార్థంతో పని చేస్తున్నారు. మనకు ఏదైనా ప్రభుత్వ ఆఫీసులలో పని కావాలంటే మధ్యవర్తులు కీలకపాత్ర పోస్తున్నారు.కానీ ప్రజలకు అవగాహన లేకపోవడంతో మధ్యవర్తులకు చాలా డబ్బులను దారపోస్తున్నారు. మిత్రమా మధ్యవర్తులతో పని లేదు. నీ పని నేరుగా నువ్వే చేసుకో మధ్యవర్తులను నమ్మకు. మోసపోకు. నమ్మితే నట్టేట ముంచుతారు.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### చేప పిల్లలను సప్లై చేయాలి

ఎల్‌నీనో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉంటాయి అనే వార్తల నేపథ్యంలో హిందూ మహాసముద్రంలోని ఒక విచిత్ర పరిస్థితి మనల్ని కాపాడుతున్నది. సాధారణంగా ఎల్ నీనో ప్రభావంతో రుతుపవనాలు వెనక్కు వెళ్ళిపోతాయి.కానీ ఇండియన్ నీనోతో ఆ రుతుపవనాలు వెనక్కి వెళ్లకుండా ముందుకు తోస్తూ కనీసంగా సాధారణ వర్షపాతం నమోదు అయ్యేట్టు చేస్తాయి. తద్వారా పంటలుకి నీటి కష్టం రాకుండా ఉంటుంది.కనుక రైతులకు చిన్న నీటి కుంటలు తీసుకునేట్టు అవగాహనా కల్పించి వారికి

### మూఢనమ్మకాల నిర్మూలన అవసరం

అన్నమయ్య జిల్లాలోగుప్తనిధులు,ప్రేతాత్మల పేరుతో మాయల మరాఠీలు ప్రజలను మోసం చేస్తున్నారు. మొగవాళ్ళు ఆడ వేషాలు వేసుకొని మోసం చేస్తున్నారు. ఇలాంటి వారిపై కఠినచర్యలు తీసుకోవాలి.ఆత్మలే కల్పితం. ఇంకా ప్రేతాత్మాలేమిటి? మోసపోవద్దు.ప్రభుత్వానికి మూఢనమ్మకాల నుండి ప్రజలను చైతన్యం చెయ్యవలసిన బాధ్యత ఎంతో ఉంది.ఆ పని ప్రభుత్వం చేయటం లేదు. అందువలనే ఇలాంటి మోసగాళ్ళు పెరిగిపోతున్నారు. దొంగలుకాషాయ బట్టలు వేసుకొని బాబాల మాదిరి, సన్యాసుల మాదిరి గ్రామాలలోనూ, ముఖ్యంగాపట్టణాలలోనూ మోసం చేస్తున్నారు. మూఢ నమ్మకాలతో కూరుకుపోయిన ప్రజలు వారిని నమ్మి మోసపోతున్నారు. కనుక ఇలాంటి మోసాలనుండి ప్రజలను చైతన్యవంతులుగా చెయ్యాలంటే మూఢ నమ్మకాల నిర్మూలన మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### మద్యం - జీవన వినాశనం

మద్యపానం నేడు అనేక కుటుంబాల ఆనందాన్ని దూరం చేస్తున్న ఒక ప్రమాదకరమైన దురలవాటు. క్షణిక సుఖం కోసంమద్యాన్ని ఆశ్రయించే వారు తెలియకుండానే తమ ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితిని, కుటుంబ బంధాలను కోల్పోతున్నారు. మద్యం వల్ల శారీరక, మానసిక సమస్యలు పెరిగి జీవితంలో అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురికావడంతో పాటు పిల్లల భవిష్యత్తు కూడా ప్రభావితమవుతుంది. తాత్కాలిక మత్తు ఇచ్చే మద్యం శాశ్వత నష్టాలను మిగులుస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకొని మద్యానికి దూరంగా ఉండడం ద్వారా వ్యక్తి, కుటుంబం, సమాజం అభివృద్ధి పథంలో పయనించగలవు.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### వార్తా పత్రికలు చదివించాలి

ఏ విద్యార్థికి అయినా మొదట చిన్న వార్తా పత్రికలు, కథల పుస్తకాలు చదవడం అలవాటు వారి సామాజిక జ్ఞానానికి మంచి ఆయుధం. చిన్న తరగతిలో మొదలైతే ,ఉన్నత చదువులకు గంటల తరబడి గ్రంథాలయంలో చదవే ఆసక్తి సులువుగా అలవడుతుంది. వృథా చేసే సమయంలో కొంతైనా తల్లితండ్రులు ఇంటికి తెచ్చే వార్త పత్రికలను చదివించాలి. ఆంగ్ల భాష జ్ఞానం కాస్త అర్థమైతే టీవీలో ఆంగ్లవార్తలను చూడడం ఇటురెండువైపుల భాష జ్ఞానం వృద్ధిపొందుతుంది.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జనగణనలో కులాలను చేరుస్తున్నారా?

**భారత దేశం ప్రజాస్వామ్య దేశం. మనకు ఇష్టం వున్నాలేకపోయినా పార్లమెంటరీ వ్యవస్థ ద్వారానే మార్పు తీసుకురావాలి. ఈ స్థితిలో సమాజంలోని అన్ని కులాలకువారికి మేలు జరగాలంటే కులాల వారీగా జనాభా గణన చేయడం ఒక్కటే పరిష్కారం. కేంద్రప్రభుత్వం తన ప్రకటనకు కట్టుబడి కులాల వారీగా జనగణను చేయడం అనివార్యం. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఒబిసి, ఇడబ్ల్యూసి లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అనే అంశాలు తెలియాలంటే కులాల వివరాలు ప్రకటించడం అవసరం. ఒబిసి కులాల వివరాల సేకరణలో కేంద్రప్రభుత్వం మడమ తిప్పే ప్రయత్నం చేస్తే ఒబిసి కులాల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందనడటంలో ఎటువంటి సందేహం లేదు.**



అన్నవరపు బ్రహ్మయ్య

జనగణలో భాగంగా కులాల వారీగా జనగణన చేయడానికి కేంద్రప్రభుత్వం అంగీరించినప్పటికీ ఆచరణలో అమలుపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భారతీయ జనగణన 2027ను రెండువిడతలగా(2 ఫేజ్లుగా)చేయనున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.మొదటి విడతలో గృహాలకు సంబంధించిన వివరాలు సేకరిస్తే రెండో విడతలోజనాభా వివరాలను సేకరిస్తారు. మొదటి విడత 2026, ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు అంటే ఆరు నెలలు కొనసాగుతుంది. మొదటి విడతలో ఇళ్లకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. ఈ వివరాల సేకరణలో భాగంగా ఇంటి నెంబరు, ఇంటి నిర్మాణానికి, ఫ్లోర్ ఏర్పాటుకు వినియోగించిన మెటీరియల్, ఇంటిలో ఎంతమంది నివసిస్తున్నారు. ఇంటిలో ఎన్నిగదులు వున్నాయి, ఇంటి యజమాని పేరు, ఇంటి నిర్మాణం జరిగి ఎంత కాలమైంది. తాగునీటి సదుపాయం వుందా? ఎన్ని బాత్రూమ్లు వున్నాయి వంటి మొత్తం 34 ప్రశ్నలు వున్నాయి. ఈ ప్రశ్నలలో 13వ ప్రశ్న ఏమిటంటే.. ఇంటి యజమాని ఎస్సి, ఎస్టి వర్గాలకు లేదా ఇతర వర్గాలకు చెందినవారా? అని వుంది. గృహ వివరాల సేకరణకు సంబంధించిన అప్లికేషన్ ఫారాలలో ఎస్సీ, ఎస్టిలకు సంబంధించి ప్రత్యేకంగా ప్రస్తావించారే కానీ ఒబిసిలకు సంబంధించిన ప్రస్తావనలేదు. కేంద్రప్రభుత్వం ఈసారి జనాభా లెక్కల సేకరణలో ఒబిసి కులాలకు సంబంధించిన వివరాలు ప్రత్యేకంగా సేకరిస్తామని ప్రకటించింది. కానీ వివరాల సేకరణలో ఒబిసి అనే ప్రస్తావన లేకుండా ఇతర వర్గాలతో కలిపి నిర్వహిస్తున్నారు. ఈ కారణంగానే జనాభా గణనలో ప్రత్యేకంగా ఒబిసి కులాల వివరాలు సేకరిస్తారా.. లేదా? అనే అనుమానం కలుగుతోంది. రెండో విడత (సెకండ్ ఫేజ్) జనగణనలో మనుషులకు సంబంధించిన వివరాలను 2026 అక్టోబరు నెల నుంచి 2027 మార్చి 1వ తేదీ వరకు కొనసాగుతుంది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫ్ ఇండియా విడుదల చేసిన ప్రకటన ప్రకారం 2025, ఏప్రిల్ 30వ తేదీన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశ నిర్ణయం ప్రకారం కులాల వారీగా కూడా జనగణన జరుగుతుందని పేర్కొన్నారు. కానీ మొదటి విడతలో జరుగుతున్న గృహాల వివరాల సేకరణ అప్లికేషన్ ఫారమ్లో ఎస్.సి., ఎస్.టి.ల ప్రత్యేక ప్రస్తావన మాత్రమే వుంది. ఈ స్థితిలో రెండో విడత జనాభా వివరాల సేకరణలో కూడా ఎస్సి, ఎస్టిలను మాత్రమే గుర్తించి మిగిలిన కులాలను అన్ని అదర్స్‌గా పేర్కొంటారేమోనని ఒబిసి వర్గాలలో ఆందోళన వ్యక్తం అవుతోంది. 90ఏళ్ల క్రితం అంటే బ్రిటీషు ప్రభుత్వ కాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాల వారీగా జనభా గణనచేశారు. మరల ఈనాటి వరకు జరపలేదు. మండల కమీషన్ ఈనివేదిక ప్రకారమే ఒబిసిలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించాలని నివేదిక సమర్పించి. ఈ 90 ఏళ్ల కాలంలో సామాజికంగానే కాకుండా జనాభా పరంగా ఎన్నో మార్పులు జరిగాయి. అంతేకాకుండా బిసి జాబితాలో వున్న కులాల సంఖ్య కూడా 83నుంచి 131కి చేరింది. కాని బీసీ కులాల రిజర్వేషన్లలో ఎటువంటి పెరుగుదల లేదు. రిజర్వే



షన్లు 50 శాతానికి మించకూడదని చెప్పిన కోర్టు, తన తీర్పును తానే అధిగమిస్తూ కొత్తగా ఇడబ్ల్యూఎస్ (ఎకనామికల్లీ వీకర్ సెక్షన్స్) పేరిట అగ్రకులాల వారికి 10 శాతం రిజర్వేషన్ కలిపించింది. జనాభాలో మొత్తంగా 16 శాతం కూడా లేని ఒసిలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించగా 52 శాతం వున్న ఒబిసిల రిజర్వేషన్లపై 27శాతానికి పరిమితులు విధించడం పట్ల అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే 'మేమెంతో మా కంత' అనే నినాదంతో బిసి గణన జరిగి వారి జనాభా శాతానికి అనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేయాలని ఒబిసిలు దేశవాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. కులాల జనగణన వల్ల దేశ సమైక్యతకు భంగం వాటిల్లుతుందని కొంతమంది సన్నాయి నొక్కులు నొక్కుతూ కులాలవారీగా గణనకు అభ్యంతరం తెలిపారు. గతంలో కులాల వారీగా జనగణన అధికారికంగా జరగకపోయినా వాస్తవంలో రాజకీయాలన్నీ కులాల ఆధారంగానే రాజకీయాలు నిర్వహిస్తున్నాయి. ఇందుకు కమ్యూనిస్టు పార్టీలు మినహాయింపు కాదు. ఎన్నికల సమయంలో నియోజకవర్గాలలో ఏ కులానికి చెందిన ఓట్లు ఎన్నివున్నాయనే లెక్కల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. బీసీలలో కొంచెం సంఖ్యాపరంగా, ఆర్థికంగా స్థిరపడిన తూర్పు కాపు, కొప్పుల వెలమ, గౌడ, యాదవ, పద్మశాలీ, ముదిరాజ్, అగ్నికుల క్షత్రియ వంటి కులాల వారికి రెండు, మూడు సీట్లు కేటాయించి మిగిలిన అన్ని సీట్లలో అగ్రకులాల వారే చట్టసభలకు పోటీ చేస్తున్నారు. చేతివృత్తి సేవా కులైన నాయీబ్రాహ్మణ, రజక, విశ్వబ్రాహ్మణ, మేదర, కుమ్మరి, పూసల వంటి కులాలకు చెందిన వారిని ఏ మాత్రం పట్టించకోవడం లేదు. సంచార జాతులైన బుడబుక్కల, గంగిరెద్దుల, కాటిపాపల, మొండి, బండ వంటి కులాల పరిస్థితి మరీ దయనీయంగా వుంది. కొంతమంది చెబుతున్నట్టుగా ఆర్థిక పరిస్థితితోనే సమానత్వం సాధ్యం అవుతందనే మాట నిజమైతే బీసీ కులాలకు చెందిన వారు అనేక మంది ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ పరంగా ఉన్నత స్థితిలో వున్నప్పటికీ రాజకీయపార్టీలు వారికి ఎందుకు చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించడం లేదు? మొత్తం జనాభాలో 52 శాతం బీసీలు వున్నారంటూ రాజకీయ పార్టీల నేతలు పదేపదే వ్యాఖ్యానిస్తుంటారు. పార్లమెంటులోమొత్తం 542 స్థానాలు వుండగా, బిసిలే 52 శాతం నిష్పత్తి ప్రకారం 276 స్థానాలలో బీసీలు ఎంపిక కావాల్సి వుంటుంది. కాని ప్రస్తుత పార్లమెంటు(లోక్‌సభలో) బీసీ వర్గాలకు సంబంధించి కేవలం 93మంది (బిజెపి, కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలతోసహా అన్ని పార్టీల నుంచి) సభ్యులు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలోని అసెంబ్లీల పరిస్థితి ఇదే విధంగా వుంది. ఉదాహరణకి తెలుగు రాష్ట్రాలలో జనాభా నిష్పత్తి ప్రకారం చూస్తేఉభయ తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీలో వున్న 296 స్థానాలకుగాను కనీసం 150 స్థానాలు బీసీలకు చెందాలి. కాని 60 నుంచి 90 స్థానాలను మాత్రమే బీసీలకు కేటాయిస్తూ మెజారిటీ స్థానాలను గెలుపు గుర్రాల పేరుతో పాలకవర్గాలకు చెందిన వారికి కేటాయిస్తున్నారు.చట్టసభలలో ఒబిసి సభ్యులసంఖ్య ఏనాడు 35 శాతానికి మించలేదు. ఈస్థితిలో ప్రజల కోరిక ప్రకారం కేంద్రప్రభుత్వం ఒబిసిలకే పరిమితం కాకుండా మొత్తంగా కులాలవారీగా గణన చేస్తామని ప్రకటించింది. కానీ ఆచరణలో అనుమానాలు కలుగుతున్నాయి. భారత దేశం ప్రజాస్వామ్య దేశం. మనకు ఇష్టం వున్నాలేకపోయినా పార్లమెంటరీ వ్యవస్థ ద్వారానే మార్పు తీసుకురావాలి. ఈ స్థితిలో సమాజంలోని అన్ని కులాలకువారికి మేలు జరగాలంటే కులాల వారీగా జనాభా గణన చేయడం ఒక్కటే పరిష్కారం. కేంద్రప్రభుత్వం తన ప్రకటనకు కట్టుబడి కులాల వారీగా జనగణను చేయడం అనివార్యం. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఒబిసి, ఇడబ్ల్యూసి లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అనే అంశాలు తెలియాలంటే కులాల వివరాలు ప్రకటించడం అవసరం. ఒబిసి కులాల వివరాల సేకరణలో కేంద్రప్రభుత్వం మడమ తిప్పే ప్రయత్నం చేస్తే ఒబిసి కులాల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందనడటంలో ఎటువంటి సందేహం లేదు. ●

# జనాభా సంక్షోభంతో కోలుకోలేని చైనా

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి


ప్రస్తుతం చైనా జనాభా 1.413 బిలియన్లతో భారత్ (1.48 బిలియన్లు) తర్వాత 2వ అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలుస్తున్నది. నేటి జనాభా మార్పుల గణాంకాలను నిశితంగా పరిశీలిస్తే రానున్న రోజుల్లో చైనా పతనం తథ్యం అనిపిస్తోంది. ప్రస్తుతం చైనాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ, ఉత్పాదకతకు మూలాధారమైన యువత సంఖ్య తగ్గడం వేగంగా జరుగుతోంది. దీనికి తోడుగా అత్యంత ప్రమాదకరమైన మరో జనాభాకు సంబంధించిన అంశం చైనాను నిద్ర పోనివ్వడంలేదు. నేటి డిజిటల్ ఏఐ యుగంలో చైనాలో మహిళల జనాభాతగ్గడం గమనిస్తున్నారు. మళ్లీ జనాభా కోలుకునే స్థాయికి రావడానికి కావలసినంత మహిళల జనాభా కనిపించడం లేదు. ఐరోపా, జపాన్‌లో జనాభా ఒకేసారి కాకుండా క్రమంగా, నెమ్మదిగా తగ్గడం జరిగింది. మహిళల సంఖ్య తగ్గడంతో చైనాలో జనాభా ప్రతికూల మార్పులు వేగంగా జరుగుతున్నాయి. రానున్న భవిష్యత్తులో చైనాలో జనాభా మళ్లీ పెరగడం అసాధ్యంగా తోస్తున్నది. ఈ ప్రతికూల జనాభా మార్పులతో చైనాలో వినియోగదారులు తగ్గడం, మార్కెట్ కుచించుకుపోవడంతో చైనా ప్రగతి కుంటుపడే ప్రమాదం ఏర్పడుతున్నది.1980-2016 మధ్యకాలంలో చైనా నిర్బంధంగా అమలు పరిచిన ఏక సంతాన విధానం (వన్ చైల్డ్ పాలసీ)" కారణంగా స్త్రీపురుష నిష్పత్తి భారీగా పడిపోయింది. ఒకే కొడుకులను మాత్రమే కనాలనే చైనా దంపతులు ఆడ బిడ్డల్ని కడుపులోనే అబార్షన్ రూపంలో హత్య చేయడం కొనసాగింది. 2016 తర్వాత చైనాలో 'ద్వి సంతాన విధానం' అమలులోకి వచ్చింది. 2021లో చైనా 'ముగ్గురు పిల్లల విధానం' ప్రవేశపెట్టబడింది. ఎక్కువ పని గంటలు, జీవనశైలి మార్పులు, పట్టణీకరణ ప్రభావం, అధిక జీవన వ్యయం, మారుతున్న సామాజిక నియమాలు,తక్కువ వేతనాలు ఉండడంతో చైనాలో దంపతులు పిల్లల్ని కనడానికి జంకుతున్నారు. 2022 నుంచి చైనా జనాభా క్షీణించడం మొదలైంది. నేటి చైనా జనాభా 141 కోట్ల నుంచి 2100 నాటికి63కోట్లకు పడిపోవచ్చని హెచ్చరిస్తున్నారు.1970లో మొత్తం సంతానోత్పత్తి రేటు 5.81 ఉండగా, 1979లో 2.75 వరకు పడిపోయింది. 2020 నాటికి ఇది 1.18, ప్రస్తుతం దాదాపు ఒకటి కన్న తక్కువగా నమోదు అవు తోంది. చైనా జనాభా సగటు వయస్సు 40.6 ఏండ్లు దాటింది. భారత జనాభా సగటు వయస్సు 29.2 ఏండ్లు గా నమోదు అవుతున్నది.2040నాటికి వృద్ధులు దాదాపు 28 మిలియన్లకు, 2050నాటికి జనాభాలో 30 శాతానికి చేరవచ్చు. నేడు చైనాలో జననాల రేటు తగ్గడం, వృద్ధుల జనాభా వేగంగా పెరగడం, శ్రామికశక్తి కుచించుకుపోవడం వల్ల ఆ దేశ ఆర్థిక సామాజిక ప్రగతి ప్రమాదంలో పడుతున్నది. నేడు చైనాలో సంతానోత్పత్తి రేటు ప్రమాదకరమైన ఒకటికి పడిపోయింది. యువశక్తి తగ్గడం వల్ల శ్రామిక శక్తి పలుచబడుతోంది. వృద్ధుల జనాభా పెరగడంతో వారి పోషణ మహా భారమైపోతూ, వైద్య ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి. చైనా జనాభా మార్పుల వివరణకు 4 21 నియమం" ప్రతిపాదించబడింది. ఒక బిడ్డకు అమ్మ నాన్న రూపంలో ఇద్దరు,నలుగురు పెద్దల(తాతలుఅమ్మమ్మ /నాన్నమ్మ) రూపంలో నలుగురు ఒక కుటుంబంగా ఉంటున్నారు.నేడు చైనాలో కేవలం 36శాతం జనాభా మాత్రమే 20నుంచి 59ఏండ్ల వయస్సు లోపుఉన్నారు.ఇదే జనాభా భారత్‌లో దాదాపు 60 శాతం వరకు ఉండడం విశేషం. ఈ జనాభా పడిపోవడంతో పారిశ్రామిక, తయారీ రంగ ప్రగతి రథం కదలడానికి మొరాయిస్తున్నది.సమీప భవిష్యత్తులో వినియోగదారులు తగ్గిపోయి ఆర్థికవృద్ధి మందగిస్తుందని హెచ్చరికలు వింటున్నాం. ఒకప్పుడు అత్యధిక ఆర్థిక వృద్ధిని నమోదు చేస్తూ చైనా అగ్రభాగాన ఉండేది. నేడు జరుగుతున్న అవాంఛనీయ జనాభా మార్పులతో ఆర్థిక అభివృద్ధి ప్రమాదకరమైన పతన అంచున నిలబడింది. సంతానోత్పత్తి తగ్గడం, వృద్ధుల సంఖ్య పెరగడం, శ్రామిక శక్తి పలుచబడడం, మహిళల జనాభా కుచించుకు

# పశువుల ఆకలిని తీర్చాల్సిన బాధ్యత ఎవరిది?



డాక్టర్ నీలం సంపత్

మానవ తప్పిదాలతో పర్యావరణ విధ్వంసం జరిగి దాని పరిణామంగా ఏర్పడిన అసంతులనంతో సముద్ర గర్భంలో ఏర్పడుతున్న ఎల్‌నినో లాంటి వాతావరణ ఉత్పాతాలతో ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడేప్రమాదం ముంచుకొస్తుందనే వాతావరణ శాస్త్రవేత్తల హెచ్చరికల నేపథ్యంలో రైతాంగం ఖరీఫ్ సాగుకు సిద్ధమోతోంది. వర్షాభావపరిస్థితుల నేపథ్యంలో బంజరు భూములలో గడ్డి పెరుగుదల కలగా మారిపోయే ప్రమాదం ముంచుకొస్తోంది. ఆధునిక వ్యవసాయ రంగం ట్రాక్టర్లూ, కల్టివేటర్లూ, వరి కోత యంత్రాలు, క్రిమిసంహారక మందులను పిచికారీ చేసే సాధారణ యంత్రాలతోపాటు పాటు వాటిని స్ప్రే చేసే అత్యంత ఆధునిక డ్రోన్లను ఉపయోగిస్తున్నప్పటికీ సేద్యానికి ఉపయోగించే నాగలితో పాటు వ్యవసాయ ఉత్పత్తులను బహిరంగ మార్కెట్లో విక్రయించడానికి ఉపయోగిస్తున్న బండ్లను నడిపించే ఎడ్ల పాత్ర నేటికీ కొనసాగుతుండడం తెలిసినదే. దానికి తోడు గ్రామాలలో ప్రతి ఇంటా పాడిపశువుల పెంపకం గ్రామీణ ప్రాంతాలలో నేటికీ మెజారిటీ కుటుంబాల ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగానే భావించక తప్పదు. పల్లెలే దేశానికి పట్టు గొమ్మలనే నానుడిలో ఆ పల్లెల భవితవ్యం పశుసంపదపైన ఆధారపడిన నేపథ్యంలో దేశానికి స్వాతంత్ర్యం రాక ముందేకాదు వచ్చిన తర్వాత సైతంపశువుల ఆకలిని తీర్చడానికి బంజరు భూముల్లో, గ్రామ కంఠం భూముల్లో, కొన్ని ప్రాంతాలలో రెవిన్యూ భూముల్లో పశువుల మేతకు అవసరమైన గడ్డి విస్తారంగా లభించేది. స్థానిక గ్రామ పంచాయతీల నేతృత్వంలో ఆయా గ్రామాలలో పశుసంపదకు అవసరమైన గడ్డిని అందించడం కోసం గోచార్, గైరాన్ భూములను కేటాయించి వాటిని సంరక్షించే బాధ్యతను ఆయా గ్రామ పంచాయతీలే చేపట్టే వనడంలో ఎలాంటి సందేహంలేదు. ఐతే మారుతున్న కాల మాన పరిస్థితులను బట్టి ఆయా గ్రామాల సామాజిక,ఆర్థిక అవసరాలను బట్టి సదరు ప్రభుత్వభూములలో నుండిరైతు వేదికల నిర్మాణాలు, వైకుంఠ ధామాలకు,పల్లె ప్రకృతి వనా లకు, క్రీడాప్రాంగణాలకు,కంపోస్ట్ ఎరువుల తయారీ కేంద్రా లకు కొన్ని భూములను కేటాయించడం కారణంగా గ్రామ కంఠం భూముల విస్తీర్ణత తగ్గిపోతోంది. దీనికితోడు పేద లకు ఉచిత గృహ నిర్మాణాల కోసం,రోడ్ల నిర్మాణం కోసం, వ్యవసాయం కోసం సైతం సదరు ప్రభుత్వ భూములను ఉపయోగించడం మూలాన వాటి విస్తీర్ణత తగ్గిపోతుంది. దీనికి భిన్నంగా పశుసంపద సంఖ్య పెరిగిపోతుండడంతో పశువుల మేత కొరత పెరుగుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.కొన్ని గ్రామాలలో బడా బాబులు సదరు



ప్రభుత్వ భూముల దురాక్రమణకు పాల్పడుతున్న కారణంగా, మరికొన్ని ప్రాంతాలలో స్థానిక సంస్థలే తమ అవసరాల కోసం పశువుల మేతకు అవసరమైన సదరు భూములను ఇతర పనులకు ఉపయోగిస్తున్నందున ఆ భూములు మాయమైపోతున్నవి. ఫలితంగా మేత దొరకక పశుసంపద ఆకలితో అల్లాడుతుంది.సొంతభూముల్లోనే పశుగ్రాసంపెంచుకోవాల్సి న పరిస్థితులు?పశువుల మేతకు గ్రామ కంఠం భూములు అందుబాటులోలేని నేపథ్యంలో మెజారిటీ గ్రామాలలో రైతులు తమ తమ పట్టా భూముల్లోనే పశుగ్రాసాన్ని పెంచుకోవాల్సి వస్తోంది. ఐతే భూమి లేని రైతులు మాత్రం పశువుల గడ్డిని పెంచుతున్న రైతుల నుండి గడ్డిని కొనక్కుంటూ ఎవరి పశువుల పాకలో వారే తమ పశువులకు అవసరమైన మేతను సమకూర్చుకోవాల్సి రావడం గమనార్హం. మరోపక్క నీటికొరత తదితర కారణాల సాకుతో పచ్చి గడ్డిని పండించే రైతులు అధిక ధరలకు విక్రయిస్తుండడం కొనుగోలు దారులకు ఇబ్బందిగా మారుతోంది. రిజర్వు ఫారెస్ట్ నెపంతో క్షేత్ర స్థాయి అటవీశాఖ అధికారులు అటవీ సమీప గ్రామాల రైతుల పశువులను మేత కోసం అడవిలోకి అనుమతించకపోవడం మూగ జీవాలు ఆకలికి అలమటించేలా చేస్తుండడం బాధాకరం. పలు సందర్భాల్లో మేతను సమకూర్చలేని రైతులు తమ కన్న బిడ్డల లాంటి పశువులు ఆకలితో అల్లాడుతున్న వైనాన్ని భరించలేక కబేలాలకు విక్రయిస్తుండడం చూస్తే గుండె చెరువౌతోంది. ప్యాకింగ్ సౌలభ్యం నేపథ్యంలో పట్టణాల ఎల్లలు దాటి పల్లె సీమల్లోకి ప్రవేశిస్తున్న పాలిథిన్ కవర్లను ఆహారంగా భావించి తింటున్నపశువులు అనారోగ్యంతో అకాల మృత్యువాత పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. పర్యావరణానికి పెను ముప్పుగా పరిణమిస్తున్న ప్రమాదకరమైన పాలిథిన్ కవర్లను నిషేధించాల్సి న ప్రభుత్వ పాలన విధానాలు కాగితాలకు, కార్యాలయాలకే పరిమితమోతున్నాయనేభావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. రాజ్యాంగ నిబంధనలననుసరించి మూగ జీవాల జీవించే హక్కులను గౌరవించాల్సి న స్థానిక సంస్థలు పశువుల మేతకు అవసరమైన భూములను కాపాడాల్సి న బాధ్యతను త్రికరణ శుద్ధిగా నిర్వర్తించకపోవడం మూలాననే మేత కొరతతో పశువుల మనుగడ ప్రశ్నార్థకమోతోందని బుద్ధిజీవుల నిశ్చితాభిప్రాయం. రాజ్యాంగ నిబంధనలను అనుసరించి మూగ జీవాల జీవించే హక్కుని కాపాడాల్సి న బాధ్యత నిస్సందేహంగా గ్రామ పంచాయతీలదే. అందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో పశువులను సామూహికంగా మేపడానికి అవసరమైన గోచర్, గైరానా, గ్రామకంఠం భూములను దురాక్రమణలకు లోనుగాకుండా కాపాడాలి. అదే విధంగా పంటకోత తర్వాత పంట భూముల్లో సైతం ఓ పదిహేను రోజులపాటు పశువులను మేపవచ్చును. గ్రామీణ ఉపాధి హామీపథకం తోడ్పాటుతో బంజరు భూములను పచ్చికను పెంచడానికి అవసరమైన సారవంతమైన భూములుగా మార్చాలి. అలా చేసినప్పుడే అందులో ఆయా గ్రామాల పశువుల అవసరాలను తీర్చే పశుగ్రాసం లభ్యమోతుంది.చట్టరీత్యా గ్రామసభ పశువుల మేతకు అవసరమైనగడ్డిని సమకూర్చడానికి అవసరమైన సకల చర్యలను తీసుకోవాలి. సామూహిక పచ్చిక మైదానాలను ఏర్పాటు చేస్తూ అందులో సరైనపోషక విలువలు కలిగిన సంకరజాతి గడ్డిని పెంచాలి. అందుకోసం ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు,సూచనలు తీసుకోవాలి. ఎండాకాలంలో మూగజీవాల ఆకలిని తీర్చడానికి అవసరమైన ఎండు గడ్డిని నిల్వఉంచడంతోపాటు తాగునీటి గుంటలను ఏర్పాటు చేయడం ద్వారా పశువుల తాగునీటి అవసరాలను సైతం

## మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, జూన్ 15,ప్రభాతవార్త : రాజకీయాల్లో విభేదాలు సహజమని, ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు ప్రతి ప్రతిపక్షానికీ ఉందని, అయితే విమర్శల పేరుతో మహిళల వ్యక్తిత్వాన్ని, రూపాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరచడం ఏ మాత్రం సమంజసం కాదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి పేర్కొన్నారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పనితీరు పై కాకుండా ఆమెను లక్ష్యంగా చేసుకుని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నానని గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఒక దళిత మహిళ ఆత్మవిశ్వాసంతో, హుందాగా,



అందంగా కనిపిస్తే వైసీపీ నేతలకు ఎందుకు అసహనం కలుగుతోందని ప్రశ్నించారు. ఇవి కేవలం హోంమంత్రి అనితని మాత్రమే కాదు, తమకు నచ్చిన విధంగా హుందాగా జీవించే ప్రతి మహిళను అవమానించే వ్యాఖ్యలని అన్నారు.రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక మహిళల రూపురేఖలను లక్ష్యంగా చేసుకోవడం వైసీపీ సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వ పనితీరు లేదా హోంమంత్రి విధానాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో విమర్శించాలని, వ్యక్తిత్వ హననానికి దిగడం రాజకీయ దివాళాకోరుతనమని పేర్కొన్నారు.మహిళలు తమకు నచ్చిన విధంగా తయారవడం వారి వ్యక్తిగత హక్కు అని, దానిని రాజకీయ విమర్శగా మార్చి మహిళలందరినీ అవమానించడం వైసీపీ వక్రబుద్ధికి నిదర్శనమని అన్నారు.మహిళలను కించపరచడం వైసీపీకి కొత్త కాదని, గతంలో కూడా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేతలను ఆ పార్టీ సమర్థించిందని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.మహిళలపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన ఘటనల్లో వైసీపీ నేతల ప్రమేయం ఉన్నా జగన్ స్పందించలేదన్నారు. మహిళా ప్రజాప్రతినిధులపై వ్యక్తిగత దూషణలు జరిగినా నైతిక బాధ్యత తీసుకోలేదని ఆరోపించారు.శాసనసభలో చంద్రబాబు నాయుడు కుటుంబ మహిళలపై జరిగిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలంతా ఖండించినా, అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించలేదన్నారు. టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై మాజీ వైసీపీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను న్యాయస్థానం తప్పుబట్టినా వైసీపీ మౌనంగా వ్యవహరించిందని గుర్తుచేశారు.

అమరావతి ప్రాంత మహిళలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యల విషయంలో కూడా వైసీపీ వైఖరి మహిళా వ్యతిరేకంగానే ఉందన్నారు. ఇప్పుడు హోంమంత్రి అనిత మేకప్ పై వ్యాఖ్యలు చేయడం అదే ధోరణికి కొనసాగింపని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం మహిళల భద్రతకు కట్టుబడి ఉందిమహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు, వేధింపుల విషయంలో చట్టం ఎవరికీ చుట్టం కాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చిన వెంటనే టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై పార్టీ కఠిన చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ కుటుంబ మహిళపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు చేసిన టీడీపీ కార్యకర్తను కూడా వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం మహిళలపై వేధింపుల విషయంలో "జీరో టాలరెన్స్" విధానాన్ని అమలు చేస్తోందని చెప్పారు. ఏ పార్టీకి చెందిన వారైనా మహిళలను కించపరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలపై సోషల్ మీడియా వేధింపులు, మార్ఫింగ్ ఫోటోలు, వ్యక్తిగత దూషణలపై ప్రత్యేక సైబర్ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల భద్రత కోసం "శక్తి యాప్"ను తీసుకొచ్చి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసుల సహాయం అందేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.అలాగే మహిళా పోలీస్ స్టేషన్ల బలోపేతం, మహిళా భద్రతా విభాగాల ఏర్పాటు, పోక్సో కేసుల వేగవంతమైన విచారణ, వన్ స్టాప్ సెంటర్ల ద్వారా బాధిత మహిళలకు చట్టపరమైన సహాయం, కౌన్సెలింగ్, రక్షణ అందిస్తున్నట్లు వివరించారు.మహిళలు నేరుగా కార్యాలయాలకు రాకుండానే తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఏపీ మహిళా కమిషన్ ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. మహిళలను గౌరవించని రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్‌లో స్థానం లేదని, హోంమంత్రి వంగలపూడి అనిత గారిపై చేసిన వ్యాఖ్యలకు గుడివాడ అమర్నాథ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని అవమానించే భాషను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ సహించరని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## ఎంపీ భాష్యం రామకృష్ణ కు ఎమ్మెల్యే నసీర్ ఘనసత్కారం

గుంటూరు,జూన్ 15,ప్రభాతవార్త :విద్యావేత్త,గా మంచి మనసున్న నేతగా ఎంపీ భాష్యం రామకృష్ణ ప్రజల మన్ననలు పొందారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ కు రాజ్యసభ పదవి వచ్చినందుకుగాను సోమవారం ఆయన నివాసం వద్ద ఎమ్మెల్యే నసీర్ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఎందరో పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన నేత భాష్యం రామకృష్ణ అని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తితో రాజకీయాల్లో అడుగుపెట్టిన ఎంపీ భాష్యం రామకృష్ణ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజ సేవా కార్యక్రమాలు అధికంగా చేపట్టిన బాష్యం రామకృష్ణ అభినందనీయులని తెలిపారు. ప్రజల నమ్మకమే బలంగా రాజకీయ ప్రస్థానం సాగాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేళ్ల కాలంలోనే అమరావతి, పోలవరం వంటి ప్రతిష్టాత్మకమైన నిర్మాణాలు చేపట్టిందని తెలిపారు. అదే సమయంలో సంక్షేమం, అభివృద్ధిని రెండు జోడెద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. విద్యాపరంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూనే ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో విద్యావేత్తగా భాష్యం రామకృష్ణ వంటి వారు తెలుగుదేశం పార్టీకి మరింత వన్నెతెస్తారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.

## శ్రీ సద్గురు కళానిలయం నాటికలు ..సంగీతం.. సన్మానాలు

గుంటూరు కల్చరల్,జూన్ 15,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర నాటక అకాడమీ సౌజన్యంతో శ్రీసద్గురు కళానిలయం ప్రధాన కార్యదర్శి బసవరాజు జయశంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రజతోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న నాటకోత్సవాల్లో సోమవారం శత వసంతాల శ్రీరామనామక్షేత్ర నిర్వహణాధ్యక్షులు




గుంటూరు రాగం వెంకట లీలా సుందరి ,బెల్లంకొండ మస్తాన్‌రావు దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.బెజవాడ భువనేశ్వరీ ప్రార్థన,సుభగాత్రి ఆర్ట్స్ అకాడమీ నాట్యాచార్య బీరక సురేష్‌బాబు శిష్యబృందం నృత్యం ఆహుతులను ఆకట్టుకున్నాయి. సభాధ్యక్షులుగా హిందూ కళాశాల విశ్రాంత వైస్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్,విశిష్ట అతిథులుగా రంగస్థల కళల




# గుంటూరు వార్త



## రైలు దోపిడి యత్నం భగ్నం

### దుండగులపై 9 రౌండ్ల కాల్పులు: ప్రత్యేక బృందాలతో గాలింపు

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల,జూన్15,ప్రభాతవార్త,ప్రతినిధి: బాపట్ల అప్పికట్ల రైల్వేస్టేషన్ మధ్య సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన దోపిడి యత్నాన్ని పోలీసులు,రైల్వే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి భగ్నం చేశారు. ఘటనకు సంబందించిన వివరాలను తెలుసుకునెందుకు జిల్లా ఎస్పీ సోమవారం ఉదయం ఘటన స్థలానికి పరిశీలించారు.దుండగులు తప్పించుకున్న మార్గాలను పరిశీలించి భౌతిక సాక్ష్యాధారాల



సేకరణపై నిపుణుల బృందానికి పలు సూచనలు చేశారు. అధివారం ఆర్ధరాత్రి 1,10 గంటల సమయంలో చెన్నై నుంచి విజయవాడ వైపు వెళ్తున్న సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లోని ఎస్3 ,ఎస్6 బోగిల్లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడెందుకు యత్నించినట్లు పోలీసులు తెలిపారు.అప్పికట్ల రైల్వే స్టేషన్ సమీపంలోని కెబిపాలెం వద్ద దుండగులు చైన్ లాగడంతో రైలు నిలిచిపోయింది. రైలు ఆగిన వెంటనే ఎస్కార్ట్ సిబ్బంది,రైల్వేసిబ్బంది అప్రమత్తమై అప్పికట్ల స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే జిల్లా పోలీసు శాఖకు చెందిన ఆర్మ్‌రిజర్వ్(ఏఆర్) సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు.ఆ సమయంలో దోపిడికి పాల్పడుత్నున దుండగులను చెదరగొట్టెందుకు ఏఆర్ సిబ్బంది మొత్తం తొమ్మిది రౌండ్లు కాల్పులు జరిపినట్లు ఎస్పీ తెలిపారు.కాల్పుల భయాందోళనకు గురైన దుండగులు సమీపంలోని పోలాల గుండా పరారైనట్లు తెలిపారు.

**ఏడుగురుకు పైగా పాల్గొన్నట్లు అనుమానం:**

ఈ దోపిడి యత్నంలో ఏడుగురికి పైగావ్యక్తులు పాల్గొన్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని ఎస్పీ తెలిపారు.నిందులను గుర్తించి పట్టుకునేందుకు మొత్తం 10 ప్రత్యేక పోలీసు బృందాలు రైల్వేట్రాక్ పరిసర ప్రాంతాలు,సమీపగ్రామాలు ,నిర్మానుష ప్రాంతాలు,అనుమానిత ప్రాంతాల్లో విస్తృతంగా తనీఖీలు నిర్వహిస్తున్నాయన్నారు.

**ఒక అనుమానితుడు అదుపులో:**

ఈ ఘటనకు సంబందిచి ఒక అనుమానితుడుని బాపట్ల పట్టణ పరిసర ప్రాంతాల్లో అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామన్నారు. అతడి ద్వారా మరిన్ని వివరాలను సేకరిస్తున్నామన్నారు. నిందుతల కదలికల పై కీలక సమాచారం లభించే అవకాశం ఉందన్నారు. ఘటన స్థలంలో భౌతిక అధారాలు సేకరణ కొనసాగుతుందని పరిసరప్రాంతాల్లోని సీసీ కెమెరాదృశ్యాలు,రైల్వే భద్రతా సమాచారాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నారు. నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్టు చేసానతమన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:**

రైల్వే ప్రయాణాల్లో అనుమాన్సాద వ్యక్తులు కనిపించినా ఆసాదారణ కదలికలు గమనించినా వెంటనే రైల్వే సిబ్బందికి లేదా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని చర్యలు చెపడుతున్నామని ఆయన తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

గుంటూరు క్రైమ్,జూన్15,ప్రభాతవార్త: గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఇతర జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు,వినతిపత్రాలు స్వీకరించారు. వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వినతులను అధికారులు శ్రద్ధగా విని,సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణ చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ ఇతర పోలీస్ అధికారులు ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి వారి ఫిర్యాదులను నేరుగా స్వీకరించి, సమస్యల వివరాలను తెలుసుకున్నారు.ప్రతి ఫిర్యాదును సానుభూతితో పరిశీలించి, త్వరితగతిన పరిష్కారం అందించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం,పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించడం పిజిఆర్ఎస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించబడుతోంది.ఈ కార్యక్రమం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో



నిర్వహించబడుతూ, ప్రజల ఫిర్యాదులను పారదర్శకంగా, త్వరితగతిన పరిష్కరించేందుకు వేదికగా నిలుస్తోంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతి ఫిర్యాదును వ్యక్తిగతంగా పరిశీలించి,సంబంధిత పోలీస్ స్టేషన్లు,శాఖల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.మహిళలు,వృద్ధులు,దివ్యాంగులు,ఇతర బాధితులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ సమస్యలను తెలియజేయడానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించబడ్డాయి. ప్రజలకు న్యాయం అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తోందని, ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజలు పోలీస్ శాఖపై విశ్వాసంతో తమ సమస్యలను పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా తెలియజేయాలని,అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన చర్యలు తీసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జి.వి. రమణమూర్తి,మహిళ పోలీస్ స్టేషన్ ఈస్ట్ ఇంచార్జి డిఎస్పీ శ్రీనివాసరెడ్డి,ట్రాఫిక్ వెస్ట్ ఇంచార్జి డీఎస్పీ బెల్లం శ్రీనివాస్,సీసీఎస్ సౌత్ ఇంచార్జి డిఎస్పీ మధు సూదన్ రావు,పిజిఆర్ఎస్ సీఐ బిలాలుద్దీన్,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

---

శాఖాధిపతి,ఉస్మానియ విశ్వవిద్యాలయం,హైదరాబాద్,జి.ఎస్.ప్రసాదరెడ్డి,కార్యదర్శి భారతీయ విద్యాభవన్,పి.రామచంద్రరాజు,రంగస్థల సినీనటులు నాయుడుగోపి,న్యూస్ కరస్పాండెంట్ దూరదర్శన్,ముదిగొండ రవిశంకర్,ఆలయ పాలకమండలి సహ కార్యదర్శి పూటుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ వారితో బసవరాజు జయశంకర్‌తో ఉన్న అనేక సంఘటనలను,విశేషాలను తెలియజేశారు.అలాగే వారి నటనా కౌశల్యాన్ని నాటకరంగానికి చేస్తున్న సేవలను ప్రశంసించారు.అనంతరం సన్మాన గ్రహీత గుడివాడ లహరిని ఘనంగా సత్కరించారు.సందేశాత్మక నాటకల్లో భాగంగా కీ.శే.మునిపల్లె విద్యాధర్ రచించిన,బసవరాజు జయశంకర్ దర్శకత్వం వహించిన "కమనీయం" నాటిక సందేశాత్మకంగా కుటుంబ సమస్యలను కనులకు కట్టినట్లు ప్రదర్శించారు.సంస్థవారు కళాకారులను,అతిథులను ఘనంగా సత్కరించారు.

## రాజీవ్ గాంధీ నగర్ లో రోడ్డు కబ్జాపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు ....

గుంటూరు కార్పొరేషన్, జూన్ 15 ( ప్రభాత వార్త ) : గుంటూరు నగరంలోని రాజీవ్ గాంధీ నగర్ లో కార్పొరేషన్ కు చెందిన రోజు కబ్జాలకు గురైందని అనేక పర్యాయాలు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవటం లేదని స్థానిక ప్రజలకు పెట్టారు. గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదికలో ఇన్చార్జి అదనపు కమిషనర్ జి.సాంబశివరావుకు ఫిర్యాదు చేశారు. ప్రజల నుండి అందే అర్జీలను నిర్దేశిత గడువులోగా



పరిష్కరించాలని గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ విభాగాదిపతులకు తెలిపారు. సోమవారం నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు జీఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఖిప్రజా సమస్యల పరిష్కార వేదికఖి కార్యక్రమంలో అదనపు కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ కు అందే ఫిర్యాదుల్లో ఎక్కువగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించినవే వస్తున్నాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 29 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 6, రెవెన్యూ విభాగం 8, ప్రజారోగ్య విభాగం 1, ఉపాసెల్ విభాగం 2, అకౌంట్స్ విభాగానికి సంబందించి 3 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఈఈ సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించిన ఎస్పీ

గుంటూరు క్రైమ్,జూన్15,ప్రభాతవార్త: గుంటూరు నగరంలోని ప్రధాన రద్దీ ప్రాంతమైన బస్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ పాయింట్లను సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ నిర్వహణ,వాహనాల రాకపోకలు పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ప్రజల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.తనిఖీలలో భాగంగా ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు, కండక్టర్ల డ్రైవింగ్ లైసెన్సులు,సంబంధిత పత్రాలను పరిశీలించి,నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు.ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు.



బస్టాండ్ ఎదురుగా ఉన్న రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా ఉన్న ఆక్రమణలను,షాపుల ముందు రహదారిని ఆక్రమించి ఏర్పాటు చేసిన ఇతర అడ్డంకులను తొలగించి వాహనాలు,పాదచారుల రాకపోకలకు అనుకూలంగా మార్గాన్ని సుగమం చేయాలని సూచించారు.అనంతరం ట్రాఫిక్ రూట్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, అన్ని కెమెరాలు సమర్థవంతంగా పనిచేసేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నిరోధకత,ప్రజా భద్రతలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.బస్టాండ్ ప్రాంతం ఎల్లప్పుడూ అధిక రద్దీతో కూడుకున్న ప్రాంతమని,అందువల్ల శాంతి భద్రతల పోలీసులు,ట్రాఫిక్ పోలీసులు పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో అదనపు సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలని,అత్యవసర వాహనాలకు నిరంతరం మార్గం కల్పించాలని నగర ట్రాఫిక్ డీఎస్పీ,ఈస్ట్ వెస్ట్ ట్రాఫిక్ సీఐలకు ఎస్పీ స్పష్టమైన సూచనలు చేశారు.నగర ట్రాఫిక్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఈస్ట్ సబ్ డివిజన్ ఇంచార్జి డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ బెల్లం శ్రీనివాస్,ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్,వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్య,ఎస్బి 2 సీఐ మల్లిఖార్జునరావు,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సమీక్షా సమావేశం

గుంటూరు క్రైమ్,జూన్15,ప్రభాతవార్త: గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో రాజధాని ప్రాంతంలో వివిధ అభివృద్ధి, నిర్మాణ పనులు నిర్వహిస్తున్న సంస్థలు, కాంట్రాక్టర్ల ప్రతినిధులతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజధాని ప్రాంత అభివృద్ధి పనులు చేయుచున్న కేఎంవి ప్రాజెక్ట్స్, సపోర్ట్ జి, భీమా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎన్సిసిలిమిటెడ్,బి ఎస్ సి పి ఎల్,ఆర్ వి ఆర్,బి ఎస్ ఆర్ కంపెనీలకు, ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా కొనసాగేందుకు గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరఫున అవసరమైన అన్ని భద్రతా సహాయ సహకారాలు అందించబడతాయని తెలిపారు. పనుల నిర్వహణలో భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాలు,మెటీరియల్ నిల్వ కేంద్రాలు (స్టాక్ పాయింట్లు),ఇతర కీలక ప్రాంతాల్లో తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.ముఖ్యంగా ఫెన్సింగ్,సమర్థవంతమైన లైటింగ్,సీసీ కెమెరాల ఏర్పాటు,ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది నియామకం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.అదేవిధంగా,ఇతర రాష్ట్రాల నుండి పనుల నిమిత్తం వచ్చే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు వారి ప్రవర్తన,నేపథ్యంపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు.కార్మికులు విధులకు హాజరయ్యే సమయంలో మద్యం సేవించి రాకుండా సంబంధిత సంస్థలు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.కార్మికుల సంక్షేమం,భద్రతను దృష్టిలో ఉంచుకుని వారికి తగిన వసతి,తాగునీరు,పారిశుధ్య సదుపాయాలు,ఇతర ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ముఖ్యంగా నిర్మాణ ప్రదేశాలు,స్టాక్ పాయింట్ల వద్ద తగిన నీటి నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా అగ్ని ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో దొంగతనాలు,ఇతర నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ తరఫున పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.అదే సమయంలో సంస్థలు కూడా తమ భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేసుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రతి నెల నిర్వహించే భద్రతా సమీక్ష సమావేశాల్లో తమకు ఎదురవుతున్న సమస్యలు,అవసరాలు,సూచనలను పోలీసు శాఖ దృష్టికి తీసుకురావచ్చని,వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని ఎస్పీ హామీ ఇచ్చారు.రాజధాని ప్రాంత అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలను గుంటూరు జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా అమలు చేస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ,ఎస్‌బీ డీఎస్పీ అలహారి శ్రీనివాస్,తుళ్లూరు సీఐ కొంక శ్రీనివాసరావు,వాసు,తుళ్లూరు ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు,వివిధ సంస్థలు,కాంట్రాక్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.


**రేపల్లె పురపాలక సంఘము**

ఆర్.ఓ.సి.నెం. 423/2024/ఇ1 — ఇ-ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండరు నోటీసు

రేపల్లె పురపాలకసంఘములో MPLADS 2025-26, APUFIDC Grant ల నుండి వర్కు (1st Call) ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్లాట్‌ఫామ్ పై షార్ట్ టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండర్లు సంబంధించిన వివరములు www.apeprocurment.gov.in వెబ్‌సైట్ నందు చూడవచ్చును.

| | |
|---|---|
| ఎస్టిమేట్ విలువ | : రూ.90.00 లక్షలు |
| బిడ్ డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ ప్రారంభం తేది | : ది.15-06-2026 మ॥గం॥01.00ల నుండి |
| బిడ్ డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ ముగింపు తేది | : ది.29-06-2026 మ॥గం॥01.00ల వరకు |
| బిడ్ దాఖలు ముగింపు తేది | : ది.29-06-2026 మ॥గం॥01.30ల వరకు |
| బిడ్ ఓపెన్ చేయు తేది | : ది.29-06-2026 మ॥గం॥01.40ల నుండి |

సంప్రదించ వలసిన చిరునామా : కమీషనర్, రేపల్లె పురపాలకసంఘం, రేపల్లె, బాపట్ల జిల్లా. | కమీషనర్ - రేపల్లె పురపాలకసంఘం.

## ప్రభుత్వంపై నిందలే.. భవిష్యత్ లో జగన్ కు గుదిబండలుగా మారతాయి : ప్రత్తిపాటి


చిలకలూరిపేట, జూన్ 15, ప్రభాతవార్త: కూటమి అభివృద్ధిని, ప్రజలకు జరిగే మంచిని, వారి సంతోషాన్ని ఓర్వలేని ఏకైక రాజకీయ పార్టీ దేశంలో వైసీపీ ఒక్కటేనని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని సహించలేకే జగన్ పూటకో రకంగా ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాడని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం నరసరావు పేట లోని పోలీస్ పరేడ్ మైదా నంలో జరిగిన రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమం కూటమి విజయోత్సవ సభలో ప్రత్తిపాటి కీలకోపన్యాసం చేశారు. అంతకు ముందు స్థానిక శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు నివాసం నుంచి మైదానం వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్న ప్రత్తిపాటి, కూటమి శ్రేణులతో కలిసి ఉత్సాహంగా ముందుకు సాగారు. అనంతరం సభాస్థలికి చేరుకొని, కూటమి శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. జగన్.. వైసీపీనేతలు తప్ప, అన్నివర్గాల్లోనూ సంతోషం రాష్ట్రంలో జగన్ .. వైసీపీనేతలు తప్ప, అన్నివర్గాల ప్రజలు కూటమి పాలనలో సంతోషంగా ఉన్నారని, జగన్ ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఇక ఎప్పటికీ కోరుకోరని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ప్రశాంతమైన రాష్ట్రంలో చిచ్చు పెట్టి, రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలన్న దురుద్దేశంతోనే జగన్.. కుల, మత విద్వేషాలకు ఆజ్యం



పోస్తున్నాడన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి మరోసారి తగిన బుద్ధి చెప్పాలన్నారు. వైసీపీ తరుపున నామినేషన్ వేయడానికి అభ్యర్థులు కూడా దొరకని దుస్థితి కల్పించి, ప్రజలు తగిన విధంగా ఆ పార్టీకి బుద్ధిచెప్పాలని ప్రత్తిపాటి సభాముఖంగా పిలుపునిచ్చారు. కూటమిప్రభుత్వంలో ఇప్పటికే 21 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, 25 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ప్రభుత్వంపై నిందలే.. భవిష్యత్ లో జగన్ కు గుదిబండలు అవుతాయి.. యువత దశాబ్దాల కలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లు నిజం చేశారన్న అక్కసుతోనే జగన్ డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై వేసే నిందలే జగన్ కు భవిష్యత్ లో గుదిబండలుగా మారతాయన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, మత్స్యకారులు, ఆటోడ్రైవర్లు, నేతన్నలు, కార్మికులు, కూలీలు ఇలా అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ పాలనలో వ్యవస్థల నిర్వీర్యంతో అన్నివర్గాల ప్రజల జీవితం తలకిందులైందన్నారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రజల కష్టాన్ని దోచుకున్నా జగన్ తృప్తి చెందలేదని, రెక్కల కష్టంతో దేశానికి అన్నంపెట్టే రైతుల భూములు లాక్కోవాలని చూసినందుకే చివరకు రాజకీయంగా పతనమైపోయాడని ప్రత్తిపాటి మండిపడ్డారు. సభ ముగిశాక ప్రత్తిపాటి చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి శ్రేణులతో సమావేశమై, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. రెండేళ్లలో సాధించిన విజయాలను మూడుపార్టీల శ్రేణులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి ఇంటిలో ఎన్డీయే ప్రభుత్వ పనితీరుపై చర్చ జరగాలని, సోషల్ మీడియా ద్వారా ప్రజలను ఆకట్టుకునేలా వివిధ రూపాల్లో ప్రచారాన్ని కొనసాగించాలన్నారు. ఉద్యాన రైతులకు రాయితీ సొమ్ము.... మహిళా సంఘాలకు రుణ పంపిణీ చెక్కులు అందించిన నాయకులు సభ ముగిసిన అనంతరం ప్రభుత్వం, బ్యాంకులు 386 మహిళా సంఘాలకు మంజూరు చేసిన 105.50 కోట్ల విలువైన రుణ చెక్కులను, 2024 నుంచి 2026 వరకు ఉద్యాన రైతులకు పలు పథకాల కింద అందించిన రాయితీ మొత్తానికి చెందిన నగదు చెక్కులను ప్రత్తిపాటి జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గొట్టిపాటి రవి, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, సహచర ఎమ్మెల్యేలు, పల్నాడు కలెక్టర్ శ్రీమతి కృతికాశుక్లా, కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేశారు.

## కష్టే ఫలి అనే సూత్రాన్ని నమ్మిన ఉమర్

చిలకలూరిపేట, జూన్ 15, ప్రభాతవార్త: తరగతి గదిలో పాఠాలు నేర్వకున్నా జీవిత పాఠాలు నేర్చుకున్న వ్యక్తి ఈనాడు ఉమర్ అని పలువురు వక్తలు కొనియాడారు. ఈనాడు ఉమర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు చిలకలూరిపేట పట్టణంలోని సి ఆర్ కాలనీ పార్క్ లో వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్ననాటి నుండి కష్టపడి ఎదిగిన తీరు పలువురకు ఆదర్శప్రాయమని వక్తులు అభిప్రాయపడ్డారు.



ముందుగా క్లబ్ సభ్యులు ఈనాడు ఉమర్ మరియు వారి శ్రీమతిని శాలువాలతో సత్కరించారు. సుదీర్ఘ కాలం పాటు ఈనాడు సంస్థలో పనిచేసిన వ్యక్తిని అన్నారు. తాను పెద్దగా చదువుకోకపోయినా తన కుమారులను, కుమార్తెలను ఉన్నత చదువులు చదివించారని అన్నారు. చిన్నతనంలో స్కూల్ ఫీజు చెల్లించలేక తరగతి గదిలో అవమానాలు ఎదుర్కొన్నారని, నేడు ఎంతోమంది పేద విద్యార్థులకు చదువుకోడానికి ఆసరా కల్పిస్తున్నారని అన్నారు. ఉమర్ కుమారులు ఆర్కిటెక్ట్ జబ్బర్, యుఎస్ లో ఉంటున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ సులేమాన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులందరికీ ఉమర్ కుటుంబ సభ్యులు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్. బి. సాంబశివ రావు, సెక్రటరీ . కోటిసుబ్బారావు, ట్రెజరీ శ్రీనివాసరావు, జాఫర్ ఖాన్, రామ సుబ్బారెడ్డి, రామ సుబ్బారావు సభ్యులు లంక ఆదినారాయణ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, మరొక ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, విశ్రాంతి అధ్యాపకులు రామారావు, అడ్వకేట్ మాదాసు భాను ప్రసాద్, షేక్ సాదిక్, లక్ష్మీ రోడ్ లైన్స్ అధినేత యూసుఫ్, తీ. భాస్కర్, ఉమర్ స్నేహితులు మరియు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ప్రస్థానానికి సర్వం సిద్ధం

చిలకలూరిపేట, జూన్ 15, ప్రభాతవార్త:ఢిల్లీలో జనసేన ఎమ్మెల్సీ కొనిదెల నాగబాబుతో మండలనేని చరణ్ తేజ భేటీన్యూ ఢిల్లీ న్యూస్ : ఢిల్లీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న "సేన ప్రస్థానం" కార్యక్రమానికి జనసేన పార్టీ చిలకలూరిపేటకు చెందిన ప్రధాత యువ నాయకుడు



మండలనేని చరణ్ తేజ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ కొనిదెల నాగబాబు ని చరణ్ తేజ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, యువత పాత్రతో పాటు రాష్ట్ర రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించినట్లు తెలిసింది. ఢిల్లీలో జరుగుతున్న ఈ కీలక కార్యక్రమంలో మండలనేని చరణ్ తేజ పాల్గొనడం చిలకలూరిపేట జనసేన శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. జనసేన పార్టీ జాతీయ స్థాయిలో బలోపేతం దిశగా నిర్వహిస్తున్న సేన ప్రస్థానం కార్యక్రమానికి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరవుతున్నారు.

## నవతరం పార్టీ అధ్యక్షుడిని కలిసిన జోనల్ రైల్వే వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ అధికారిక సభ్యురాలు



చిలకలూరిపేట, జూన్ 15, ప్రభాతవార్త:. దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు సంబంధించిన జోనల్ రైల్వే వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ అధికారిక సభ్యురాలు కొంక రాధ నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యంను చిలకలూరిపేటలో మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పూర్తి అయిన సందర్భంగా జరిగిన అభివృద్ధి గురించి చర్చించారు.

## కేంద్ర ప్రభుత్వం 200 లీటర్ల డీజిల్ ఆదేశాల్ని వెనక్కి తీసుకోవాలి గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్.

చిలకలూరిపేట, జూన్ 15, ప్రభాతవార్త:పెట్రోల్ కొనుగోళ్ల విషయంలో ఆంక్షలు విధిస్తే భారతదేశరవాణా వ్యవస్థ స్తంభించిపోయే ప్రమాదం ఉందని, ట్రక్కులు, కంటైనర్లు, ట్యాంకర్లు, వ్యవసాయ ఉత్పత్తులు, నిత్యావసర వస్తువులు తరలించే



వాహనాలు రోజుకు 200 లీటర్ల కన్నా ఎక్కువ డీజిల్, వినియోగిస్తాయని, అలాంటిది 200 లీటర్లకు మించి డీజిల్ విక్రయించరాదని కేంద్రం ఆదేశాలు జారీ చేయడం సరైనది కాదని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి నేతలు కేంద్ర విధిస్తున్న ఆంక్షల పై మాట్లాడవలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కేంద్రం తీరుపై స్పందించకపోతే డీజిల్ కొరతతో ఎక్కడ లారీలు అక్కడే నిలిచిపోతాయని, దీంతో రవాణా సౌకర్యం ఆలస్యం కావడంతో నిత్యావసర ధరలు పెరిగి, ప్రజలపై భారాలు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు.

## ఎన్ఆర్టి సెంటర్‌లోని ప్రజా మరుగుదొడ్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి బాబు

చిలకలూరిపేట, జూన్ 15, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని ఎన్ఆర్టి సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రజా మరుగుదొడ్లను మున్సిపల్ కమిషనర్ గారు ఆకస్మికంగా పరిశీలించారు. మరుగుదొడ్ల పరిశుభ్రత, నీటి సౌకర్యం, నిర్వహణ విధానం మరియు ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులు,



సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు శుభ్రత చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజా మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండటం ద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

నరసరావుపేట టౌన్, జూన్ 15 ప్రభాతవార్త : : కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళాను సోమవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన



మాట్లాడుతూ విద్యార్థులలో ఉపాధి కల్పించడంతోపాటు, క్రమశిక్షణ ను పెంపొందిస్తున్నామని అన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 20 కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా, వ 194 మంది విద్యార్థులు పాల్గొని 117 మంది ఉద్యోగాలు సాధించడం జరిగింది. ముఖాముఖి పరీక్షల ద్వారా విద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు. కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకుంటే ఉన్న శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు సాధించిన పట్ల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ యోగేశ్వరరావు, ఏవో బాల కోటేశ్వరరావు, కంపెనీ హెచ్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన విజయోత్సవ ర్యాలీ

నరసరావుపేట, జూన్ 15 ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం నరసరావుపేటలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమం" ను జిల్లా కూటమి నాయకులు నిర్వహించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో గుంటూరు రోడ్డులోని





నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి వేలాదిమందితో నిర్వహించిన విజయోత్సవ భారీ ర్యాలీ అంబరాన్నంటింది. ర్యాలీ మల్లమ్మ సెంటర్, శివుని బొమ్మ సెంటర్, స్టేషన్ రోడ్డు మీదుగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వరకు సాగింది. ఇదేగా ఈ ర్యాలీలు జిల్లా నలుమూల నుంచి టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు అభిమానులు మహిళలు వేలాదిగా తరలివచ్చారు. జై కూటమి ప్రభుత్వం, జై జై కూటమి ప్రభుత్వం అంటూ నినాదాలు చేయడంతో పట్టణం మారుమోగింది. ఈ విజయోత్సవ సభకు పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే జీవీ. ఆంజనేయులు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు షేక్. జానీ సైదా, ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చి ప్రతీ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేసింది
### రెండేళ్ల విజయోత్సవ పాలన సభలో మంత్రులు,ఎమ్మెల్యేలు

నరసరావుపేట, జూన్ 15 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంపై అబద్ధాలు చెబుతూ, దుష్ప్రచారాలు చేయడమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పార్టీ నీచ రాజకీయాలు చేస్తుందని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఈ విజయోత్సవ సభలో పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో పాటు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథులుగా





హాజరయ్యారు. పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే జీవీ. ఆంజనేయులు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు షేక్. జానీ సైదా, ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలు, వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. అలాగే డీఆర్డీఏ, వెలుగు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సబ్సిడీపై ఆటోలను అందజేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను సందర్శించిన ప్రజా ప్రతినిధులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రులు,ఎమ్మెల్యే లు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి కూటమి కార్యకర్తలే ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. విద్యుత్ పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి తరిమేసిన నీచ చరిత్ర జగన్ ప్రభుత్వానిదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల కోసమే ఏడాదికి రూ.33 వేల కోట్లను వెచ్చిస్తోందని వారు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున పింఛన్ల కోసం ఖర్చు చేయడం లేదని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.8,900 కోట్లకు పైగా సహాయం చేశామన్నారు. విద్యార్థులు అందరికీ ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి కేవలం ఒక్క బిడ్డకే అమ్మ ఒడి అమలు చేసినట్లు మంత్రి గొట్టిపాటి విమర్శించారు. ఇలా ఇచ్చిన ప్రతీ హామీని వైసీపీ ప్రభుత్వం తప్పిందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి డీఎస్సీ ద్వారా 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామన్నారు. మెగా డీఎస్సీపై వైసీపీ నేతలు చేస్తున్న అవినీతి ఆరోపణలు నిరాధారమని పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. వైసీపీ పాలనలో అమరావతి రాజధాని పనులు నిలిచిపోయాయని, 70 శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్టు కూడా నిలిచిపోవడంతో రైతులకు సాగునీరు అందలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిలిచిపోవడం వల్ల 920 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ప్లాంట్ నిర్మాణం కూడా ఆగిపోయిందని తెలిపారు. రెండేళ్ల కూటమి పాలనలో ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విద్యుత్ భారం ప్రజలపై వేయలేదని, రాబోయే మూడేళ్లలో కూడా విద్యుత్ చార్జీల పెంపు ఉండదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. రాయలసీమతో పాటు పల్నాడు ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, పల్నాడులో రెండు సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రులు, ఎమ్మెల్యేలు తెలిపారు.

## సీఐ వెంకట్రావుపై కేసు నమోదు చేయాలి



నరసరావుపేట క్రైమ్, జూన్ 15 ప్రభాతవార్త : పిడుగురాళ్ల కు చెందిన ఓ ఎస్సీ నాయకుని దుషించి, ఆత్మహత్య చేసుకునేందుకు ప్రేరేపించిన పిడుగురాళ్ల సీఐ వెంకట్రావుపై తక్షణమే కేసు నమోదు చేయాలని కోరుతూ గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. అనంతరం విలేకరులతో కాసు మహేష్ మాట్లాడుతూ, గతంలో ఏదైనా తప్పు చేసినా దొంగతనం చేసిన రౌడీయిజం చేస్తే పోలీసులు అరెస్టు చేసి శిక్ష విధించేవాడు కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పోలీసులే అరాచకాలు, గుండాయి జానకి పాల్పడుతున్నారని తెలిపారు. మరి వీరిని అదుపు చేసేవారు ఎవరు అంటూ ప్రశ్నించారు. దొంగతనాలు చేయటానికి, గుండాయిజానికి చలాయించడానికి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు అధికారం కట్టబెట్టింది అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పిడుగురాళ్లలో ఓ ఎస్సీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ అయిన సూరి అనే వ్యక్తిని సంవత్సరం క్రితం పిడుగురాళ్ల సీఐ వెంకట్రావు భయపెట్టి, బెదిరించి రూ. 30 ..35 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు.

## నాదెండ్లలో వ్యక్తి అదృశ్యం

చిలకలూరిపేట, జూన్ 15, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం ఎస్సీ కాలనీకి చెందిన వలేరు రాంబాబు (38) అదృశ్యమయ్యారని ఆయన భార్య అంకమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 11న మిర్చి విక్రయించిన డబ్బులు (రూ. 30 వేలు) తీసుకురావడానికి వెళ్లిన రాంబాబు, ఆరోజు భార్యకు ఫోన్ చేసి నగదుతో తిరిగి వస్తున్నానని తెలిపారు. అయితే మూడు రోజులు దాటినా ఆయన ఇంటికి చేరుకోలేదు. భర్త ఆచూకీ తెలియకపోవడంతో ఆందోళన చెందిన అంకమ్మ పోలీసులను ఆశ్రయించగా, నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మృతుని కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 15, ప్రభాతవార్త: సత్తెనపల్లి నియోజకవర్గం, అచ్చంపేట మండలం, కోనూరు గ్రామం వద్ద ఆదివారం జరిగిన పడవ ప్రమాదంలో చిలకలూరిపేట సంజీవనగర్ కాలనీ కి చెందిన కొణతం చైతన్య (28) దుర్మరణం పాలయ్యాడు. ఈ విషయం తెలుసుకొని సంజీవనగర్ లోని వారి స్వగృహం వద్ద ఉంచిన మృతదేహాన్ని



సందర్శించి, నివాళులార్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రభుత్వం పరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు భరోసానిచ్చారు.

## ఘనంగా శ్రీశ్రీ వర్ధంతి

చిలకలూరిపేట, జూన్ 15, ప్రభాతవార్త: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ( గార్డ్స్) మరియు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ



సంయుక్త ఆధ్వర్యంలో మహా కవి శ్రీశ్రీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు. అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ విమర్శకులు డా. పీవీ సుబ్బారావు, జనవిజ్ఞన వేదిక ప్రధాన కార్యదర్శి బొంత అజయ్ బాబు పాల్గొని మాట్లాడారు. అభ్యుదయ కవిత్వానికి ఆద్యుడు శ్రీశ్రీ అని కొనియాడారు. ఊహాలోకలో విహరించే భావకవిత్వాన్ని తరిమి ప్రజలకు ఉపయోగ పడే నవ్య కవిత్వాన్ని ఆవిష్కరించిన మహాకవి శ్రీశ్రీ అన్నారు.. శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానం ఆధునిక కవిత్వంలో కలికితు రాయి అని ప్రశంసించారు.. తొలుత శ్రీశ్రీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, డా. చుక్క విన్సెంట్ పాల్ దార్ల బుజ్జిబాబు తదితరులున్నారు.

## ఓటర్ల జాబితా సవరణకు ప్రజలు సహకరించాలి

చిలకలూరిపేట, జూన్ 15, ప్రభాతవార్త: చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణప్రక్రియ వేగంగా జరుగుతోందని నియోజకవర్గ ఎన్నికల అధికారి ఈఆర్ఓ బి. లీలారాణితెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 242 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,



వాటన్నింటికీ బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్వీలు), సూపర్వైజర్లను ఇప్పటికే నియమించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. 97 మ్యాపింగ్ పూర్తి ఇప్పటివరకు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 97 ఓటర్ల మ్యాపింగ్‌ను బీఎల్ఓలు విజయవంతంగా పూర్తి చేశారని ఈఆర్ఓ వెల్లడించారు. ఈ రోజు నుండి ప్రోగ్రాంలో భాగంగా ఎన్యుమరేటర్ల ద్వారా ఓటర్లందరికీ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. మూడు సార్లు ఇంటింటికీ బీఎల్ఓలు ఓటర్ల వివరాల సేకరణ కోసం బీఎల్ఓలు ప్రతి ఇంటికీ మూడు సార్లు వస్తారని లీలారాణి తెలిపారు. మొదటిసారి ఫారాలు పంపిణీ చేయడానికి, రెండవసారి పూర్తి చేసిన ఫారాలను సేకరించడానికి వస్తారన్నారు. ఒకవేళ ఇళ్లకు తాళాలు వేసి ఉంటే, మూడవసారి కూడా వచ్చి వివరాలు సేకరిస్తారని, బీఎల్ఓలు ఇళ్లను సందర్శించకుండా ఏ ఒక్క ఓటును కూడా తొలగింపునకు ప్రతిపాదించరని ఆమె స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు ఓట్ల తొలగింపుపై వస్తున్న తప్పుడు ప్రచారాలను, పుకార్లను ఓటర్లు ఎవరూ నమ్మవద్దని ఈఆర్ఓ విజ్ఞప్తి చేశారు. అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటును కూడా తొలగించడం జరగదన్నారు. వలస వెళ్లిన వారు, మరణించిన వారు లేదా వివాహమై ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను సేకరించిన అనంతరం, ఒక నెల తర్వాత క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ స్వీకరిస్తామన్నారు. దీనిపై సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇచ్చి, ఈఆర్ఓ స్థాయిలో పూర్తి విచారణ జరిపిన తర్వాతే నిబంధనల ప్రకారం తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ద్వారా సవరణలకు అవకాశం ఓటర్ల జాబితాలో పేర్లు, తండ్రి పేరు, వయస్సు, ఇంటి నెంబర్ లేదా ఫోన్ నెంబర్లలో ఏవైనా తప్పులు ఉంటే ఎన్యుమరేషన్ ఫారాల ద్వారా బీఎల్ఓలకు సమర్పించవచ్చని తెలిపారు. వీటితో పాటు ప్రజలు స్వయంగా నిది। పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ వివరాలను ఉచితంగా సవరించుకోవచ్చని, డేటాను అప్‌డేట్ చేసుకోవచ్చని సూచించారు. ఓటర్లందరూ తమ వివరాలను సరిచూసుకుని, ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా తమ ఇంటికి వచ్చే బీఎల్ఓలకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ ఆర్ ఓ లీలారాణి కోరారు.

## రెంటపాళ్ల నుంచి టిడిపి నేతల పయనం

సత్తెనపల్లి జూన్ 15, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరుగుతున్న, కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమం, నమ్మకం కార్యక్రమం కోసం, సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామం నుండి పార్టీ శ్రేణులు బయలుదేరారు.



## అష్టాదశ శక్తి పీఠంలో మండలదీక్షగా చండియాగం

సత్తెనపల్లి ,జూన్ 15, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో మొట్టమొదటిసారిగా నరసరావుపేట రోడ్డులో శక్తీపీఠంగా వెలుగొందుతున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో 41 రోజులు వారాహి



నవరాత్రులు తో మండలదీక్షగా చండీమహాయాగం నిర్వహిస్తున్నాము ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ని ఆహ్వానించడం జరిగి నది. పట్టణప్రజలు అందరు ఈ కార్యక్రమం లో ప్రత్యక్షముగా లేక పరోక్షముగా పాల్గొని అమ్మవారి కృపకి పాత్రులు కాగలరు అని యాగనిర్వాహకులు అంపిరాయని రాజశేఖర్ శర్మ తెలిపారు



2 ఏళ్ల కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ సభ లో పాల్గొన్న మాజీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు తదితరులు
సత్తెనపల్లి జూన్ 15, ప్రభాతవార్త:

## నరసరావుపేట పేట పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో విజయోత్సవ సభ

సత్తెనపల్లి జూన్ 15, ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పడి రెండు సంవత్సరాల అయిన సందర్భంగా పల్నాడు జిల్లా నరసారావు పేట లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించేటువంటి విజయోత్సవ సభకు హాజరయ్యి రైతులకు వ్యవసాయ



పనిముట్లు యంత్రాలు అందించిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మరియు సహచర శాసనసభ్యులతో కలిసి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారంలు పంపిణీ తీరు పరిశీలన

సత్తెనపల్లి జూన్ 15, ప్రభాతవార్త: సత్తెనపల్లి ఓటర్ల నమోదు అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి, సత్తెనపల్లి గోపాల కృష్ణ సత్తెనపల్లి పట్టణము లో డోర్ టూ డోర్ వెరిఫికేషన్ లో



భాగంగా ఎన్యూమరేషన్ ఫారంలు పంపిణీ జరుగుతున్న తీరు, ఎన్యూమరేషన్ ఫారం నింపుట, తిరిగి ఎన్యూమరేషన్ ఫారం కలెక్ట్ చేయు విధము, అన్ లైన్ లో అప్లోడ్ చేయుచున్న విధానము గురించి సత్తెనపల్లి మున్సిపల్ పరిధిలోని 53 పరిధిలోని ఓటర్లు , ఇంటరాక్ట్ అయి, ఎన్యూమరేషన్ జరుగుతున్న క్రమమును పరిశీలించి యున్నారు, కార్యక్రమం లో సత్తెనపల్లి తహసిల్దార్ చక్రవర్తి సత్తెనపల్లి కమిషనర్ వి ఆనంద్ కుమార్ గారు, తీలివీ లు, తీలితి లు సచివాలయ సిబ్బంది పాల్గొనియున్నారు

## నిరుపేదలకు ఉచితంగా భోజనం

సత్తెనపల్లి జూన్ 15, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని యానాది కాలనీలో సోమవారం మధ్యాహ్నం సత్తెనపల్లి వాస్తవ్యులు కీర్తిశేషులు తాడువాయి వెంకటరత్నం ధర్మపత్ని రామ తులశమ్మ మరియు వీరి కుమారుడు సోమేశ్వరరావు పవిత్ర ఆత్మలకు సద్గతులు కలగాలని తాడువాయి జ్యోతి గారి ఆర్థిక సహాయంతో 121 మంది నిరుపేదలకు ఉచితంగా భోజనం మరియు స్వీట్ కూడ అందించటం జరిగింది. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో కూడ శ్రీమతి తాడువాయి జ్యోతి గారి ఆర్థిక సహాయంతో పలుమార్లు అన్నప్రసాద వితరణ జరిగింది అని అంతేకాకుండా ఈ రోజు కూడ వీరి ఆర్థిక సహాయంతో అన్నదానం జరిగింది. కాబట్టి తాడువాయి జ్యోతి గారికీ, వీరి కుటుంబ సభ్యులకు మరియు ఈనాటి కార్యక్రమంలో సేవలు అందించిన దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు కు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

## గోగులమూడి జడ్పీ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులకు త్రిబుల్ ఐటీ లో సీట్లు

పెదనందిపాడు జూన్ 15 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండలం గోగులమూడి జడ్పీ పాఠశాలలకు చెందిన ఏడుగురు విద్యార్థులకు త్రిబుల్ ఐటీ లో సీట్లు రావడం పట్ల ప్రధానంగా ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు తోపాటు ఆ పాఠశాల ఉపాధ్యాయుల కృషి ప్రశంస నీయమని మండల విద్యాశాఖ అధికారులు 1.2. లు చెన్నకేశవుల రమేష్ బాబు. పోపూరి జాకబ్ లు అన్నారు. త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన పి మహి ఆఫ్రిన్. కె వినీల. పి అరిషియా ఆఫ్రిన్. కే శిరీష. పి ఆదిత్య. కె మనోజ్. ఎస్ శ్రీ చరణ్ తేజ్. ఈ విద్యార్థులందరూ పట్టుదల కృషితో బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి తమ గ్రామానికి తాము చదువుకున్న పాఠశాలకు .తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులందరికీ తమ ఆశీస్సులు అందజేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు. ఉపాధ్యాయ బృందం నాగేశ్వరరావు. వెంకటేశ్వర్లు. మధుబాబు .దాసు. పార్వతి. రాధారాణి. కోమలాదేవి లతోపాటు. గ్రామ ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఉచితంగా రజక వృత్తిదారులకు గ్యాస్ ఇస్త్రీపెట్టెలపంపిణీ

పెదనందిపాడు జూన్ 15 (ప్రభాతవార్త): పెదనందిపాడురోటరీక్లబ్ఆధ్వర్యంలో వృత్తిదారులకుగ్యాస్ఇస్త్రీపెట్టెలనుస్థానికఅశోకస్కూల్ ఆవరణలోపంపిణీచేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు చిన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ.షార్ గ్రూపు,రోటరీక్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్



హైదరాబాద్, మరియు రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురంవారిసహకారంతో ఇస్త్రీపెట్టెలనుపంపిణీ చేయడం తమకెంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఉచితంగా గ్యాస్ ఇస్త్రీ పెట్టెలు అందుకున్న రజిక వృత్తి దారులు జి ప్రభాకర్ కొమ్మూరు. వి వెంకటరత్నం గార్లపాడు. పి కొండయ్య వరగాని. పి ఫాతిమా రేటూరు వారు మాట్లాడుతూ తమ వృత్తిని గౌరవిస్తూ తమకు ఉచితంగా ఇస్త్రీ పెట్టెలు అందజేసి సరైన సమయంలో తమను ఆదుకున్న రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పోపూరి నాగేశ్వరరావు, రోటరీ క్లబ్ జిల్లా సభ్యులు పోపూరి లక్ష్మీనారాయణ,కారసాల విక్టర్ పాల్,కోడూరినాగేశ్వరరావు, మాజీకార్యదర్శి. రమణయ్య,సభ్యులుషేక్ సిద్ధాసాహెబ్,ఎం.రాజప్రసాద్,నాళంపుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను పునరుద్ధరించండి

వట్టిచెరుకూరు, జూన్ 15, ప్రభాతవార్త : తనకు నిలిపివేసిన వృద్ధాప్య ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను పునరుద్ధరించండని మండలంలోని కారంపూడిపాడు గ్రామానికి చెందిన తోటకూర రామారావు సోమవారం గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్ లో అర్జీ అందించినట్లు తెలిపారు.



ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ.. కారంపూడిపాడు గ్రామానికి చెందిన నేను 60 సంవత్సరాల వయసులో వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబ సమేతంగా జీవిస్తున్నాను. ప్రస్తుతం నాపేరుతో య.2.51సెంట్లు వ్యవసాయ భూమి కలదు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రాజకీయ స్వలాభం కోసం, దురుద్దేశంతో నాకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో నా పేరుతో వాస్తవంగా ఎంత భూమి ఉందో కూడా విచారించకుండా నాకు వచ్చే పింఛన్ ను ఏప్రిల్ మాసం నుండి నిలిపివేశారు. నా పేరుతో ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి ప్రభుత్వం పింఛన్ మంజూరు చేసి పంపిస్తుంది. దీనికి సంబంధించి నా మొబైల్ నెంబర్ కు మెసేజ్లు కూడా వస్తున్నాయని చెప్పారు. అధికారులు నా అర్జీని స్వీకరించి, విచారణ జరిపి నిలుపుదల చేసిన నా పింఛన్ను పునరుద్ధరించాలని కోరారు.

## అశోక పాఠశాలలో అధిక మార్కులు సాధించిన ఆషాకు ఘన సత్కారం

పెదనందిపాడు జూన్ 15 (ప్రభాతవార్త) గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దటమే తమ లక్ష్యం అని పెదనందిపాడు అశోక హై స్కూల్ కరస్పాండెంట్ పోపూరి లక్ష్మీనారాయణ అన్నారు. అశోక హై స్కూల్ లో పదవ తరగతి



పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన షేక్ ఆషాను ఆ విద్యార్థి తల్లిదండ్రులను రావి పాడు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న లక్ష్మీనారాయణ సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రావిపాడు ప్రముఖులు చుండూరి సుబ్బారావు. జాలాది రాజేశ్వరరావు. బండి వెంకటేశ్వర్లు. పోపూరి నాగేశ్వరమ్మ. పలువురు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దొడ్లేరు లో ఘనంగా.. ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం.


క్రోసూరు( జూన్ 15 ప్రభాతవార్త ): 100 రోజులు 100 గ్రామాలు ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమాన్ని 99వ రోజు క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో క్రోసూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మొగల్ జాను ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి వారి సమస్యలను ఎమ్మెల్యే



భాష్యం ప్రవీణ్ అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నామని అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా ప్రతి సమస్యను పరిష్కరించడమే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు కంచేటి సాయి బాబు, వేగుంట రాణి, ఏపూరి నాగేశ్వరరావు, మన్నెం శ్రీనివాసరావు, దూళ్ళ సాంబశివరావు, ఎంపీటీసి సైదా, చెత్తు బుజ్జే, దాచేపల్లి చందు, వాసు, వెంకట్రావు, కె. నరసింహారావు మరియు జనసేన పార్టీ నాయకులు యర్రంశెట్టి రామకృష్ణ, కడియం శివ నాగేశ్వరరావు, క్రోసూరు బిజెపి నాయకులు డి.శ్రీనివాసరావు, కంటు సాయి, వేణు మరియు క్రోసూరు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి పారుదలకు అడ్డంకుల తొలగింపు

తెనాలి మున్సిపాలిటీ జూన్15(ప్రభాతవార్త): మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సోమవారం పట్టణంలోని 14వ వార్డు చినరావూరు, పోతురాజు కాలనీలో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. కాలనీలో ఉన్న చోక్ పాయింట్లు మరియు మురుగు నీటిపారుదలకు



అడ్డంకులను గుర్తించి వాటిని తొలగింప చేశారు. చోక్ పాయింట్లను శానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు సంబంధిత సచివాలయ సిబ్బంది వెంటనే తొలగించాలని, డ్రైనేజీ కాలువలను పూర్తిగా నివారించడం మరియు మురుగునీరు పారుదల సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వార్డులో పారిశుధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కమిషనర్ వెంట ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ సాగరయ్య, శానిటరీ మేస్త్రి నక్కా శివయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లపై ఆక్రమణలు తొలగింపు చేసిన మున్సిపల్ కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ జూన్15(ప్రభాతవార్త): రోడ్డు మార్జిన్ లపై, కాలువలపై ఆక్రమణలను తొలగింప చేయకుండా ఎటువంటి రాజీ పడేది లేదని, మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. సోమవారం పట్టణం లోని చినరావూరు, డొంకరోడ్, పోతురాజు కాలనీ తదితర ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తో కలిసి అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కాలువలపై, రోడ్ మార్జిన్ లలో ఉన్న ఆక్రమణలను గుర్తించి వాటి ద్వారా తొలగింపజేశారు. కాలువలపై ఆక్రమణలు జరగకుండా చూడాలని టౌన్ ప్లానింగ్ సిబ్బంది నీ ఆదేశించారు. రోడ్లపై కాలువల పై ఆక్రమణలు చేసిన వారికి అపరాధరుసుము విధించారు. కాలువలపై ఆక్రమణలు చేయవద్దని, ఆక్రమణల వల్ల కాలువలు శుభ్రం చేయడానికి వీలు లేకుండా పోతుందని అందువల్ల మురుగునీటిపారుదలకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. కాలువలలో చెత్త ఇతర వ్యర్థాలు వేయకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కాలువల పైన రోడ్డు మార్జిన్ లో ఆక్రమణలు చేస్తే అపరాధ రుసుము విధించడంతోపాటు, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణకు, పట్టణాభివృద్ధికి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని చెత్తను కాలువలలో రోడ్లపైన వేయకుండా పురపాలక సంఘం వాహనాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏఈ షాబ, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ సాగరయ్య, ప్లానింగ్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత కోసమే జనసేన ఆవిర్భావం

## సేన ప్రస్థానంపై ఢిల్లీ లో "నాదెండ్ల" ఉద్వేగ ప్రసంగం

తెనాలి జూన్15(ప్రభాతవార్త): పదవుల కోసం కాదు, పేట్రియాటిజంతో ఢిల్లీ కి వచ్చామని,జనసేన రాజకీయవ్యవహారాల కమిటీ చైర్మన్,మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సోమవారం దేశ రాజధాని ఢిల్లీ లో నిర్వహించిన"సేన ప్రస్థానంజాతీయ సమైక్యత కోసం"కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,జాతీయ సమైక్యత,దేశభక్తి భావనలను యువతలోపెంపొందించడమే లక్ష్యంగా జనసేన పార్టీ ఢిల్లీలో"సేన ప్రస్థానం - జాతీయ సమైక్యత కోసం" కార్యక్రమాన్ని నిర్వహించిందని



జనసేన మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్, నేషన్ ఫస్ట్, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం, జనసేన 12 ఏళ్ల ప్రస్థానం, రాజకీయాల్లో జెన్‌జెడ్ పాత్ర వంటి కీలక అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాదు, ప్రతి పౌరుడిలో దేశభక్తి, బాధ్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన"సేన ప్రస్థానం జాతీయ సమైక్యత కోసం" కార్యక్రమం ద్వారా దేశభక్తి, జాతీయ సమైక్యత సందేశాన్ని దేశవ్యాప్తంగా తీసుకెళ్లే దిశగా జనసేన పార్టీ ముందడుగు వేసింది.ముఖ్యంగా యువతలో దేశభక్తి, పౌర బాధ్యతల పెంపు,"నేషన్ ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడిఉండుట, వికసిత్ భారత్ లక్ష్య సాధనపై చర్చ, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంపై కార్యాచరణ అలాగే రాజకీయాలకు అతీతంగా జాతీయ సమైక్యతకు ప్రాధాన్యం ఇవ్వటం, కుల, మత, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా సమగ్ర అభివృద్ధి,

పదవులు, రాజకీయ లాభాల కోసం కాదని,ప్రతి పౌరుడిలో దేశం పట్ల బాధ్యత, నిబద్ధత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని,జాతీయ సమైక్యతే బలమైన భారత నిర్మాణానికి పునాది అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జనసేన శాసనసభ్యులు,ఎంపీ లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్ లు,సీనియర్ నాయకులు, వీరమహిళలు,పాల్గొన్నారు.

## టెన్త్ లో ప్రతిభావంతులకు ఆర్కె మెమోరియల్ ఫండ్ నగదు బహుమతులు:

తెనాలి జూన్15(ప్రభాతవార్త): ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు "ఆర్.కె. మెమోరియల్ ఫండ్" ఆధ్వర్యంలో, సోమవారం నగదు పురస్కారాలు అందజేశారు.విశ్రాంత ఉపాధ్యాయులు, ఖిఉపాధ్యాయ రత్నఖి అవార్డు గ్రహీత యండ్రపాటి చింపయ్య తన కుమార్తె రాధాకుమారి జ్ఞాపకార్థం ఈ మెమోరియల్ ఫండ్‌ను స్థాపించారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా మున్సిపల్ పాఠశాలల్లో పదో తరగతిలో అత్యధిక




మార్కులు సాధించిన విద్యార్థినీలకు నగదు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ఐటిఐ కాలేజ్ విశ్రాంత ప్రిన్సిపాల్ జెట్టి సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వరరావు, హిందూ కాలేజ్ గుంటూరు విశ్రాంత ప్రిన్సిపాల్ ఆకుల రామారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో 590 మార్కులతో ప్రథమ ర్యాంక్ సాధించిన షేక్ సాదిక రుషియాకు ప్రత్యేక బహుమతి అందించారు. మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, కె.యస్.ఆర్. హైస్కూల్, చెంచురామ నాయుడు హైస్కూల్‌లలో ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రూ. 1500 చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు. అదనంగా మరో మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని 505 మార్కులు సాధించినందుకు రూ. 1116 నగదు బహుమతిని అందుకుంది.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని భారతి, యం.ఇ.ఓ2 జయంత్ బాబు, నిజాంపట్నం జూనియర్ లెక్చరర్ విష్ణు మొలకల శివన్నారాయణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

## మున్సిపల్ గ్రీవెన్స్ కి 4అర్జీలు

తెనాలి మున్సిపాలిటీ జూన్15(ప్రభాతవార్త): ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(గ్రీవెన్స్) ద్వారా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.స్వీకరించిన అర్జీలను సంబంధిత



విభాగాధిపతులకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా పంపించారు.ప్రధానంగా చెంచుపేట అమరావతి ఫ్లాట్స్ 32వ వార్డు మసీదు రోడ్డులో 5 గృహాలకు మురుగు పోయే సదపాయము లేదు గత 15 సంవత్సరముల నుండి ఇబ్బంది పడుతున్నామని చేసిన వినతి, అలాగే నాజరుపేట కన్నెగంటి వీధి 9వ వార్డులో మా ఇళ్ళ నుండి మురుగు నీరు దక్షిణము నుండి ఉత్తరమున గల ఖాళీ స్థలములోనికి తాత్కాలికముగా పోవుటకు ఏర్పాటు చేసియున్నారని చేసిన వినతి,36వ వార్డు నందు మాకు షాపు కలదు మరియు సుమారు 50 కుటుంబాలు నివసిస్తున్నాయి. రోడ్డు మరియు డ్రైన్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నామని చేసిన వినతి, అదేవిధంగా శ్రీమతి షేక్ ముబీన బేగం డ్రైనేజీ లేక ఇబ్బంది పడుతున్నారు. మాకు కొత్త డ్రైయిన్ నిర్మాణము చేయవలసినదిగా చేసిన వినతి. వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరిస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు.

## ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్:

తెనాలి మున్సిపాలిటీ జూన్15(ప్రభాతవార్త): నేటి నుంచి ప్రారంభం కాబడిన సర్ (ఎస్ఐఆర్) కార్యక్రమములో భాగముగా మునిసిపల్ కమిషనర్ జె. రామ అప్పలనాయుడు నందులపేట ప్రాంతము పరిధిలోని పోలింగ్ బూత్ నం.134 నందు క్షేత్ర స్థాయిలో పర్యటించి బూత్ లెవల్ అధికారులకు ఎస్ఐఆర్ కార్యక్రమముపై తగు



సూచనలు జారీచేసియున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ విల్సన్ జయకర్ మరియు అసిస్టెంట్ కమిషనర్ జె. రామారావు పాల్గొనియున్నారు.ఎస్ఐఆర్, పురోగతి పై సిబ్బందితో సమీక్షించారు. మ్యాపింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

మంగళగిరి, జూన్ 15, ప్రభాతవార్త: మంగళగిరి శివాలయం వద్ద గల శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం మెట్ల మార్గం దగ్గర శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు తో పాటు ప్రముఖ వ్యాపారవేత్త ఉపేంద్ర వర్మ అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు సేవ చేశారు.ఈ సందర్భంగా



ప్రముఖ వ్యాపారవేత అంగ ఉపేంద్ర వర్మ, ట్రస్ట్ చైర్మన్ అందేటి సాంబశివరావు మాట్లాడుతూ మంగళగిరి పానకాల స్వామి ఆలయ మెట్ల మార్గంలో సాగే ఈ అన్నదాన కార్యక్రమం పరమశివులు ఆశీస్సులతో భక్తుల సహకారంతో ఎలాంటి విరామం లేకుండా కొనసాగుతూనే ఉందని అన్నారు. ప్రతి అమావాస్య రోజున కుమారు 4000 మందికి అన్న ప్రసాదం అందజేస్తున్న ఈ సేవ కార్యక్రమం నిరంతరంగా కొనసాగించేందుకు ట్రస్ట్ సభ్యులు భక్తులు దాతలు ఎంతో ఉత్సాహంగా ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గత నాలుగు సంవత్సరాలు గా ఎటువంటి విరామం లేకుండా ప్రతి నెల అమావాస్య సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం వెనుక 40 మంది దాతల సహకారం ఉందని, వారి ఉదారత వల్లే భక్తులకు ఆహారం అందించే అవకాశం లభిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల కోటేశ్వరరావు, పందేటి శ్రీనివాసరావు, రాచకొండ వెంకటేశ్వరరావు, ముద్రబోయిన శ్రీనివాసరావు, రెడ్డి వీర రాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ, దుంపల స్వాములు, కటారి విష్ణుమూర్తి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు ఎక్కువ చేసుకోండి..అధిక రుణాలు పొందండి

కొల్లిపర,జూన్ 15 ప్రభాతవార్త: బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను నిర్ణీత వ్యవధిలో చెల్లించాలని డిఆర్‌డిఏ ఏపిఎం రమాదేవి అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో పొదుపు సంఘాల సభ్యులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి..రికార్డులు పరిశీలించి..రుణాలపై తగిన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా రమాదేవి



మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు పొదుపు ఎక్కువగా చేసుకుంటే అధికంగా రుణాలు పొందే అవకాశం ఉందన్నారు.బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు.పుస్తక నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు.నెల..నెలా డ్వాక్రా మహిళలు సమావేశం ఏర్పాటు చేసుకోవటం మంచిదన్నారు.సమావేశంలో సీసీలు బుజ్జిబాబు,విజయకుమార్, ప్రమీలాదేవి,టి.మధు,ఎమ్ ఎస్ ఏ సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించండి-డిప్యూటి ఎంపీడీవో దానయ్య



కొల్లిపర,జూన్ 15 ప్రభాతవార్త: సచివాలయ సిబ్బంది మెరుగైన సేవలు అందించి..ప్రజల మన్ననలు పొందాలని డిప్యూటి ఎంపీడీవో దానయ్య అన్నారు.సోమవారం మండల పరిధిలోని తూములూరు,దావులూరు గ్రామాల సచివాలయాలను ఆకస్మింగా తనిఖీ చేసి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ..ప్రతి దరఖాస్తును స్వీకరించి పరిశీలించాలన్నారు. సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు

# లైంగిక వేధింపులు నియంత్రణపై అవగాహన సదస్సు

తాడేపల్లి, జూన్ 15 ,ప్రభాతవార్త,కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించడం, సురక్షితమైన, గౌరవ ప్రదమైన పని వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా "ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ ఎట్ వర్క్‌ప్లేస్ (పోష్) చట్టం2013" పై అవగాహన సదస్సును సోమవారం నాడు స్థానిక కెఎల్ యూనివర్శిటీలోని జాస్మిన్ హాలులో కెఎల్ ఉమెన్ డెవలెప్ మెంట్ సెల్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ కు చెందిన వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బొల్లినేని కీర్తి ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులు, మహిళా సిబ్బంది, విద్యార్థులు మరియు వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు.



ఈ సందర్భంగా డాక్టర్ బొల్లినేని కీర్తి మాట్లాడుతూ, మహిళలపై కార్యాలయాల్లో జరిగే లైంగిక వేధింపులను అరికట్టేందుకు భారత ప్రభుత్వం 2013లో పోష్ చట్టాన్ని అమలు చేసిందని తెలిపారు. 10 మందికి పైగా ఉద్యోగులు ఉన్న ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయడం తప్పనిసరి అని వివరించారు. లైంగిక వేధింపులు కేవలం శారీరక ప్రవర్తనకే పరిమితం కాదని, అసభ్యకర వ్యాఖ్యలు, అనుచిత సందేశాలు, అవాంఛిత ప్రవర్తన, బెదిరింపులు వంటి చర్యలు కూడా ఈ చట్ట పరిధిలోకి వస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సంస్థ యాజమాన్యాలు ఉద్యోగులకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను బలోపేతం చేయాలని నిపుణులు సూచించారు. సురక్షితమైన కార్యాలయ వాతావరణం ఉద్యోగుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు సంస్థ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు తమ సందేహాలను నిపుణులను అడిగి నివృత్తి చేసుకున్నారు. కార్యాలయాల్లో పరస్పర గౌరవం, సమానత్వం, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించుకోవాలని సదస్సు ద్వారా వక్తులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, డాక్టర్ కె. రాజశేఖర్ రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విధ్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్. ఎస్. ప్రసాద్, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్, అసోసియేట్ డీన్, ఉమెన్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె. రూత్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల వద్ద సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీకి యత్నం..

### దొంగలపై రైల్వే పోలీసుల కాల్పులు!


బాపట్ల,జూన్15,ప్రభాతవార్త,ప్రతినిధి: తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు నుంచి కాకినాడ వెళ్తున్న సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలులో దొంగలు బీభత్సం సృష్టించారు. బాపట్ల అప్పి కట్ల రైల్వే స్టేషన్ల మధ్య నల్లమడ వాగు సమీపంలో అదివారం అర్ధరాత్రి ఈ ఘోర ఉదంతం చోటుచేసుకుంది. రైలులోని ఎస్ 3 (ఎస్3) బోగీలో నిద్రిస్తున్న ప్రయాణికులను లక్ష ్యంగా చేసుకుని దొంగలు దోపిడీకి తెగబడ్డారు.



ప్రయాణికుల మెడలోని బంగారు ఆభరణాలను అపహరించేందుకు దొంగలు ప్రయత్నించగా, అప్రమత్తమైన బాధితులు ఒక్కసారిగా కేకలు వేశారు. దీంతో తోటి ప్రయాణికులు కూడా మేల్కొనడంతో, భయపడిన దొంగలు అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలో రైలులో భద్రతగా ఉన్న రైల్వే పోలీసులు తక్షణమే స్పందించి దొంగలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పారిపోతున్న దుండగులపై పోలీసులు తొమ్మిది రౌండ్ల గాల్లోకి కాల్పులు జరిపారు. పోలీసుల కాల్పులతో దొంగలు చీకట్లోకి పారిపోయినట్లు తెలుస్తోంది. ప్రయాణికులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ముఠా దోపిడీ యత్నం విఫలమైంది. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దొంగల కోసం అప్పికట్ల,భర్తిపూడి గ్రామాల పరిసర ప్రాంతాల పొలాలల్లోగాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ సంఘటనలో సుమారు ఆరుగురు సభ్యులతో కూడిన బిహార్‌కు చెందిన ముఠా పాల్గొన్నట్లు పోలీసులు బావిస్తున్నారు.సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ తమ సిబ్బందితో కలిసి సంఘటన ప్రాంతానికి చేరుకుని గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.రైల్వే పోలీసులు,స్థానిక పోలీసులు సంయుక్తంగా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

బాపట్ల,జూన్15,ప్రభాతవార్త,ప్రతినిధి: పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచి, డ్రాప్ అవుట్స్ అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. విద్యారంగంపై అనుబంధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో హైబ్రిడ్ మోడలో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన రోజు నుంచి పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెరగాలన్నారు.జిల్లాలో 1,123 ప్రభుత్వ పాఠశాలలో ఉండగా, అందులో 1,27,539 పంది విద్యార్థులు ఉన్నారన్నారు. కేవలం 69 వేల 567 మంది




విద్యార్థులు మాత్రమే పాఠశాలలకు హాజరు కావడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థులంతా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రాప్ అవుట్స్ నివారించాలన్నారు. డ్రాప్ అవుట్స్ పై స్వర్ణ గ్రామ సచివాలయాల మహిళా పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక పంపాలన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో నూరు శాతం హాజరు ఉండాలన్నారు. పభుత్వ పాఠశాలల్లో 4,493 మంది ఉపాధ్యాయులు ఉండగా 4,376 ఉపాధ్యాయులే హాజరుకావడం ఏమిటని నిలదీశారు. ఉపాధ్యాయుల హాజరు నూరు శాతం ఉండాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే విద్యార్థుల హాజరు నూరు శాతానికి చేరాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమాలు విధిగా నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు యోగాంధ్ర కార్యక్రమానికి వేదికగా ఉండాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రజలకు అందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. సచివాలయాల సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు.

## చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలు పరిష్కరిస్తాం

బాపట్ల, జూన్15, ప్రభాతవార్త, ప్రతినిధి: చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ అర్జీదారులకు భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 55 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు



సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఎస్పీ వారితో ముఖాముఖీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి అర్జీలను చట్ట పరిధిలో వేగవంతంగా విచారించి, నిర్దిత గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చెయ్యాలని ఆదేశించారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అష్టావధానం అత్యంత క్లిష్టమైన అద్భుతమైన ప్రక్రియ

### -ఆహుతులను విశేషంగా అలరించిన అష్టావధానం

### -అవధాని బైరపనేని పోతురాజు చౌదరి


పొన్నూరు, జూన్ 15,ప్రభాతవార్త: అష్టావధానం అంటే తెలుగు సాహిత్యంలో ప్రాచీనమైన, అత్యంత క్లిష్టమైన, అద్భుతమైన ఏకాగ్రతా ప్రదర్శన(సాహితీ విన్యాసం). అష్ట అంటే ఎనిమిది, అవధానం అంటే ఏకాగ్రత. ఎనిమిది మంది పృచ్ఛకులు(ప్రశ్నించేవారు) అడిగే వివిధ ప్రశ్నలకు, పద్యపూరణలకు ఏకకాలంలో స్పందించే ప్రక్రియే అష్టావధానం అని హైదరాబాదుకు చెందిన అవధాని, విద్వన్మణి,




శతకరచయిత, ఆంధ్రోపాధ్యాయులు బైరపనేని పోతురాజు చౌదరి అన్నారు. ప్రతిమాసం వాణీదరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బ్రాహ్మణ బజారులోని శ్రీ గాయత్రీ మందిరం-శంకరమఠంలో బైరపనేని పోతురాజు చౌదరి అవధానిచే అష్టావధాన కార్యక్రమం జరిగింది. అవధానం ఆద్యంతం సభికులను, భాషాభిమానులను కట్టిపడేసింది. అవధాని స్పీడుకు నిషిద్ధాక్షరి పాతూరి సుబ్రహ్మణ్య కవి ఎక్కడిక్కడ బ్రేకులు వేస్తూ ఉక్కిరిబిక్కిరి చేయాలనుకున్నప్పటికీ అవధాని ఎక్కడా తొణకకుండా నిషిద్ధాక్షరిపై అక్షరపోరాటం చేశారు. అవధాని ముందుకెళ్తుంటే నిషిద్ధాక్షరి ఎక్కడికక్కడ ముందరి కాళ్ళకు బంధం వేసినట్లు సభను రంజింపచేశారు. నాగలింగం హరిహరపంత్ ఇచ్చిన సమస్యలను అవధాని తనదైన బాణీలో అవలీలగా పద్యాలను కూర్చారు. దత్తపది ఆవంచ శారదా వరప్రసాద్ పద్యము, గద్యము, హృద్యము, మద్యముపై పద్యం చెప్పమనడంతో అవధాని ఆ పదాలతో పద్యాన్ని అవలీలగా మలిచారు. కొలను మంగనాథరావు ఇచ్చిన వర్ణను అవధాని సభికుల హర్షధ్వానాల మధ్య ఆవిష్కరించారు. ఆశువుగా వ్యవహరించిన బయ్యా ఉదయభాస్కర్ నేటి విద్యావిధానంపై పద్యాన్ని చెప్పమనడంతో అందుకు అవధాని సులువుగా పద్యాన్ని అల్లి సభికుల హర్షాతిరేకాలు అందుకున్నారు. న్యస్తాక్షరిగా వ్యవహరించిన పరాశరం శేషకుమారి నాలుగు పాదాలలో తమకు ఇష్టమైన అక్షరాలు రావాలని కోరారు. అందుకు అవధాని అవలీలగా పద్యాన్ని తయారు చేసి వివరించారు. రాయప్రోలు జగదీశ చంద్ర శర్మ ఛందోభాషణంకు అవధాని తనదైన బాణీలో భాషణం చేశారు. అవధాని మనస్సు మరలించేందుకు అప్రస్తుత ప్రసంగం నిర్వహించిన రామరాజు కేశవరావు మధ్య మధ్యలో అడ్డు తగులుతున్నప్పటికీ అవధాని ఎక్కడా చెక్కు చెదరకుండా సమాధానాలు చెప్తూ సభలో నవ్వులు పువ్వులు పూయించారు. చివరలో ప్రాశ్నికులు అడిగిన అన్ని పద్యాలను ధారణ చేసి సభికుల హర్షాతిరేకాలను సొంతం చేసుకొన్నారు. అనంతరం అవధానిని, ప్రాశ్నికులను బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షులు పివిఎస్ఎస్వి ప్రసాద్, అధ్యక్షుడు గణపవరపు రామశాస్త్రి, కార్యదర్శి ఏఆర్కెఎస్టీ సాయి, కోశాధికారి దేశిరాజు బాలగంగాధరతిలక్, ఎం.కృష్ణకిషోర్, తోట ఆదినారాయణ,వేదాల భరణీకుమార్, తదితరులు ఘనంగా సత్కరించారు.

## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి


పొన్నూరు, జూన్ 15,ప్రభాతవార్త: ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి దూపం రాజు ఆదేశించారు. పట్టణంలోని వివిధ పాఠశాలలను సోమవారం ఆయన సందర్శించి విద్యార్థుల చేరికలను పరిశీలించారు. హాజరును పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఇతర సామాగ్రి



గురించి అడిగి తెలుసుకొన్నారు. పిల్లల హాజరుకు తగ్గట్లుగా విద్యా సామాగ్రి అందిందా..?లేదా..? అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. పాఠశాల పరిసరాలు ఏ విధంగా ఉన్నాయి, పాఠశాలలో విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించి అక్కడి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థులకు సంబంధించిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధను, కల్పిస్తున్న వసతులను ప్రచార, ప్రసాదర మాధ్యమాల ద్వారా తెలియజేయాలని కోరారు.

## 32 కి.మీ రహదారి అభివృద్ధికి ఆర్డీవోకు వినతి

రేపల్లె, జూన్ 15, ప్రభాతవార్త:216 కోస్తా జాతీయ రహదారికి అనుసంధానంగా పెనుమూడి,రుద్రవరం,అక్కిలేరు,సజ్జావారిపాలెం మీదుగా నిజాంపట్నం హార్బర్ వరకు 32 కి.మీ దూరం రహదారిని అప్గ్రేడ్ చేయాలని పట్టణ ఆదర్శవేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్బాబు సోమవారం



రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు.మచిలీపట్నం పోర్టు,నిజాంపట్నం హార్బర్ మధ్య మత్స్య,ఆక్వా,వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు,దిగుమతులకు తీరప్రాంతంలో కనెక్టివిటీ పెరిగేందుకు రహదారి మార్గం దోహదపడుతుందని కిషోర్బాబు తెలిపారు.ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శవేదిక అధ్యక్షుడు బి.వెంకట మోహనరావు,నల్లూరు సాయికృష్ణమాచార్యులు,గుంటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్యు ఎంబిఏ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్15, ప్రభాతవార్త: ఏఎన్యు పరిధిలో ఎంబిఏ కోర్సుకు ఫిబ్రవరిలో నిర్వహించిన మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ ఎ.వెంకటేశ్వర్లు సోమవారం విడుదల చేశారు. 691మంది పరీక్షలు రాయగా వారిలో 575మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎంఏ రూరల్ డెవలప్మెంట్ కోర్సు 1వ సెమిస్టర్లో ఇద్దరికి ఇద్దరూ ఉత్తీర్ణత సాధించారు. రీవాల్యుయేషన్కు ఒక్కో పేపర్కు రూ.1860, పర్సనల్ వెరిఫికేషన్కు రూ.2190లను ఈనెల 23వ తేదీలోగా చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సిఇ సూచించారు.

## పులివెందుల పులి అని చివరికి కాక్రోచ్ : ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల, జూన్ 15 ప్రభాతవార్త: సైకో సైన్యాధ్యక్షుడు జగన్రెడ్డి పులివెందుల పులి అని గొప్పలు చాటి, చివరికి కాక్రోచ్ అయ్యాడని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం నరసరావుపేట పోలీసు పెరేడ్ గ్రౌండ్లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో ఏర్పాటు చేసిన విజయోత్సవ భారీ





బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పల్నాడు జిల్లా ఇన్ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, సహచర ఎమ్మెల్యేలతో కలిసి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు ప్రభుత్వ అనుబంధ స్టాల్స్ను పరిశీలించారు. అనంతరం వేదికపై ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని కొనియాడారు. సూపర్సిక్స్ పథకాల అమలుతో అన్ని వర్గాల వారికి గతంలో ఎన్నడూలేని విధంగా మేలు జరిగిందన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్రెడ్డిని ప్రజలు జీవితంలో నమ్మరన్నారు. యువతను గంజాయి మత్తులో ముంచి, వారి భవిష్యత్తును అంధకారంలో నెట్టిన దుర్మార్గుడే నిరసనలు చేయడం విడ్డూరమన్నారు. అన్ని వర్గాల వారిని దారుణంగా వంచించి, వెన్నుపోటు పొడిచి శ్రీరంగనీతులు చెప్పడం జగన్రెడ్డికే చెల్లుతుందని విమర్శించారు. చెత్తపన్ను వేసి ప్రజలను జలగల్లా పీల్చిన నీచుడు జగన్రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్మార్గ పాలనతో హింసించిన వైసీపీని రాష్ట్రం నుంచి తరమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కర్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పెద్దకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, తదితర కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగర్ సీహెచ్సీలో రక్తదాన శిబిరం

విజయపురిసౌత్, జూన్ 15 ప్రభాతవార్త: ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించకుని స్థానిక సీహెచ్సీలో సోమవారం సీర్పీఎఫ్ కేంద్ర బలగాల పోలీసుల నేతృత్వంలో జిల్లా సమన్వయ అధికారి ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ మహేష్, డా॥ దత్తశ్రీ అధ్యక్షతన రక్తదాన శిబిరం




నిర్వహించారు. ఈ సందర్భంగా 234 బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఆఫీసర్ కమాండెంట్ జయచంద్ర నాయుడు, సీఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ సురేష్ పైక్ రాయి, ఏఎస్సై సిద్దేశ్వర, హెడ్ కానిస్టేబుల్ అప్పన్న, కానిస్టేబుల్ ప్రజేష్, నిస్సార్ అహ్మద్ పలువురు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జయచంద్రనాయుడు మాట్లాడుతూ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్న వారికి రక్తదానం చేయడం ఒక ప్రాణాన్ని నిలుపుతుందన్నారు. రక్తదానం చేయడం మనందరి బాధ్యత అన్నారు. అనంతరం సూపరింటెండెంట్ మహేష్, డా॥ దత్తశ్రీ మాట్లాడుతూ సీఆర్పీఎఫ్ పోలీసులు ఎంతో బాధ్యతాయుతంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిరంజన్రెడ్డి, సిబ్బంది సుధాకర్, ఆరోగ్యమిత్ర ప్రసాదరావు, ల్యాబ్ టెక్నీషియన్ రాంబాబు, నాయక్, పలువురు పాల్గొన్నారు.

## సాగర్ కుడి కాలువకు నీటి నిలిపివేత

విజయపురిసౌత్, జూన్ 15 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ కుడి కాలువకు అధికారులు సోమవారం నీటిని నిలిపివేశారు. తాగునీటి అవసరాల నిమిత్తం గత నెల 25 నుంచి సాగర్ కుడి కాలువకు 10 టీఎంసీల నీటిని విడుదల చేశారు. నీటి విడుదల వాటా పూర్తి కావడంతో అధికారులు కుడి కాలువ గేట్లను మూసివేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 517.00 అడుగులుగా ఉంది. ఇది 143.8610 టీఎంసీలకు సమానంగా ఉంది. కుడి, ఎడమ కాలువలకు, సాగర్ ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి నీటిని పూర్తిగా నిలిపివేశారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుకు 450 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



## పనికి వద్దు.. బడే ముద్దు




పిడుగురాళ్ల, జూన్ 15 ప్రభాతవార్త : పట్టణంలోని లెనిన్ నగర్ కార్ప్స్ స్కూల్లో పనికి వద్దు - బడే ముద్దు కార్యక్రమం సోమవారం నిర్వహిం చారు. పిల్లలను చదివించాలి - పనికి పంపించకూడదు అనే అంశంతో ప్లకార్డులు చేతబూని ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లత, ఉపాధ్యాయులు దయామణి, కీర్తన, షేక్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టి రోడ్డున పడేసే కాసు ట్రాప్లో పడొద్దు

### గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, జూన్ 15 ప్రభాతవార్త : రెచ్చగొట్టి రోడ్డున పడవేసే మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్రెడ్డి ట్రాప్లో పడవద్దని వైసీపీ శ్రేణులకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హితవు చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హత్యా రాజకీయాలను, అరాచకాలను విస్మరించి, విద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తున్న మహేష్రెడ్డి వ్యాఖ్యలపై ఆయన ధ్వజమెత్తారు. ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని మాట తప్పిన నీకు విశ్వసనీయత ఎక్కడ ఉందంటూ ప్రశ్నించారు. తాము కక్ష సాధింపు చర్యలు చేయాలనుకుంటే వైసీపీ వారు గ్రామాల్లో తిరిగే వారే అని ప్రశ్నించారు. వివక్ష లేకుండా పేద



వైసీపీ కుటుంబాలకు సైతం పార్టీలను చూడకుండా సీఎం రిలీఫండ్ అందిస్తున్నామని, ప్రతీకార రాజకీయాలు లేకుండా పాలన సాగిస్తున్నామని, రెచ్చగొట్టి రోడ్డున పడవేసే కాసు ట్రాపులో పడి ఇబ్బంది పడకుండా వైసీపీ శ్రేణులు వాస్తవాలు గమనించాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ అరాచకాలకు భిన్నంగా ప్రతీకారాలు లేని ఆదర్శ పాలనతో కూటమి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు.

## గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్



గురజాల, జూన్ 15 ప్రభాతవార్త : పట్టణంలోని మసీదు సెంటర్లో గల షేక్ హసన్ గృహంలో ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. గృహంలోని రూ.50 వేల నగదు, సుమారు రూ.50 వేల విలువైన సామాగ్రి కాలిపోయాయి. సుమారు రూ.లక్ష ఆస్థినష్టం సంబవించింది.

## దళితుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం: వాగోలు బాబూరావు

రేపల్లె, జూన్ 15, ప్రభాతవార్త:దళితుల న్యాయమైన హక్కుల సాధన కోసం దళిత హక్కుల పోరాట సమితి నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని బాపట్ల జిల్లా అధ్యక్షుడు వాగోలు బాబూరావు చెప్పారు.సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ




భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు దళిత హక్కుల పోరాట సమితి పనిచేస్తున్నదని తెలిపారు.రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనారిటీ వర్గాలపై కొందరు దాడులు చేయడం విచారకరమన్నారు.సామాజిక వివక్షకు పాల్పడటం ఆందోళనకరమన్నారు.ఇటువంటి సంఘటనలను ప్రభుత్వం నియంత్రించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.దళిత కుటుంబాలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.భూమిలేని దళిత కుటుంబాలకు భూములు పంపిణీ చేయాలని దళితవాడల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని ఆయన డిమాండ్ చేశారు.సిపిఐ బాపట్ల జిల్లా నేత కన్నెగంటి రమేష్బాబు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు అమలు చేస్తున్న రెండు ఫొటోల విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు.కూలీలకు మరో మూడు నెలలపాటు అదనపు పనిదినాలను కల్పించాలని ఆయన కోరారు.కార్మికులు పనిచేసే ప్రాంతాలలో మెడిసిన్ కిట్లు,మంచినీరు,టెంట్లు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యోగాసనాలతో ఆరోగ్య ప్రమాణాల పరిరక్షణ సాధ్యం:బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్కుమార్

### -21న సూర్యలంకలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం

రేపల్లె, జూన్ 15, ప్రభాతవార్త:ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగా చేయడం ద్వారా ఆరోగ్య ప్రమాణాలను పరిరక్షించుకోవచ్చని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్కుమార్ స్పష్టం చేశారు.సోమవారం రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని అమృతలూరు మండలంలోని శ్రీ బాలత్రిపుర



సుందరి సమేత అమృతేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.కలెక్టర్ వినోద్కుమార్ యోగాసనాలు వేసి స్ఫూర్తిగా నిలిచారు.ఈ సందర్భంగా వినోద్కుమార్ ప్రసంగిస్తూ భారతదేశంలో యోగాకు ప్రత్యేక గుర్తింపు ఉన్నందునే సర్వరోగ నివారిణిగా యోగా





ప్రాధాన్యతను సంతరించుకుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఈ నెల 21వ తేదీ వరకు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవకాశమేర్పడుతుందని ఆయన తెలిపారు.ప్రతి రోజూ యోగాసనాలు వేయాలని సూచించారు.బాపట్ల జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు.ప్రధానంగా ప్రశాంతతకు నెలవైన దేవాలయాలు,ప్రార్ధనా స్థలాల్లో యోగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.యోగాతో మానసికోల్లాసం లభిస్తుందని చెప్పారు.భారతదేశంలో యోగా విద్యకు వందల సంవత్సరాల చరిత్ర ఉందని కలెక్టర్ వినోద్కుమార్ వివరించారు.బాపట్ల జిల్లా స్థాయిలో ఈ నెల 21వ తేదీ పర్యాటక ప్రాంతమైన సూర్యలంకలో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.యోగాంధ్ర కార్య క్రమాల వరకే యోగాను పరిమితం చేయకుండా నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ యోగా కార్యక్రమాలపై ఆయుష్ శాఖ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన అనుభవంతో యోగాసనాలను నేర్పిస్తున్నారని చెప్పారు.ఆయుష్శాఖలో నైపుణ్యం కలిగిన ఉద్యోగులు ఉన్నారని ఆ శాఖలో తాను విధులను నిర్వర్తించిన రోజులను కలెక్టర్ వినోద్కుమార్ గుర్తుచేశారు.మందులతో తగ్గని ఎన్నో వ్యాధులు యోగాతో నివారణవుతున్నాయని స్పష్టం చేశారు.యోగా,ప్రాణాయామం సాధనతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

**అమృతేశ్వర స్వామికి పూజలు..**

యోగాంధ్ర కార్యక్రమం అనంతరం శ్రీ అమృతేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించిన కలెక్టర్కు వేద పండితులు ఘన స్వాగతం పలికారు.కలెక్టర్ వినోద్కుమార్ పేరిట గోత్రనామాలతో అర్చకులు పూజలు చేశారు.భక్తి శ్రద్ధలతో అమృతేశ్వర స్వామికి కలెక్టర్ వినోద్కుమార్ పూజలు చేశారు.దేవాలయ చరిత్రను తెలుసుకున్న కలెక్టర్ దేవాలయ నిర్వహణ వ్యవహారాలపై దేవాదాయ శాఖ అధికారి నుండి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.దేవాలయానికి ధ్వజస్థంభం అవసరమని అర్చకులు కోరగా స్పందించిన కలెక్టర్ వినోద్కుమార్ వెంటనే దేవాదాయ శాఖ అధికారికి ఆదేశాలు జారీచేశారు.ఈ కార్య క్రమంలో బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి,వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రభాకర్,దేవాదాయ శాఖ సహాయ సంచాలకులు నాగయ్య, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డాక్టర్ డి.చంద్రశేఖర్,రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణి బి.శ్రీదేవి,అమృతలూరు మండల తహాశీల్దార్ నెహ్రూబాబు,ప్రభుత్వ శాఖల అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.
ఈ వార్తకు ఫొటో ఉంది.

## ఐవిఆర్ఎస్పై ప్రజలకు అవగాహన కల్పించాలి

నిజాంపట్నం, జూన్ 15, ప్రభాతవార్త: ఐవిఆర్ఎస్ సిస్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఓ నాగలక్ష్మి కోరారు. సోమవారం మండల పరిషత్కార్యాలయంలో ఆమె పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐవిఆర్ఎస్ అనేది కస్టమర్ కేర్, హెల్ప్లైన్ నెంబర్లకు కాల్ చేసినపుడు ఎదురయ్యే ఆటోమేటెడ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం అని చెప్పారు. ఫోన్ కీ



పాడ్ ద్వారా నంబర్ నొక్కటం, మాట్లాడటంద్వారా మీ సమస్యకు తగిన విభాగాన్ని ఎంచుకోచ్చన్నారు. మనుష్యులతో మాట్లాడే అవసరంలేకుండానే మెషీన్ద్వారా మీ సమాచారం తెలుసుకోవటానికి , సరైన అధికారికి కాల్ మళ్ళించటానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అందించే వివిధ సేవల్లో అవసరాన్ని బట్టి కస్టమర్ సేవలకు, ప్రభుత్వ సేవల ఫీడ్బ్యాక్ కోసం విస్తృతంగా ఉపయోగిస్తారన్నారు. దేవాలయాల, చర్చిల, మసీద్లలో ఉన్న మైక్లద్వారా, టాంటాంద్వారా ప్రజలకు అవగాహనకల్పించాలన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి



నిజాంపట్నం, జూన్ 15, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ నాగార్జున, డాక్టర్ కిషోర్లు అన్నారు. సోమవారం మండలంలోని కూచినపూడి పిహెచ్సిలో పల్స్ పోలియో పై సిబ్బందికి అవగాహన కల్పించారు. జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్కు 14 అర్జీలు

రేపల్లె, జూన్ 15, ప్రభాతవార్త:పట్టణంలోని రేపల్లె రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి 14 అర్జీలు అందినట్లు ఆర్డీవో బి.శ్రీదేవి తెలిపారు.విద్యుత్ లైన్లను పునరుద్ధరించాలని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని,భూములను సర్వే చేసి ఆన్లైన్లో నమోదు చేయించాలని,భట్టి ప్రోలు మండలంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రైవేటు భూములలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రహదారి నిర్మాణాలను తొలగించాలని,సచివాలయ నిర్మాణ పనులకు తీసుకున్న భూములకు



నష్టపరిహారం చెల్లించాలని,భూములు లేని ప్రాంతంలో లింక్ అయిన ఆధార్ నెంబరును తొలగించాలని,రహదారి ఆక్రమణలను తొలగించాలని,కౌలుదారు ఘర్షణలను నివారించాలని,దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని,రహదారి నిర్మాణాలను చేపట్టాలని,మున్సిపల్ ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని,ప్రైవేటు పాఠశాలలో రైట్ టు ఎడ్యుకేషన్ యాక్టును అమలు చేయాలని,బుద్ధలంక డొంక ఆక్రమణలను తొలగించాలని అర్జీలు అందినట్లు ఆమె వివరించారు.రేపల్లె మున్సిపాలిటీ,భట్టి ప్రోలు,నిజాంపట్నం,వేమూరు,రేపల్లె,నగరం మండలాలకు చెందిన ప్రజలు అర్జీలు దాఖలు చేసినందున పరిశీలించి పరిష్కరిస్తామని ఆర్డీవో బి.శ్రీదేవి తెలిపారు.

16-6Pg5_16-6Pg5.qxd 15/Jun/26 11:44 PM Page 1



# ఎల్‌నినో ప్రభావం మరింత అధికమే




## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్
## దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరం
### నిరంతర సంస్కరణలు అవసరమని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 15:** భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టం చేశారు. సోమవారం 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026'లో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ "మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ, మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి" అని అన్నారు. కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు.

భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. "పురోగతి దానంతట అదే వస్తుందని భావించకూడదు. వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి, ఆవిష్కరణలు, సంస్కరణలు తప్పనిసరి" అని ఆమె పేర్కొన్నారు.

అనేక రంగాలు బలంగా రాణిస్తున్నప్పటికీ, ముఖ్యంగా సంక్లిష్టమైన, మధ్యంతర ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన కొన్ని రంగాలకు విధాన పరమైన మద్దతు ఇంకా అవసరమని ఆమె అంగీకరించారు. దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లను నిర్మాణాత్మక సంస్కరణలు, మెరుగైన అమలు లేదా కొత్త విధానాల ద్వారా ఎలా పరిష్కరించవచ్చో విధానకర్తలు నిరంతరం పరిశీలించాలని నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు.

**ఎల్ నినోపై హెచ్చరిక:**
ఈ యేడాది ఎల్ నినో ప్రభావంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కీలక హెచ్చరిక చేశారు. దీని కారణంగా రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం అందుకు సిద్ధమవుతోందని తెలిపారు. "కొన్ని ప్రాంతాలు పొడిగా ఉండొచ్చు, మరికొన్ని చోట్ల అధిక వర్షాలు కురవొచ్చు. ఇది యేడాది పొడవునా ఆందోళన కలిగించే అంశం. అయితే, ఈసారి ఎల్ నినో కారణంగా బలహీనమైన రుతుపవనాలకు మేం సిద్ధమవుతున్నాం" అని నిర్మల వివరించారు. కోవిడ్19 మహమ్మారి అనంతర ప్రభావాలు ఇంకా ప్రణాళికలను ప్రభావితం చేస్తున్నప్పటికీ, పెద్ద అంతరాయాలు ఏవీ ఊహించడం లేదని ఆమె తెలిపారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విధానా లను మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.



# ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడిన రష్యా
### దాడిలో 9 మంది మృతి, పురాతన చర్చి దగ్ధం

**కీవ్, జూన్ 15:** ఉక్రెయిన్‌పై రష్యా మళ్లీ విరుచుకుపడింది. తాజా దాడిలో 9 మంది మృతి చెందారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ఉన్న 11 శతాబ్దం నాటి దార్మిషియన్ క్యాథడ్రల్‌పై కూడా దాడి జరిగింది. ఆ దాడి వల్ల చర్చిలో మంటలు చెలరేగాయి. కీవ్‌లో మొత్తం నలుగురు మృతి చెందారు. ఖార్కీవ్‌లో మంటల్ని ఆర్పబోయిన అయిదుగురు రెస్క్యూ కార్మికులుకూడా మృతి చెందినట్లు తెలిసింది. దేశ ప్రజలు, వారసత్వంపై రష్యా క్రూరమైన దాడి చేసిందని ఉక్రెయిన్ ప్రధాని యులియా సిరిడెంకో ఆరోపించారు. కీవ్‌లోని పురాతన చర్చిపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. మరోవైపు రష్యాపై జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ దాడి వల్ల మాస్కో సమీపంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఒకరు గాయపడ్డారు. రష్యా జరిపిన డ్రోన్, మిస్సైళ్ల దాడి వల్ల భవనాలు, కార్లకు నిప్పు అంటుకున్నది. సుమారు 14 వేల మందికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సోమవారం మొత్తం ఎయిర్ రెయిడ్ వార్నింగ్ జోన్‌లోనే ఉక్రెయిన్ ఉన్నది. ఉక్రెయిన్‌కు చెందిన మూడు ప్రధాన నగరాల్లో ఉన్న మిలిటరీ పరిశ్రమ కేంద్రాలపై రష్యా లాంగ్ రేంజ్ దాడులకు పాల్పడింది. ఆ నగరాల్లో ఉన్న ఎయిర్‌ఫీల్డ్‌లను కూడా టార్గెట్ చేసినట్లు రక్షణ శాఖ తెలిపింది. ఆకాశం, నేల, సముద్రం నుంచి డ్రోన్లు, మిస్సైళ్లను ప్రయోగించినట్లు రష్యాచెప్పింది. అన్ని లక్ష్యాలను అనుకున్నట్లే పేల్చి వేశామని రష్యా పేర్కొన్నది. మొత్తం 16 పారిశ్రామిక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు రష్యా సైన్యంతెలిపింది. డ్రోన్ వార్‌హెడ్స్‌ను ఉత్పత్తి చేస్తున్న ప్రాజెక్టునుకూడా పేల్చేశారు. అక్కడ ఫ్లమింగో క్రూయిజ్ క్షిపణులు తయారు అవుతున్నాయి. కీవ్‌లో ఉన్న ఓ పోస్టల్ టర్మినల్‌పై కూడా దాడి చేశారు. మిలిటరీ లాజిస్టిక్స్, డ్రోన్ల సరఫరా, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్‌ను తరలిస్తున్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నారు. కీవ్‌లోని సినిమా స్టూడియోను కూడా పేల్చేశారు. అక్కడ కమికేజ్ డ్రోన్లను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. రష్యాకు చెందిన 70 క్షిపణులు, 600కుపైగా డ్రోన్లను డిటెక్ట్ చేసినట్లు ఉక్రెయిన్ మిలిటరీ పేర్కొన్నది. చర్చిపై తాము దాడి చేయలేదని రష్యా చెప్పింది. బహుశా పేట్రియాట్ మిస్సైల్ పేలి ఉంటుందని చెప్పింది.

## కర్ణాటకలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలు

**బెంగళూరు, జూన్ 15:** కర్ణాటకలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలకు తెరలేపాయి. క్రాస్ ఓటింగ్ నుంచి ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ తమ ఎమ్మెల్యేలను రిసార్ట్‌కు తరలిస్తోంది. జూన్ 18న కర్ణాటకలోని యేడు శాసన మండలి (ఎమ్మెల్సీ) స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. కాంగ్రెస్ తరఫున ఐదుగురు అభ్యర్థులు బికె హరిప్రసాద్, తిప్పనప్ప కామక్నూర్, పివి మోహన్, శివన్న బిఎస్, వినయ్‌కార్తీక్ ప్రకాష్‌ను బరిలోకి దించింది. జెడిఎస్ తరఫున గోవిందరాజు పోటీ చేస్తుండగా, బిజెపి నుంచి లింగరాజ్ పాటిల్, రఘు ఆర్‌ను ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలోకి దింపింది. దీంతో ఏడు స్థానాలకుగాను ఎనిమిది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాగా, కర్ణాటక అసెంబ్లీలో ప్రస్తుతం 222 మంది సభ్యులు ఉన్నారు. రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్సీగా విజయం సాధించడానికి ప్రతి అభ్యర్థికి 28 ఓట్లు అవసరం. ప్రస్తుత సభ్యుల సంఖ్యా బలం ప్రకారం, కాంగ్రెస్ పార్టీ నాలుగు, బిజెపి రెండు స్థానాలు కైవసం చేసుకునే అవకాశమున్నది. అయితే ఏడవ స్థానం కోసం కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ కార్తిక్ ప్రకాష్, జెడి(ఎస్) అభ్యర్థి గోవిందరాజు మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నది. దీంతో క్రాస్ ఓటింగ్ కీలక అంశంగా మారనున్నది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేలను రిసార్ట్‌కుతరలించింది. జూన్18న పోలింగ్ జరిగే వరకు బెంగళూరుకు 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న వండర్లా అమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రాంగణంలోని టెర్రియా రిసార్ట్‌లో ఎమ్మెల్యేలను ఉంచనున్నారు. జూన్ 18న వారిని నేరుగా అసెంబ్లీకి తరలించి ఓటు వేయించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# మోడీ పర్యటనపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఆసక్తికర పోస్ట్



**పారిస్, జూన్ 15:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫ్రాన్స్ పర్యటనకు సంబంధించి ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఆసక్తికర పోస్టు చేశారు. భారత్-ఫ్రాన్స్ సంబంధాలకు బాలీవుడ్ టచ్ ఇస్తూ, ప్రధాని మోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఆయన షేర్ చేసిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ చిత్రం 'ధురంధర్'లోని ప్రముఖ 'ఆరీ ఆరీ' పాటను బ్యాక్‌గ్రౌండ్‌లో ప్లే చేస్తూ మోడీ పర్యటనలోని ముఖ్య ఘట్టాలను ఆ వీడియోలో పొందుపరిచారు.

సుమారు 30 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోను 'ఎక్స్', ఇన్‌స్టాగ్రామ్‌లో మెక్రాన్ పోస్టు చేశారు. మోడీ, మెక్రాన్ పరస్పరం కరచాలనం చేసుకోవడం, ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడం నుంచి వీడియో ప్రారంభమవుతుంది. అనంతరం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో మోడీ పాల్గొన్న కార్యక్రమాలు, ఇరు దేశాల మధ్య సాంకేతికత, ఆవిష్కరణలు, వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించిన దృశ్యాలు కనిపిస్తాయి. భారతీయ పాప్ కల్చర్‌ను మెక్రాన్ తన సోషల్ మీడియా పోస్టుల్లో ఉపయోగించడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా భారత్ పర్యటన ముగిసిన తర్వాత 'ధురంధర్'కు సంబంధించిన సంగీతంతో కూడిన వీడియోను ఆయన షేర్ చేశారు. దీంతో భారతీయ నెటిజన్ల నుంచి మంచి స్పందన లభించింది.

# పాక్‌లో కూలిన శిక్షణ విమానం ఇద్దరు పైలట్లు మృతి

**ఇస్లామాబాద్, జూన్ 15 :** పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన శిక్షణ విమానం కూలింది. ఖైబర్ ఫక్తున్‌క్వా ప్రావిన్స్‌లోని మర్దాన్‌లో జరిగిన ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు మృతి చెందారు. రోటీన్ ట్రైనింగ్ మిషన్‌లో భాగంగా జరిగిన ఫ్లయింగ్ సెషన్ విషాదానికి దారితీసింది. మృతులను పాక్ వైమానిక దళానికి చెందిన ఫ్లయిట్ లెఫ్టినెంట్ మొమహ్మద్ ఖాసిమ్ అబ్దుల్లా, పాక్ నేవీకి చెందిన లెఫ్టినెంట్ తాహ అబ్బాస్‌గా గుర్తించారు. ఈ ప్రమాదం పట్ల దర్యాప్తునకు ఆదేశించినట్లు వైమానిక దళం పేర్కొన్నది. పైలట్‌ల మృతి పట్ల ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్‌మునీర్‌తోపాటు వివిధ దళాలకు చెందిన చీఫ్‌లు సంతాపం ప్రకటించారు. పైలట్ల మృతి పట్ల దేశాధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా నివాళి అర్పించారు.

# కెనడాలో కొత్త ఇమ్మిగ్రేషన్ రూల్స్




**లండన్, జూన్ 15:** కెనడాలో చదువుకుని అక్కడే శాశ్వత నివాసం పొందాలని భావించే వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థులకు మానిటోబా ప్రావిన్స్ ఊహించని షాకిచ్చింది. చదువు పూర్తయ్యాక నేరుగా పర్మినెంట్ రెసిడెన్సీ పొందేందుకు ఉపయోగపడుతున్న కీలక ఇమ్మిగ్రేషన్ మార్గాన్ని రద్దు చేసింది. ఈ నిర్ణయం భారతీయ విద్యార్థులపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కెనడా ప్రభుత్వం విదేశీ విద్యార్థులు, తాత్కాలిక వలసదారుల విషయంలో నిబంధనలు కఠినతరం చేస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

మానిటోబా ప్రావిన్షియల్ నామినీ ప్రోగ్రామ్ కింద అమల్లో ఉన్న 'కెరీర్ ఎంప్లాయ్‌మెంట్ పాత్‌వే' ను వెంటనే అమల్లోకి వచ్చేలా రద్దు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు మానిటోబాలో కనీసం యేడాదిపాటు చదివి, అర్హత కలిగిన ఉద్యోగం సంపాదిస్తే పీఆర్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. ముఖ్యంగా డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు ఈ మార్గాన్ని ఎక్కువగా వినియోగించుకునేవారు. ఇప్పుడు ఆ అవకాశం లేకపోవడంతో విద్యార్థులు ఇతర ఇమ్మిగ్రేషన్ మార్గాలను ఆశ్రయించాల్సి ఉంటుంది. ఇకపై చదువు మాత్రమే సరిపోదని, స్థానిక ఉద్యోగ అనుభవానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని మానిటోబా స్పష్టంచేసింది.

ప్రస్తుతం అమల్లో ఉన్న 'స్కిల్డ్ వర్కర్ ఇన్ మానిటోబా' ప్రోగ్రామ్ కింద కనీసం ఆరు నెలలు ఒకే యజమాని వద్ద పూర్తి స్థాయి ఉద్యోగం చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనుంది. అంటే విద్యార్హతలకంటే ఉద్యోగ అనుభవం, స్థానిక కార్మిక మార్కెట్‌తో అనుసంధానం కీలకంగా మారనున్నాయి. భారతీయ విద్యార్థులపై ఈ నిర్ణయం ప్రత్యేకంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. మానిటోబాలో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. తక్కువ జీవన వ్యయం, మంచి విద్యాసంస్థలు, సులభమైన పీఆర్ అవకాశాల కారణంగా చాలా మంది ఈ ప్రావిన్స్‌ను ఎంచుకుంటున్నారు. అయితే తాజా నిర్ణయంతో కెనడాలో స్థిరపడాలనుకునే విద్యార్థులు ఇకపై చదువుతోపాటు ఉద్యోగ అనుభవం సంపాదించడంపైనా దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.



## విడాకుల కేసు విచారణకు సిఎం విజయ్ హాజరు

**చెన్నై, జూన్ 15:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆయన భార్య సంగీత స్వర్ణలింగం విడాకులు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం చెంగల్పట్టు మహిళా కోర్టులో విచారణ జరిగింది. కేసు విచారణ నిమిత్తం సిఎం విజయ్ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. భార్య సంగీత కూడా న్యాయస్థానానికి హాజరైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 10:30 గంటలకు ఇరుపక్షాల వాదనలువిన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఆగస్టు 7వ తేదీకి వాయిదా వేసింది. వాస్తవానికి ఈ కేసు విచారణ ఏప్రిల్ 20నే జరగాల్సి ఉండగా.. వారిద్దరూ హాజరుకాకపోవడంతో జూన్ 15న తప్పనిసరిగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీచేసింది. విజయ్‌కి మరోనటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపిస్తూ సంగీత ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ విడాకుల పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# భార్యను గొలుసులతో బంధించిన భర్త
### తప్పించుకుని 6 కిలోమీటర్లు పరుగు
### పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు, భర్త అరెస్టు
### బాధితురాలు ఆస్పత్రికి తరలింపు




**భోపాల్, జూన్ 15:** సభ్య సమాజం తలదించుకునే ఘటన మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరగడం పరిపాటి. అయితే, రాజ్‌గఢ్ జిల్లాలోని ఒదుండగుడు ఏపని చేయకుండా నిత్యం మద్యం సేవించి భార్యను హింసిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే జూన్ 10న తన్వర్ మద్యంసేవించి ఇంటికొచ్చి భార్య మంగిబాయిపై చిందులేశాడు. కర్ర తీసుకుని చితకబాదాడు. అంతటితో ఆగకుండా భార్య మెడకు గొలుసులు వేసి ఇంట్లో బంధించాడు. ఆపై ఓ ఇనుపచువ్వను తీసుకుని పొయ్యిలో కాల్చి ఆమెకు వాతలు పెట్టాడు. ఆ హింసను భరిస్తూనే ఉంది. ఇంతలో భర్త బయటకు వెళ్లాడు. ఇదే అదనుగా మంగిబాయి భావించి సమీపంలో పడి ఉన్న రాయితో స్తంభానికి కట్టేసిన గొలుసును అతి కష్టం మీద పగులకొట్టింది. మెడలో ఉన్న సంకెళ్లతో ఇంటి నుంచి బయటపడింది. రాత్రి వేళ సుమారు ఆరు కిలోమీటర్ల దూరం నడిచి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నది. మెడలో గొలుసులతో బంధించిన ఆమెను చూసి పోలీసులు షాక్ అయ్యారు. ఆ మహిళ ఏడుస్తూ జరిగిన విషయం చెప్పింది. దీంతో పోలీసులు ఆమె గొలుసులను తొలగించి చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ గ్రామానికి పోలీసులను పంపి మంగిబాయి భర్తను అరెస్ట్ చేశారు.

## బీహార్ మంత్రికి సుప్రీం నోటీసులు

**పాట్నా, జూన్ 15:** బీహార్ యువమంత్రిగా గుర్తింపు పొందిన దీపక్ ప్రకాష్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్‌ఎల్‌ఎమ్) పార్టీ అధినేత ఉపేంద్ర కుష్వాహా తనయుడు దీపక్ ప్రకాష్ బీహార్ ఎన్‌డియే ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా కొనసాగుతున్నారు. ఆయనకు శాసన సభ, మండలిలో ఎలాంటి సభ్యత్వం లేకుండానే ఆరు నెలలకుపైగా మంత్రి పదవిలో కొనసాగుతున్నారు. ఈనేపథ్యంలో ఆయన పదవిలో కొనసాగడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. దీపక్ ప్రకాష్ అసెంబ్లీ లేదా శాసన మండలిలో ఎలాంటి సభ్యత్వం లేదు. అటు ఎమ్మెల్యే, ఇటు ఎమ్మెల్సీ.. రెండూ కాదు. రాజ్యాంగం ప్రకారం చట్టసభల్లో ఏ సభ్యత్వం లేకుండా రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టడం కుదరదు.

# ఇజ్రాయెల్‌తో ఒప్పందంపై నిరసన
### స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ విద్యార్థుల వాకౌట్



**వాషింగ్టన్, జూన్ 15:** స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఆల్ఫబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ తాజాగా విద్యార్థుల నిరసనను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ నెల 14న స్నాతకోత్సవానికి హాజరైన సుందర్ పిచాయ్ ప్రసంగిస్తుండగా స్టూడెంట్స్ అక్కడి నుంచి లేచి వెళ్లిపోయారు. ఇజ్రాయెల్‌తో గూగుల్ కుదుర్చుకున్న ఒప్పందానికి నిరసనగా విద్యార్థులు వాకౌట్ చేసినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇజ్రాయెల్ ప్రభుత్వం, మిలిటరీతో గూగుల్, అమెజాన్ సంస్థ ప్రాజెక్టు నింబస్ పేరిట ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం, ఇజ్రాయెల్ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, మిలిటరీ డిజిటల్ వసతులను గూగుల్, అమెజాన్‌లు నిర్వహించే స్థానిక క్లౌడ్ నెట్‌వర్క్‌కు బదలీ చేయనున్నారు. అయితే, గాజాలో మిలిటరీ ఆపరేషన్స్‌కోసం ఇజ్రాయెల్ ఎఐ టూల్స్‌ను వాడుతోందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో స్టాన్‌ఫోర్డ్ వర్సిటీలో సుమారు 100 మంది విద్యార్థులు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రసంగం సందర్భంగా వాకౌట్ చేశారు. పాలస్తీనాకు స్వేచ్ఛ కల్పించాలని నినాదాలు చేస్తూ వెళ్లిపోయారు. సుందర్ పిచాయ్ తన ప్రసంగంలో ఎఐ ప్రస్తావన తేకపోయినా విద్యార్థుల నిరసనలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎఐతో ఉపాధి అవకాశాలు తగ్గుతాయని అమెరికన్ వర్సిటీల్లో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా అనేక యూనివర్సిటీల్లో టెక్ సంస్థల అధిపతులు, సిఇఒలు విద్యార్థుల నిరసనను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే, విద్యార్థులు ఆశావహ దృక్పథంతో ఉండాలని సుందర్ పిచాయ్ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ కార్య క్రమంలో సూచించారు. 'రోజూ వార్తలను చూస్తే పరిస్థితులు అనుకూలంగా లేవని, మునుపెన్నడూ లేని సవాళ్లు ఎదురవుతున్నాయని మనకు అనిపించవచ్చు. నాకు ఇలా అనిపించినప్పుడల్లా ప్రతి తరం ఏదో ఒక కొత్త సమస్యను ఎదుర్కొందన్న విషయాన్ని గుర్తు చేసుకుంటాను. మన చుట్టూ ప్రపంచం ఎలా ఉందనే అంశం మన చేతుల్లో ఉండకపోవచ్చు. కానీ పరిస్థితులను మనం ఎలా చూస్తున్నామనే దాన్ని బట్టి ప్రయోజనాలు కలుగుతాయి' అని సుందర్ పిచాయ్ విద్యార్థులకు సూచించారు.

# సంక్షిప్త వార్తలు

## 21న కోల్‌కతాలో ప్రధాని మోడీ యోగా



**న్యూఢిల్లీ, జూన్ 15:** అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల సందర్భంగా ఈ నెల 21న కోల్‌కతాలోని చారిత్రాత్మక రెడ్ రోడ్‌లో జరుగనున్న వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరు కానున్నారు. కోల్‌కతాలో నిర్వహించే వేడుకలకు ప్రధాని మోడీ నాయకత్వం వహిస్తారని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ యేడాది యోగా దినోత్సవం కోసం 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' అనే థీమ్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విదేశాల్లోని 210 భారతీయ మిషన్ల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 2500 ప్రాంతాలలో యోగా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

## కాక్రోచ్ పార్టీ ఫౌండర్‌పై దాడి

**జైపూర్, జూన్ 15:** రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో సోమవారం కాక్రోచ్ జనతా పార్టీ ఫౌండర్ అభిజీత్ దీప్కేపై కొందరు యువకులు దాడికి పాల్పడ్డారు. నీట్, సిబిఎస్ఇ పేపర్ లీకేజీలు, పరీక్షల అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వెంటనే రాజీనామా చేయాలని అమరవీరుల స్మారకం వద్ద ఆయన శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా ఈ ఘటన జరిగింది. అభిజీత్‌ను ఒకరు చెంపదెబ్బ కొట్టడంతో ఆగ్రహించిన స్థానికులు ఆ దుండగులను పట్టుకుని అక్కడికక్కడే చితకబాదారు. ఈ ఘటనతో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, దీనిపై వీడియోలు వైరల్‌గా మారాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వీర జవాన్‌కు రూ.48 లక్షలు ఆర్థిక సాయం



**చెన్నై, జూన్ 15:** ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో అసాధారణ శౌర్యం ప్రదర్శించిన లాన్స్ నాయక్ ఎ.మీనాక్షి సుందరం కీర్తి చక్ర పురస్కారం అందుకున్నారు. వీర జవాన్ విశిష్ట సేవలకు గుర్తింపుగా తమిళనాడు ప్రభుత్వం ఆయనను ఘనంగా సత్కరించింది. ఇందులో భాగంగా సిఎం విజయ్ ఆయనకు రూ.48 లక్షల నగదు అందజేశారు. స్వయంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా మీనాక్షి సుందరం ఈ చెక్కును అందుకున్నారు. దేశం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన

## నీట్ పోర్టల్‌ను హ్యాక్ చేసిన కిలాడీ అరెస్ట్

**పాట్నా, జూన్ 15:** బీహార్‌కు చెందిన 19యేళ్ల యువకుడు అడ్డదారిలో డబ్బు సంపాదించాలని నీట్ పోర్టల్‌లోకి చొరబడ్డాడు. పరీక్ష రాసిన అభ్యర్థుల పాస్‌వర్డ్‌లు, పిన్‌లను చాకచక్యంగా దొంగిలించి, వారి బ్యాంకు ఖాతా వివరాలను మార్చేశాడు. ఇలా సుమారు 150 మంది అభ్యర్థులకు రావాల్సిన రీఫండ్ సొమ్మును తన సొంత ఖాతాలోకి మళ్లించుకున్నాడు. అభ్యర్థుల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన అహ్మదాబాద్ పోలీసులు నిందితుడి అక్రమాలను బయటపెట్టారు. ఐపి అడ్రస్ ఆధారంగా నిందితుడు ఎక్కడ ఉన్నాడో పసిగట్టి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఇందిరా గాంధీ ఉంటే బిజెపిని నిషేధించేవారు: అశోక్ గెహ్లాట్

**జైపూర్, జూన్ 15:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఈరోజు బతికి ఉంటే బిజెపి వంటి పార్టీని నిషేధించేవారని కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు చాలా ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. తన 50యేళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి వాతావరణాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. మతపరమైన విద్వేషాలను అధికారంలో ఉన్నవారే ఉద్దేశపూర్వకంగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల్లో ఒక్క ముస్లిం అభ్యర్థికీ టికెట్ ఇచ్చినా దేశానికి వేరే సందేశం వెళ్లేదన్నారు. అశోక్ గెహ్లాట్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం లేపాయి.

16-6Pg6exHMNWJQE_16-6Pg6exHMNWJQE.qxd 15/Jun/26 11:01 PM Page 1



# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి: కేంద్రమంత్రి మురుగన్



**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, దేశంలో ప్రధాని మోదీ మరింత సంక్షేమపాలన అందించేలా శక్తిని ఇవ్వాలని శ్రీవారిని వేడుకున్నట్లు కేంద్ర సమాచారశాఖ సహాయమంత్రి ఎల్.మురుగన్ తెలిపారు. సోమవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రితో బాటు బిజెపి నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి, గుండాల గోపీనాథ్‌రెడ్డి, తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్, తమిళనాడు ఇన్‌ఛార్జ్ అరవింద్ మేనన్, చెన్నై దక్షి ణ బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ ఉన్నారు. ఈ సందర్భంగా తిరుమ లలో కేంద్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్‌కు బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆలయం వెలుపల ముంత్రిని గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, శ్రీవారి చిత్రపటం అందజేశారు. శ్రీవారి ఆశీస్సులతో మంత్రి ఎల్. మురుగన్ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.

## 26 నుంచి దేవదేవునికి జ్యేష్టాభిషేకం



**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని శ్రీవారి ఆలయంలో ఈనెల నుండి 28వ తేదీ వరకు సాలకట్ల జ్యేష్టాభిషేకం జరుగనుంది. ప్రతి సంవత్సరం జ్యేష్టమాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేట్లుగా మూడు రోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్టాభిషేకం నిర్వహి స్తారు. సంపంగి ప్రదక్షి ణంలోని కల్యాణ మండపంలో నిర్వహించే ఈ క్రతువును అభిద్యేయక అభిషేకం అని కూడా అంటారు. తరతరాలుగా అభిషేకాలతో అత్యంత ప్రాచీనములైన స్వామివారి ఉత్సవమూర్తులు అరిగి పోకుం డా పరిరక్షి ంచేందుకు ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. మొదటిరోజు మయప్పస్వామికి ఉన్న బంగారు కవచాన్ని తీసివేసి, హోమాలు, అభిషేకాలు పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహి స్తారు. ఆ తర్వాత స్వామికి వజ్రకవచం అలంకరిస్తారు. రెండవరోజు ముత్యాల కవచం సమర్పిస్తారు. మూడవ రోజు తిరుమంజనాదులు పూర్తిచేసి, బంగారు కవచాన్ని పునః సమర్పిస్తారు. ఈ బంగారు కవచాన్ని మళ్లీ వచ్చే ఏడాది జ్యేష్టాభిషేకం సమయంలోనే తీస్తారు. అంతవరకు సంవత్సరం పొడవునా శ్రీవారు బంగారు కవచంతోనే వివిధ ఉత్సవాల్లో పాల్గొంటారు.

**ఆర్జిత సేవలు రద్దు:**జ్యేష్టాభిషేకాన్ని పురస్కరించుకుని జూన్ 28వ తేదిన కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలను టిటిడి రద్దు చేసింది.

## బర్డ్ ట్రస్ట్‌కు రూ.10లక్షల విరాళం



**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో సేవలందిస్తున్న బర్డ్ ట్రస్ట్ ఆసుపత్రిలో గతంలో స్వాంతన పొందిన దివ్యాంగుడు 10 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. బర్డ్ ట్రస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిరుపేదలు, దివ్యాంగులకు ఆపన్నహస్తం అందిస్తూ సమాజంలో వారికి మహోన్నత స్థానం కల్పిస్తోంది. బర్డ్ ట్రస్ట్ ఆసుపత్రి డైరెక్టర్‌గా డాక్టర్ గుడారు జగదీష్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత పూర్వవైభవానికి కృషి చేస్తున్నారు. డాక్టర్ గా డైరెక్టర్ గా ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ పలువురు దాతలు బర్డ్ ట్రస్ట్ కు విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. సెరిబ్రల్ పాలసీతో బాధపడుతున్న సందీప్ కు 1995 బర్డ్ ఆసుపత్రిలో డాక్టర్ గుడారు జగదీష్ వద్ద శస్త్ర చికిత్స పాటు వైద్యం పొందడం జరిగింది. అటు తర్వాత ఉన్నత విద్యను అభ్యసించి సాఫ్ట్ వేర్ సంస్థలో కొలువు సాధించారు. తాజాగా బెంగళూరులో ఎన్‌విద సంస్థలో పని చేస్తున్న పులి సందీప్ కుమార్తె పేరిట తన కుటుంబ సభ్యులతో కలసి 10 లక్షల వెయ్యిన్ని పదహారు రూపాయల విరాళాన్ని బర్డ్ ట్రస్టు కు అందించాలని నిర్ణయించుకున్నారు. ఈమేరకు సోమవారం డైరెక్టర్ సూచనల మేరకు బర్డ్ ఆసుపత్రి మెడికల్ సూపర్నెండెంట్ డాక్టర్ వెంకారెడ్డికి అందజేశారు. నిరుపేదలకు, అర్థులకు వైద్యంఅందించేందుకు వినియోగించాలని దాత కోరారు. భవిష్యత్తులో డాక్టర్ గుడారు జగదీష్ స్ఫూర్తితో బర్డ్ ట్రస్ట్ కు భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు.

## భక్తజనసంద్రంగానే తిరుమల: సర్వదర్శనానికి 30గంటలుపైగానే




**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెల వులు ముగిసి విద్యాసంస్థలు తెరచుకున్నా, వా రాంతం వరుససెలవులు పూర్తయినా ఏడుకొండలు భక్తజనసంద్రంగానే తలపిస్తోంది. సోమవారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్లు భక్తుల క్యూలై న్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకె న్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 30గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సి న పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే జూన్ నెలాఖరువరకు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా. సోమవారం సాయంత్రానికి 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా మరో 25వేలమంది భక్తులు అర్థ రాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. ఆదివారం రాత్రివరకు 95,904 మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. 4.66లక్షల లడ్డూలు విక్రయాలు జరిగాయి. కానుకల రూపంలో 3.93కోట్లు రూపాయలు ఆదాయం హుండీకి చేరింది. సాధారణంగా శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. అయితే వేసవిసెలువులు ముగిసినా భక్తుల రద్దీ మాత్రం కొనసాగుతూనే ఉంది.

## ప్రసాదాల తయారీ నాణ్యత పరీక్షల్లో శాస్త్రీయ విధానాలు

### సిఎస్ఐఆర్ సిఎఫ్‌టిఆర్ఐ మైసూర్‌తో టిటిడి ఒప్పందం




**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల ప్రసాదాల తయారీ, నిల్వ, నాణ్యత పరీక్షల్లో శాస్త్రీయ విధానాల అమలుకు టిటిడి సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఎఫ్‌టిఆర్ఐ), మైసూర్ మధ్య సోమవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. శ్రీవారి ప్రసాదాల భద్రత, పోషక విలువలు, నాణ్యత మరింత మెరుగుపరచడమే లక్ష ్యంగా ఈ ఒప్పం దం దోహదపడుతుంది. శ్రీవారి ప్రసాదాలు టిటిడి ఆధ్వర్యంలో తయారై, పంపిణీ అయ్యే ఆహార పదార్థాలు అత్యున్నత భద్రతా ప్రమాణాలు, పోషక విలువలు, నాణ్యతతో భక్తులకు అందేలా చేయ డంతో పాటు వాటి సంప్రదాయ స్వరూపాన్ని పరిరక్షి ంచేందుకు ఇది ఎంతగానో ఉపయుక్తం కానుంది. ఈ ఒప్పందం ద్వారా టిటిడి ఆహార నిర్వహణ వ్యవస్థల్లో శాస్త్రీయ పద్ధతులను ప్రవేశపెట్ట నున్నారు. సుగంధ లక్షణాల విశ్లేషణ వంటి అంశాలపై సిఎఫ్‌టిఆర్ఐ శాస్త్రవేత్తలు శిక్షణ అందిస్తారు.



## శివునికి అభిషేకం చేసిన మంత్రి లోకేష్ దంపతులు

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర,దేశ అభ్యున్నతి కోసం ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి సోమవారం హైదరాబాద్‌లోని తమ నివాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు."ఎక్స్' వేదిక లోకేష్ ఈ విషయాన్ని ప్రజలకు తెలిపారు. విశిష్ట సోమవారాన్ని పురస్కరించుకుని మహాశివుడికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థ నలు చేశారు. రుత్వికుల వేదమంత్రోచ్చారణల నడుమ లోకేశ్, బ్రాహ్మణి దంపతులు ఎంతో భక్తిశ్ర ద్ధలతో ఈ పూజల్లో పాల్గొన్నారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అనంతరం ప్రత్యేక హారతులు, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు.

# వెంకన్న ఆస్తుల పరిరక్షణకు అడుగులు

### దేశవ్యాప్తంగా ఉన్న విలువైన భూములకు పూర్తి రక్షణ



**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి ప్రియ భక్తులు పలు రకాలుగా విరాళాల రూపంలో, సర్వస్వం దేవునికే అంటూ భక్తులు విరాళంగా ఇచ్చిన ఆస్తులతో బాటు టిటిడి పరిధిలో ఉన్న ఆస్తుల రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు వేగవంతం చేస్తోంది. ఇందులో భాగంగా దేవునికి చెందిన ఆస్తులు దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఏ మేరకు ఉన్నాయి, అవి ఎంతవరకు ఖాళీగా ఉన్నాయి, ఎవరెవరైనా ఆక్రమించుకుని ఉన్నారా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. అన్యాక్రాంతమైన స్థలాల్లో భవనాలు నిర్మించుకున్న వాటిని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిపై ప్రత్యేక నివేదిక తయారు చేస్తున్నారు. దేశంలోనేకా తిరుమలకొండ క్రింద తిరుపతి నగరం పరిసరాల్లోనూ వెంకటేశ్వరస్వామికి చెందిన ఆస్తులు ఉన్నాయి. ఈ ఆస్తుల్లో కరకంబాడి మార్గంలోని ఉపాధ్యాయనగర్, గ్రాండ్ వరల్డ్ పరిసరాల్లో, రేణిగుంట మార్గంలో కొరమేనుగుంట, ఆటో నగర్ పరిసరాల్లో 322 ఎకరాల వరకు స్థలాలు, టిటిడి పేరు చెబి తేనే గుర్తుకు వచ్చే తిరుపతిలోని కేశవాయనగుంట, బైరాగిపట్టెడ, రైల్వేకాలనీ, అలిపిరి మార్గం , ఎంఆర్‌పల్లి, ఉల్లిపట్టెడ వంటి చోట్ల ఇలా ఉన్న స్థలాలు టిటిడివన్నట్లు సర్వే నంబర్లతో సహా టిటిడి ఎస్టేట్ విభాగం జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయాల అధికారులకు గతంలోనే నివేదికలు ఇచ్చారు. ఈ స్థలాలు అధికశాతం టిటిడివి కావడంతో వాటిని నిషేధిత జాబితాలో పొందుపర్చాలని రిజిస్ట్రేషన్ శాఖకు మూడేళ్ల క్రిందటే జాబితా అందించారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో చాలావరకు పలువురు ఇళ్లు, అపార్టుమెంట్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారు. ఈ స్థలాలపై గత కొంతకాలంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. నిబంధనల మేరకు దేవాదాయశాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పొందుపర్చాలి. ఈ నిబంధన అనుసరించి ఆయా సర్వేనంబర్లను జాబితాలో పొందుపరిచారు. త్వరలోనే సబ్‌డివిజన్ల వారిగా సర్వేనంబర్లతో టిటిడి తుది జాబితా అందజేస్తే స్థలాలు కొనుగోలుచేసిన వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారనుం దనే చర్చ వినిపిస్తోంది. దేశవ్యాప్తంగా లక్షల్లో రూపాయల విలువ చేసే 963 ఆస్తులు ఉన్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం గుర్తించి, ఈ ఆస్తులకు సంబంధించి పూర్తిగా పరిరక్షించే విష యంలో జియోఫెన్సింగ్ కూడా చేస్తున్నారు. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో పలు రాష్ట్ర ప్రభు త్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులుకున్నట్లు ఇప్పటికే గుర్తించారు.ఇంకా ప్రతి ఏడాది కూడా భక్తులు వారివారి ఆస్తులను దేవునిపేరున రాసి ఇస్తున్నారు. గతం లో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు భక్తులు కూడా వారి యావ దాస్తిని టిటిడికి రాసిచ్చిన సందర్భం ఉంది.

# ప్రాచీన కళలకు ప్రాణం పోయాలి

### బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి



**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో రాయలసీమ రంగస్థలి తిరుపతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదే వరాయ కళాదర్బార్ 36వ వార్షిక శాస్త్రీయ జానపద జాతీయస్థాయి నృత్య పోటీల పోస్టర్ ఆవిష్కరణను సోమవారం బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లా డుతూ రాయలసీమ రంగస్థలి గత 50 సంవత్సరాలుగా అనేక ఒడి దుడుకులను ఎదుర్కొంటూ సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వ హిస్తూ ప్రజల మన్ననలను పొందడం అభినందనీయమనీ ఇలాంటి కార్యక్రమాలకు మహతి ఆడిటోరియం వేదికవ్వడం నగర ప్రజలకు గొప్ప వరం లాంటిదన్నారు. తిరుమల శ్రీవారికి శ్రీకృష్ణదేవరాయలకి ఉన్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని నృత్య ప్రదర్శన ద్వారా నేటితరం యువతకు తెలియజేయడమే లక్ష ్యంగా రాయలసీమ రంగస్థలి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. భారతదేశం ప్రాచీన కళ లకు, సాంప్రదాయాలకు "పుట్టినిల్లు" లాంటిది వాటిని సంరక్షి ంచుకొని భవిష్యత్ తరాల వారికి హిందూ సనాతన ధర్మం యొక్క గొప్పదనాన్ని, సాంప్రదాయ ఆచారాలను అందించేలా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే ఎన్ రాజా గార్లతో పాటు ఇతర కమిటీ సభ్యులు కృషి చేయడం శుభ పరిణామం అన్నారు. మహతి ఆడిటోరియంలో ఈనెల 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు జరిగే శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ నృత్య పోటీలకు ఆంధ్ర తెలంగాణ బీహార్ కర్ణాటక ల నుంచి అనేకమంది కళాకారులు తరలివస్తున్నారని, నగర ప్రజలం తా విచ్చేసి ఈ నృత్య ప్రదర్శనను విజయవంతం చేయాలని నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి కేఎన్ రాజ, సభ్యులు జీవీకే ప్రసాద్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎస్ మస్తాన్, లోకప్రభాకర్ నాయుడు, కిషోర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రూఫ్ టాప్ సోలార్

### డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సిఎండిలో శివశంకర్ లోతేటి వెల్లడి



**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పీడీసీఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆ సంస్థ సిఎండి శివ శంకర్ లోతేటి తెలిపారు. ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మం ద్వారా సంస్థ పరిధిలోని 9 జిల్లాల నుంచి 63 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సీఎండికి వివరిం చారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు రూఫ్ టాప్ సోలార్ అంశంపై మాట్లాడారు. ఈ అంశంపై సిఎండి సమాధా నమిస్తూ సంస్థ పరిధిలో 2.07 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియో గదారుల గృహాలపై సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై దశలవారీగా సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరుపై ఆయన మాట్లాడుతూ సీనియారిటీ ప్రాతిపదికన వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. రైతుల దరఖాస్తు సీనియారిటీ లిస్టును ఆయా సెక్షన్ కార్యాలయాల వద్ద ప్రదర్శించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్‌శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 ,1800 425 155333కు కాల్ చేయడం,వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం," ఎస్పీడీసీఎల్ చాట్ బోట్ ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్ డి) కే. గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్‌ఏసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, జె. రమణా దేవి, ఆర్. పద్మ, ఎం. మురళి కుమార్, ఎన్. శోభా వాలెంటీనా, ఎం. ఉమాపతి, సిహెచ్ రామచంద్ర రావు, కే. సంపత్ కుమార్, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు చక్ర పాణి, జగదీష్, భాస్కర్ రెడ్డి, లత, పిఆర్ఓ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కాకూడదు

### జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత

### నైపుణ్య శిక్షణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, జూన్ 15 ప్రభాతవార్త:** క్షణికావేషానికి లోనై యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, మత్తుకు బానిసైతే జీవితమే బలౌతుందని గ్రహించాలని జిల్లా ఇన్‌చార్జ్ మరియు రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. తల్లి దండ్రుల త్యాగాలను గుర్తు చేసుకొని, క్రమశిక్షణతో చదువుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సోమవారం పోలీస్ పెరేడ్ మైదా నంలో రెండేళ్ళ నమ్మకం –సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనిత మాట్లాడుతూ చిన్న చిన్న తప్పులకే అనేక మంది జైలులో మగ్గుతున్నారని, వారిని కలిసినప్పుడు మనసు చలించిపోయిందని, ప్రస్తుతం గంజాయి కేసులో దొరికిన వారికీ నాన్ బెయిల్‌బుల్ కేసులు పెడుతున్నారని, యువత జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు ఒకప్పుడు వెనకబడినవిగా ఉండేవని, నేడు వెనక ఉండి నడిపించే జిల్లాలుగా మారాయన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొత్త ఒరవడి చేపట్టారని తెలిపారు. రాష్ట్రానికి 20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడానికి మంత్రి లోకేష్ కృషి చేసారని పేర్కొన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రెండేళ్లలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి విశేష ప్రగతిని సాధించిందన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్ధాలు హానికరమని, వినియోగించను, విక్రయించను, ప్రోత్సహించను, డ్రగ్స్ లేని, సురక్షితమైన సమాజానికి పాటు పడతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ తణుకు ఎం.ఎల్.ఏ ఆరిమిల్లి రాధాకృష్ణ, శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు, కోండ్రు మురళీ, కోళ్ళ లలిత కుమారి, పూసపాటి అదితి గజపతి రాజు, ఆర్.వి.ఎస్.కే రంగారావు, డిసిసిబి అధ్యక్షులు కిమిడి నాగార్జున, మార్కెట్ అధ్యక్షులు బంగారు రాజు, బి.జె.పి జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, జే.సి సేదు మాధవన్, అదనపు ఎస్.పి సౌమ్యలత, డి.ఆర్.ఓ సత్తిబాబు, ఆర్.డి.ఓ సుధా సాగర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నియంత్రణపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేసాయి. అనంతరం రెండేళ్లలో సాధించిన ప్రగతితో వివిధ శాఖలు ప్రదర్శించిన 20 స్టాల్స్‌ను మంత్రులు సందర్శించారు.



## తగ్గని జనం.. రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి, జూన్ 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్త జనం తగ్గటం లేదు.రాహుకేతుదోష నివారణ పూజలు తగ్గటం లేదు.అయితే వచ్చిన భక్తులకు అన్‌లైన్ కష్టాలు ఓ వైపు ఉంటే మరో వైపుపట్టించుకోని అధికారులతో తిప్పలుపడుతున్నారు. సోమ వారం సాధారణంగా ఉదయంమాత్రమే పూజలు జరిగేవి. సోమవా రం కూడా సాయంత్రం వరకు భక్తులు తగ్గలేదు. సోమవారం ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం.అలాగే రాహుకేతు దోష నివా రణ పూజలు ఏడువేలుజరిగాయి.ఇక సాయంత్రం జరిగే మహాన్యా సపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలకు కూడా 16 జరిగాయి.

## ముగ్గురాయి మిల్లుల యజమానులతో చర్చించిన ఎపి ఎండిసి ఈడి

**ఓబులవారిపల్లి(తిరుపతి జిల్లా), 15 జూన్ ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీ ఎం డి సి సంస్థ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఓఎన్జిసి కంపెనీకి సరఫరా చేసిన ముగ్గురాయి యజమానులతో ఏపీఎండిసి ఈడి.కేదార్నాథ్ రెడ్డి సోమవారం మంగంపేట ఏపీఎండిసి కార్యాలయంలో సమావేశమయ్యారు. ముగ్గురాయి సరఫరా విధివిధానాలపై చర్చించారు. ఇటీవల పత్రికల లో ఓఎన్జిసికి ఎగుమతి చేసిన ముగ్గురాయి నాసిరకం తదితర ఆరోపణలపై ఏపీఎండిసి అధికారులు స్పందించి ఇల్లులు యజమానుల వద్ద ఉన్న డేటా ముగ్గురాయి రికార్డులు ఎన్ని టన్నులు సరఫరా చేశారు, ఏ గ్రేట్. బి గ్రేడ్. మరియు సీఎండి నేడులకు సంబంధించిన ముగ్గురాయి పూర్తి వివరాలను మంగళవారం పేపర్ వర్క్ ద్వారా అధికారులకు సమర్పించాలని సూచించారు. అంతేకాకుండా గనులలో పర్యటించి ఏ గ్రేడ్ బి గ్రేడ్ చేయండి కనీసం ఉత్పత్తులు మరియు స్టాక్ మా ఇంట్లో ఎంత ముగ్గురాయి ఖనిజం ఉందని పరిశీలించారని అధికారులు తెలి పారు. ఈ విషయమై పలువురు మంగంపేట కార్మిక నాయకులు, బిజెపి నాయకులు కూటమి నాయకులు, ఆర్థిక విశ్లేషకులు నిష్పక్షపాతంగా విచారణచేయాలని, నాసిరకం ముగ్గురాయి వాడ కంపై చర్యల తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీలు డాక్టర్ కంచర్లశ్రీకాంత్, చిరంజీవి,రాంభూపాల్‌రెడ్డి

### పాఠశాల విద్య కమిషనర్‌ను కలసిన ఎమ్మెల్సీలు

## ఉపాధ్యాయుల సమస్యలపై చర్చ

**కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త:** రాష్ట్ర పాఠశాల విద్య కమీషనర్ డాక్టర్ తమీమ్ అన్సారియాను ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, వేపాడ చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వివిధ సమస్యలపై కమీషనర్‌తో చర్చించారు. ఎంటిఎస్ ఉపాధ్యాయుల బదిలీలు, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహణపై చర్చించారు. అలాగే బదిలీ చేసినా రిలీవ్ కాని ఉపాధ్యాయులు, ఎంఇఓ పోస్టుల పేరు మార్పు, ఉపాధ్యాయుల పదోన్నతులు, ఒహెచ్‌లు పాఠశాలకు ఇవ్వాలని కమీషనర్‌ను కోరారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ ఎంటిఎస్ ఉపాధ్యాయులను త్వరలో బదిలీ చేస్తామన్నారు. అలాగే ప్రత్యేక టెట్ అంశంను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. బదిలీ అయి రిలీవ్ కాని ఉపాధ్యాయు లను సరు ్దబాటుకు ముందే రిలీవ్ చేసే అంశం పరిశీలిస్తామన్నారు. ఎంఇఓల పేర్లు మార్పు అంశం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా మన్నారు. ఉపాధ్యాయుల బదిలీల విషయం జిల్లాల పునర్విభజన తర్వాత ఉంటాయన్నారు. ఒహెచ్‌ల విషయంలో పాత విధానాన్ని అమలు చేస్తామని కమీషనర్



# సంక్షేమ పథకాల సృష్టికర్త చంద్రబాబు: మంత్రి గొట్టిపాటి

**బల్లికురవ(అద్దంకి), జూన్ 15, ప్రభాతవార్త:** భారతదేశంలో మరి ఏ రాష్ట్రంలోని లేనివిధంగా సంక్షేమ పథకాల సృష్టికర్తగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , అమరావతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని కొప్పెరపాలెం, మల్లాయపాలెం గ్రామాలలో సోమవారం సాయంత్రం 154 మంది విద్యార్థులకు, సైకిళ్లను పంపిణీ చేశారు. మల్లాయపాలెం కాలనీలో పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్య బోధనలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ముందుకెళ్లాలి. పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి నారా లోకేశ్, విశేష కృషి చేస్తున్నారన్నారు. మెరుగైన విద్య వ్యవస్థ కోసం మెగా డీఎస్సీతో 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేశాం. అద్దంకి పరిధిలో 11,500లకు పైగా విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేశామన్నారు.

ఒక్క అద్దంకి నియోజ కవర్గంలోనే రహదారుల కోసం 100 కోట్లను ఖర్చు చేయటం జరిగిందన్నారు. గడిచిన రెండేళ్లలోనే ఇంతటి ప్రగతిని సాధించిన మహాకూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు వి జినరీతో రానున్న మూడేళ్లలో అమరావతిని భారతదేశ పటంలో అగ్రస్థా నంలో నిలుపుతుందని గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతోంది, అని కూటమి ప్రభుత్వ విజయాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించి, కూటమి మంచిని ప్రజలకు వివరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మల్లి నిడి గోవిం దరావు, తాసిల్దార్ రవి నాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, సీఐ శేషగిరిరావు, ఎస్సై నాగరాజు, ఈ.ఈ మస్తాన్రావు ఏ.ఈ మాధవ్, డిసి ఉపాధ్యక్షులు కోయి పేరయ్య, మండల పార్టీ అధ్యక్షులు ధూళి పాళ్ల హనుమంతరావు, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, ఎర్ర ఈశ్వరరావు, జూపల్లి రాఘవరావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

16-6Pg7exHMNWJQE_16-6Pg7exHMNWJQE.qxd 15/Jun/26 11:30 PM Page 1



# గత ప్రభుత్వ పాలనలో విశ్వసనీయత కోల్పోయిన ఎక్సైజ్ శాఖ : మంత్రి కొల్లు రవీంద్ర



**సచివాలయం,జూన్ 15,ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించే ఎక్సైజ్ రంగాన్ని గత ప్రభుత్వ హయాంలో అవినీతి,అక్రమాలు,విధాన పరమైన వైఫల్యాలు,పారదర్శకత లేమి తీవ్రంగా దెబ్బతీశాయని రాష్ట్ర ఎక్సైజ్,గనులు భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ప్రజల అభిరుచులు, మార్కెట్ అవసరాలు,ప్రభుత్వ ఆదాయ ప్రయోజనాలను పూర్తిగా విస్మరించి అమలు చేసిన విధానాల వల్ల రాష్ట్ర ఎక్సైజ్ వ్యవస్థ విశ్వసనీయత కోల్పోయిందని ఆయన అన్నారు.సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎక్సైజ్ రంగ పునరుద్ధరణను అత్యంత ప్రాధాన్యత అంశంగా గుర్తించి,సమగ్ర సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో ఏర్పడిన అవ్యవస్థను సరిదిద్దడంతోపాటు, పారదర్శకత, సాంకేతికత, వినియోగదారుల స్వేచ్ఛ,నాణ్యత నియంత్రణ,ఆదాయ వృద్ధి అనే ఐదు అంశాలపై ఆధారపడి కొత్త ఎక్సైజ్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా,ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కమీషనర్ చాముకూరి శ్రీధర్,ప్రొహిబిషన్ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్ మెంట్) డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నేడు విజయవాడ రాక

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి జూన్ 16న విజయవాడ నగరంలో విస్తృత పర్యటన చేపట్టనున్నట్లు బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ తెలిపారు.పర్యటనలో భాగంగా ఉదయం 6 గంటలకు వన్‌టౌన్‌లోని వాజ్‌పేయి పార్కును సందర్శించి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు మొక్కలు నాటి, స్థానిక ప్రజలతో "చాయ్ పే చర్చ" నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 10 గంటలకు ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఉదయం 11 గంటలకు కేంద్ర ప్రభుత్వ నిధులతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన రాయనపాడు నూతన రైల్వే స్టేషన్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధి పనులను పరిశీలిస్తారు.మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడ నగర ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సుమారు రూ.2,700 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న విజయవాడ పశ్చిమ బైపాస్ రహదారి పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.మధ్యాహ్నం 12:30 గంటలకు లోటస్ ల్యాండ్‌మార్క్‌లో ప్రముఖ యువ సంగీత విద్వాంసురాలు గుడిపాటి లలిత ని వారి నివాసంలో కలిసి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనలో సాధించిన విజయాలను వివరిస్తూ ప్రత్యేక పుస్తకాలను అందజేస్తారు. మధ్యాహ్నం 1:15 గంటలకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ సుజనా చౌదరి గారి నివాసంలో మర్యాదపూర్వక భేటీ అవుతారు. సాయంత్రం 5 గంటలకు బెంజ్ సర్కిల్ సమీపంలోని మునిసిపల్ ఎంప్లాయీస్ కాలనీలో గల ఏ ప్లస్ కన్వెన్షన్ లో రోటరీ క్లబ్ సభ్యులు, మేధావులతో నిర్వహించే ప్రత్యేక సమావేశంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు,కార్యక్రమా విజయవంతం చేయాలన్నారు.

# పదవుల కోసం కాదు పేట్రియాటిజంతో ఢిల్లీ వచ్చాం

## ఢిల్లీ మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ భక్తి సమగ్రత రాబోయే తరాలకు చాలా వసరం. దానిని జనసేన పార్టీ బాధ్యతగా ముందుకు తీసుకెళ్లేలా పనిచేస్తుంది. ఇందలో భాగంగానే దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ సమైక్యత కోసం సేన ప్రస్థానం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార , పౌర సరఫరాల శాఖ మంత్రి నాదంఎడ్ల మనోహర్ తెలిపారు. జాతీయ సమైక్యతను చాటి చెబుతూ దేశ్యాప్తంగా ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వికసిత్ భారత్ సాధ నేషన్ ఫస్ట్, కూటమి రెండేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం. జనసేన పార్టీ 12 ఏళ్ల ప్రస్థానం, రాజకీయాల్లో జెన్ జీ పాత్ర అనే ఐదు అంశాలపై చర్చించామని వెల్లడించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం, దేశం కోసం ప్రాణాలు, జీవితాలను త్యాగం చేసిన మహనీయు ఆశయాలను ముందకు తీసుకెళ్లడం. సమాజంలో కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో విభేదాలు సృష్టించకుండా, అందరికీ సమానంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడం అనే అంశాలపై పవన్ కల్యాణ్ ప్రారంభోపన్యాసంలో దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ,ఎంపీలు వల్లభనేని బాలశౌరి , తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ,ఏపీ టీడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# తాడిపత్రిలో పొలిటికల్ హీట్

## రంగంలోకి దిగిన మంత్రి టీజీ భరత్

### ప్రభుత్వ పెద్దల స్పష్టమైన హామీతో ఎస్పి గ్రీవెన్స్ కార్యక్రమం తాత్కాలిక వాయిదా



**తాడిపత్రిఅర్బన్, జూన్ 15 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా తాడిపత్రిలో మరోమారు పొలిటికల్ హీట్ చెలరేగింది. రెండు రోజుల క్రితం టిడిపి విజయోత్సవ బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడానికి సిద్ధం కాగా వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమానికి పిలుపు ఇవ్వడంతో తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి సిద్ధమయ్యారు. ఇరు పార్టీల నేతలు ఒకేసారి కార్యక్రమాలు చేపట్టడంతో పోలీసులు అనుమతి నిరాకరించి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అరెస్టు చేసి అనంతపురంకు తరలించారు. టిడిపికి చెందిన మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి పోలీసులు వైఎస్ఆర్‌సిపి నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తాడిపత్రిలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా దాదాపు 6 గంటల పాటు మంచం వేసుకొని నిరసన వ్యక్తం చేసి స్నానం చేయడం జరిగింది. పెద్దారెడ్డి తమ కార్యకర్తలపై తమపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయనపై కేసు నమోదు చేయాలని పట్టు పట్టడంతో పోలీసులు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని జె.సి ప్రభాకర్‌రెడ్డికి అందజేయడంతో నిరసన విరమించి సోమవారం పెద్దారెడ్డి బాధితులతో కలిసి అనంతపురం కేంద్రంలో జిల్లా ఎస్పి కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతిపత్రం అందజేస్తామని పిలుపునిచ్చారు. దాదాపు 100 వాహనాలతో టిడిపి నాయకులు కార్యకర్తలు వెళ్లడానికి సిద్ధం కాగా ప్రభుత్వ పెద్దలు రంగంలోకి దిగారు. అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి టీజీ భరత్, టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసానికి వెళ్లి జె.సి ప్రభాకర్‌రెడ్డితో చర్చలు జరిపారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో టిడిపి నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడులు అక్రమ కేసుల గురించి చర్చించారు. అధికారంలో ఉన్న కేతిరెడ్డి పెద్దారెడ్డికి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారి దృష్టికి జె.సి ప్రభాకర్‌రెడ్డి తీసుకొచ్చారు. ఎన్నికల ఘర్షణలో చాలామంది టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఘర్షణకు సంబంధం లేకున్నా రౌడీ షీట్లు తెరిచారని వాటిని మూసివేయాల్సిందిగా కోరారు. జిల్లాలో వైఎస్ఆర్‌సిపి నాయకులు టిడిపి వారిపై చేస్తున్న దాడులు దౌర్జన్యాలపై చర్చించారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్న అంశాలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేగా చర్యలు తీసుకుంటామని మంత్రి టీజీ భరత్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో జె.సి ప్రభాకర్‌రెడ్డి అనంతపురం పర్యటన రద్దు చేసుకున్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వంపై జె.సి ప్రభాకర్‌రెడ్డి ధిక్కారస్వరం పెంచడంతో ఆయనను శాంతింప చేయడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతుందోనని మేధావులు భావిస్తున్నారు. తాడిపత్రి ప్రజల కోసం తాను పార్టీ, ప్రభుత్వ విధానాలు లెక్కచేయని తాడిపత్రి ప్రజల కోసం తాను ఎంత దూరం అయిన వెళతానని జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించడం కొసమెరుపు.

# తండ్రి మందలింపుతో యువకుడు మృతి

**రాజవొమ్మంగి,జూన్ 15, ప్రభాతవార్త:** పనులకు వెళ్లి సంపాదించిన డబ్బులతో మద్యం సేవించి దుర్వినియోగం చేయడంపై కొడుకును తండ్రి మందలించడంతో బాటు సెల్ ఫోన్ తండ్రి ఇవ్వలేదని మనస్తాపం చెంది పురుగులు మందు త్రాగిన గిరిజన యువకుడు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ మరణించిన సంఘటన.పోలీసులు తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం జిల్లా వంచంగి గ్రామానికి చెందిన కోసూరి రాంబాబు, కూటమ్మ దంపతులకు ఇద్దరు మగ సంతానం కలరు. మొదటి అబ్బాయి కోసూరి శివకుమార్ రెడ్డి ( 19) సం. వ్యవసాయ పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తున్నాడు. ఈనెల 12 తేదీ రాత్రి మద్యం సేవించి వచ్చి భోజనం చేయకుండా తండ్రిని సెల్ ఫోన్ అడగడంతో ఇవ్వనని అన్నాడు. భోజనం చేయకుండా మనస్తాపం చెంది అదే రోజు రాత్రి 11.30 ని. సమయంలో పురుగుమందు త్రాగడంతో కుటుంబీకులు ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు.

అక్కడ నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ శివకుమార్ రెడ్డి మరణించాడు. తండ్రి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ చినబాబు తెలిపారు. సోమవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబీకులు సమక్షంలో శవపంచనామా నిర్వహించడం పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

# దుర్గమ్మ ఆలయంలో భద్రతకు పటిష్టమైన యాక్షన్‌ప్లాన్

**ఇంద్రకీలాద్రి, జూన్ 16, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సామాన్య భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించడంతో పాటు, ఆలయ భద్రతను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఒక పటిష్టమైన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. రానున్న రోజుల్లో విశేష ఉత్సవాలు ఉన్నందున, దేవస్థాన భద్రత మరియు భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సోమవారం ఉదయం దేవస్థాన కార్యాలయంలో నగర పోలీస్ అధికారులు, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఈవో మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఎలాంటి భద్రతా లోపాలకు తావులేకుండా డివోటీ ఫ్రెండ్లీ తరహా లోనే ఇంద్రకీలాద్రిపై మూడంచెల భద్రతా తనిఖీ విధానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇంద్రకీలాద్రి అభివృద్ధి విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, దేవాదాయ శాఖ,నగరపోలీస్, రెవిన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, ధర్మకర్తల మండలి లతో సంయుక్తముగా ముందుకు సాగుతామని ఈవో వివరించారు.

**నూతన వైదిక కమిటీ:**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం 5 సభ్యులతో నూతన వైదిక కమిటీ ఏర్పాటు చేస్తూ ఇఓ నియమించారు. స్థానాచార్య వి శివప్రసాద్ శర్మ, వేద పండితులు ఎం షణ్ముఖ శాస్త్రి, ప్రధాన అర్చకులు ఎల్ దుర్గా ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు కెవెన్‌విడిఎం ప్రసాద్, బి శంకర శాండిల్య లను ఈ కమిటీలో నియమించారు.

# డిఎస్సీ నియామకాలపై వైసిపిది విష ప్రచారం: విష్ణు వర్ధన్‌రెడ్డి

**అనంతపురం సిటీ, జూన్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన డిఎస్సీ పై వైసిపి విష ప్రచారం చేస్తోందని బిజెపి సీనియర్‌నేత, కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ జాతీయ వైస్ చైర్మన్ విష్ణు వర్ధన్‌రెడ్డి విమర్శించారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు అంకాల రెడ్డి, మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16,347 ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. అయితే నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దానిని అడ్డుకునేందుకు అనేక కేసులను వేయించారన్నారు. అయినప్పటికీ వీటిని అధిగమించి డిఎస్సీ నియామకాలు చేపడితే పోస్ట్ కోటా పేరిట అక్రమాలు జరిగాయంటూ అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం వైసిపికి ఇష్టం లేదని ఆయన మండి పడ్డారు. ఇప్పటికైనా వైసిపి తన వైఖరిని మార్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సూర్యప్రకాష్, నాగేంద్ర, చంటి, చక్రధర్ యాదవ్, దామోదర్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో సాయి కృష్ణ తల్లి పిటిషన్

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పోలీసులపై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది.ఒక కేసులో నేరం అభియోగిస్తూ గాదె సాయి కృష్ణ అనే యువకున్ని విజయవాడ కృష్ణలంక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే నెలరోజులైనా అతని ఆచూకీ.సమాచారం లేకపోవడంతో సాయి కృష్ణ తల్లి. బెజవాడ బార్ అసోసియేషన్‌ని ఆశ్రయించింది.తన బిడ్డ ఉంటే చూపించండి.. చనిపోతే బాడీని అప్పజెప్పండి.. అంటూ కన్నీటి పర్యంతం అయింది.తన కొడుకు చనిపోయాడని సీఐ నాగరాజు చెప్పినట్లు ఆమె ఆరోపించింది.తాము అరెస్ట్ చేయలేదంటూ బార్ అసోసియేషన్ సీఐ నాగరాజు చెప్పారు.దీంతో మార్కాపురం వెళ్లి విచారించిన బార్ అసోసియేషన్ సభ్యులు, అక్కడి వారి సమాచారంతో సాయికృష్ణని కృష్ణలంక పోలీసులు అరెస్ట్ చేసినట్లు నిర్ధారించుకున్న బార్ అసోసియేషన్ సభ్యులు దాంతో న్యాయివాదు కోర్టులో కేసు దాఖలు చేసారు.హైకోర్టులో సైతం హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది.

# గరుడ వారధిపై నుండి దూకి వ్యక్తి ఆత్మహత్య

**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో సోమవారం సాయంత్రం దారుణం జరిగింది. తిరుచానూరు సమీపంనుండి కపిలతీర్థం కూడలి వరకు గరుడ వారధి ఉంది. యాత్రికుల వాహనాల రాకపోకలకు అనుగుణంగా ఉన్న ఈ వారధిపై తరచూ యువతీయువకులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. సోమవారం సాయంత్రం గరుడ ఫ్లైఓవర్ నుండి దూకి ఓ యువకుడు (35)ఆత్మహత్య చేసుకున్నాడు.తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని లీలామహల్ కూడలి సమీపంలో ఈ సంఘటన జరిగింది. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా గుర్తించారు. యువకుడు జేబులో ఉన్న సెల్‌ఫోన్ పగలిపోవడంతో ఫోన్ ఆధారంగా యువకుడిని గుర్తించే పనిలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించిన అలిపిరి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో ఏసీబీ దాడులు

## రూ.25వేలు లంచం తీసుకుంటూ డిప్యూటీ తహసీల్దార్ అరెస్టు

**కనిగిరి, జూన్ 15, ప్రభాతవార్త:** కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడులు సంచలనం రేపాయి. ఓ రైతు నుంచి రూ.25వేలు లంచం తీసుకుంటున్న సమయంలో డిప్యూటీ తహసీల్దార్ పృధ్వీరాజ్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. తెలిసిన వివరాల ప్రకారం.. రైతుకు సంబంధించిన ఓ అధికారిక పని నిమిత్తం డిప్యూటీ తహసీల్దార్ పృధ్వీరాజ్ రూ.25వేలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో బాధిత రైతు ఒంగోలు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్ని లంచం స్వీకరిస్తున్న సమయంలోనే పృధ్వీరాజ్‌ను పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారులు కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత రికార్డులు, పత్రాలను పరిశీలిస్తూ సోదాలు నిర్వహించారు. రాత్రి వరకు తనిఖీలు కొనసాగినట్లు సమాచారం. ఈ ఘటనతో ఆర్డీవో కార్యాలయంలో ఒక్క సారిగా కలకలం రేగింది. ప్రభుత్వ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

# 60 యేళ్ల వయసులో ఎపి లాసెట్‌లో

## 9వ ర్యాంకు సాధించిన బొప్పన నాగమల్లేశ్వరరావు

విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి: చదువుకు వయసు అడ్డుకాదని మరోసారి నిరూపిస్తూ 60 ఏళ్ల వయసులోనే ఏపీ లాసెట్ - 2026 లో రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాధించి బొప్పన నాగమల్లేశ్వరరావు అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెద్దలపాలపర్రు నరగామానికి చెందిన నాగమల్లేశ్వరరావు ఇటీవల ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్‌గా పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం నరసాపురంలో ఉంటున్నారు. పదవీ విరమణ అనంతరం తనకు ఉన్న న్యాయ విద్యపై ఆసక్తితో మూడు సంవత్సరాల ఎల్ఎల్‌బీ కోర్సులో ప్రవేశం ఏపీ లాసెట్ పరీక్షకు హాజరయ్యారు. ఏపీఎస్‌సీహెచ్‌ఈ తరపున తిరపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఈ పరీక్షలో 100 మార్కులు సాధించి రాష్ట్రంలో 9వ ర్యాంకు పొందారు.

# ఉద్యోగుల సమస్యలే మా అజెండా: విద్యాసాగర్

**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలే ప్రధాన ఎజెండాగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షరుడు విద్యాసారగ్ స్పష్టం చేశారు. ఆదివారం విజయవడలోని ఏపీ ఎన్జీవో భవన్‌లో నిర్వహించిన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దశలవారీగా పురష్కరిస్తుంది. పీఆర్సీ ఐ ఆర్ సరెండర్ లీవ్లఉ తదిత అంశాలపై త్వరలోనే సానుకూల ప్రకటన రావొచ్చు. పదోన్నతుల ప్రక్రియ తుది దశకు వచ్చింది. గత ప్రభుత్వం బకాయిపడిన రూ.21 వేల కోట్లను ఇప్పుడ చెల్లించినా వేతన సవరణ కమిటీ విషయంలో కాలయాపన తగదన్నారు.



# ప్రపంచ ఆధిపత్యానికై అమెరికా అరాచకం

## క్యూబాకు అండగా నిలబడదాం: అరుణ్ కుమార్

**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ఆధిపత్యంకై, సహజ వనరులపై పెత్తనం కోసం అమెరికా చేయని అరాచకం దారుణం లేదని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ అరుణ్ కుమార్ ఆరోపించారు. అమెరికా యుద్ధోన్మాదం, క్యూబాపై నిర్బంధాన్ని నిరసిస్తూ తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రం, అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ సదస్సు సోమవారం జరిగింది. ఈ సదస్సుకు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సుందర రెడ్డప్ప అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ అరుణ్ కుమార్ ప్రసంగిస్తూ అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ పాలస్తీనా పై సాగిస్తున్న నరమేధం కారణంగా 95శాతంగా విద్యాసంస్థలు భవనాలు కూల్చి వేయబడ్డాయని ఆఖరుకు పాలస్తీనా దేశంలో మత్తుమందు లేక రోగులకు ఆపరేషన్లు కూడా చేయలేని దుస్థితిలో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అత్యంత అధునాతనమైన శాటిలైట్ వ్యవస్థ ఉన్న అమెరికా ఇరాన్లో మొదటి బాంబులు ఓ స్కూలుపై వేసి 168 మంది పసిపిల్లల సాగుకు కారణమైందని వివరించారు. ఆఖరుకు భారత దేశానికి చెందిన ముగ్గురు నావికులను అమానుషంగా అమెరికా చంపివేసినా భారత ప్రధాని కిక్కురు మనకుండా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత శాంతి, సంఘీభావ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎన్. సతీష్, జిల్లా కన్వీనర్ కేఎన్ఎన్ ప్రసాదరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు వి నాగరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవిత్ర, వేమన విజ్ఞాన కేంద్రం బాధ్యులు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్లు ఇద్దరు అరెస్టు



**సత్యవేడు, జూన్ 15 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా సత్యవేడు పోలీసులు గంజాయి మాధక ద్రవ్యాలపై ప్రత్యేక దృష్టిసారించారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల డీఎస్పీ సూచనతో సీఐ మురళీనాయుడు ఆధ్వర్యంలో పోలీసులు గంజాయి స్మగ్లర్లపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఎస్ఐ సాయినాథచౌదరి వివరణ మేరకు పోలీసు బృందాలుగా జూన్ 14వతేదీ సిరుణంబుదూరు బస్టాప్ వెనుక రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో వారి వద్ద రెండు కేజీల గంజాయి బయటపడింది. ఈ నేపథ్యంలో సత్యవేడు మండలం బాలకృష్ణాపురం హరిజనవాడకు చెందిన సూర్య(23), హరి(25) నిందితులను అరెస్టు చేయడంతో పాటు నిందితుడు సూర్య ఇంట్లో రెండు కత్తులను స్వాధీనం చేసుకుని సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయినాథ్‌చౌదరి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పుత్తూరు డీఎస్పీ రవికుమార్ సూచనల మేరకు స్థానిక సీఐ మురళీనాయుడు పర్యవేక్షణలో గంజాయి స్మగ్లర్ నిఘా పెట్టామన్నారు. ఈ క్రమంలో తమిళనాడు నుంచి అక్రమంగా గంజాయి తెప్పించుకుని చిన్న ప్యాకెట్లు చేసి వీరు విక్రయిస్తున్నట్లు చెప్పారు. బాలకృష్ణాపురం హరిజనవాడకు చెందిన సూర్య,హరి కుటుంబం బతుకు తెరువు కోసం చెన్నై వెళ్లారన్నారు. అయితే అక్కడ నిందితుడు సూర్య హత్యలు, దొంగతనాలు, రాబరీ సంబంధించి తమిళనాడులో 28 కేసులు నమోదు కావడంతో జైలు కూడా వెళ్లి వచ్చారన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్ఐ లావణ్య, పోలీసులు మారకొండయ్య, చెల్లయ్య, ఈశ్వరయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లా సర్వతోముఖాభివృద్ధి

## దిశా సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**నెల్లూరు-కలెక్టరేట్, జూన్ 15, ప్రభాతవార్త :** జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలు, కేంద్ర నిధులతో అమలవుతున్న కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, నగర మేయర్ సుజాత, జెడ్పి సీఈవో శ్రీధర్ రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో విబి జీ రాం జీ ఉపాధి హామీ పథకం, జలధార, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఐసిడిఎస్, గృహ నిర్మాణం, టిడ్కో ఇళ్లు, స్కిల్ డెవలప్మెంట్ శాఖల వారీగా చర్చించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బుజబుజ నెల్లూరు, కనుపర్తిపాడు జంక్షన్ల వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్లను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జాతీయ రహదారుల అధికారులను కోరారు. అక్టోబర్ నాటికి పనులు పూర్తిచేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ గతంలో గృహ నిర్మాణ పథకాల అమలులో జరిగిన లోపాల కారణంగా అనేక మంది పేదలు ఇళ్ల ప్రయోజనం పొందలేకపోయారని తెలిపారు. అలాంటి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి తిరిగి గృహాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను కోరారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద ప్రతిపాదిత అండర్‌పాస్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని కోరారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ జిల్లాలో వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకం పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు విస్తృతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ జేడీ సత్యవాణి, ఎన్‌హెచ్ ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్, ఇరిగేషన్ ఎస్ ఈ దేశ్ నాయక్, ఐసిడిఎస్ పీడీ హేనా సుజన్, డీఈఓ ఆర్ బాలాజీ రావు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి అబ్దుల్ ఖయ్యూం, రైల్వే శాఖ సీనియర్ అధికారి కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ విజయభాస్కర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

# సైదాపురం మండలం టీడీపీలో వర్గ విభేదాలు

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్యకర్తల నిరసన



**సైదాపురం (నెల్లూరు), జూన్ 15, ప్రభాతవార్త :** సైదాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీలో అంతర్గత విభేధాలు బహిర్గతం అయ్యాయి. పార్టీలో ఆరంభం నుంచి కష్టపడి పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా ఇటీవల పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నారని మండల పరిధిలోని మర్లపూడి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు వరదబండి వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ 2019నుంచి 2024 వరకు మర్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కోసం తాము కష్టపడి పనిచేశామని, దీంతో అప్పటి వైసీపీ ప్రభుత్వంలో మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి కేసులు పెట్టడం కూడా జరిగిందని ఆయన తెలిపారు. ధైర్యంగా ముందుకు వెళ్లి కార్యకర్తలకు అండగా ఉంటూ 2024లో పార్టీని గెలిపించుకున్నామని ఆయన అన్నారు. అయితే సైదాపురం మండలంలో ఉన్న అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు అనే వ్యక్తి మండల పెత్తనం నాదేనంటూ ప్రతి గ్రామంలో పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా కొన్ని చోట్ల వైసీపీ నుంచి టీడీపీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీని రెండు వర్గాలుగా చీల్చి పార్టీని నమ్ముకున్న నాయకులను, కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెడుతున్నారని వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. అలాగే గ్రామకంఠంలోని బోరు నుంచి కొంత మంది వారి వ్యక్తిగత అవసరాల కోసం మోటార్లతో నీరు వాడుకుంటున్నారని గ్రామస్తులు తహసీల్దార్ సుభద్రకు వినతిపత్రం అందించారు. ఇప్పటికైనా ముఖ్య నాయకులు మండలంలో తెలుగుదేశం పార్టీని కాపాడాలంటూ కార్యకర్తలు, నాయకులు కోరుతున్నారు.

16-06pg10_16-06pg10.qxd 15/Jun/26 11:40 PM Page 1



# సూపర్ ఓవర్లో భారత్-ఏ బోల్తా

## ముక్కోణపు టి20 సిరీస్‌లో మరో ఓటమి * ఆఫ్ఘాన్‌పై గెలిస్తేనే ఫైనల్



**దంబుల్లా, జూన్ 15:** ముక్కోణపు సిరీస్‌లో భాగంగా దంబుల్లాలో భారత్, శ్రీలంక ఏ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠ పోరు టైగా ముగిసింది. సూపర్ ఓవర్‌లో శ్రీలంక ఆరు పరుగులతో విజయం సాధించింది. సూపర్ ఓవర్‌లో మొదట శ్రీలంక-ఏ 16 రన్స్ చేయగా.. భారత్-ఏ పది పరుగులకు పరిమితమైంది. మొదటి మూడు బంతుల్లో సూర్యాంష్ షెడ్గే మూడు పరుగులే చేయగలిగాడు. నాలుగు బంతికి వైభవ్ రెండు రన్స్, అయిదో బంతికి బౌండరీ సాధించాడు. చివరి బంతికి సింగిల్ తీయడంతో భారత్‌కు ఓటమి ఎదురైంది. మూడు మ్యాచ్‌ల్లో భారత్-ఏ ఏకైక విజయంతో రెండో స్థానంలో ఉంది. అఫ్ఘనిస్థాన్-ఏతో చివరి మ్యాచ్‌లో నెగ్గితేనే ఫైనల్ చేరుతుంది.

**చివరి ఓవర్ ఉత్కంఠ:** శ్రీలంక విజయం సాధించాలంటే 5 పరుగులు కావాలి. చేతిలో మూడు వికెట్లు ఉన్నాయి. చివరి ఓవర్ వేసిన అర్షద్ ఖాన్ తొలి బంతిని డాట్‌గా వేశాడు. రెండోబంతికి సమరవిక్రమ(113 బంతుల్లో 93)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. తర్వాతి మూడు బంతుల్లో మూడు సింగిల్స్ వచ్చాయి. చివరి బంతికి రెండు పరుగులు చేస్తే శ్రీలంకకు విజయం గ్యారంటీ. ఈ బంతికి లెగ్‌బై రూపంలో ఒక పరుగు వచ్చింది. రెండో పరుగు చేసే ప్రయత్నంలో గుణశేఖర్ రనౌటయ్యాడు. దీంతో స్కోర్లు సమం కావడంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది.

**సూర్యాంష్ షెడ్గే మెరుపులు :** మొదట బ్యాటింగ్ చేసిన భారత్ ఆరంభంలో తడబడింది. ఓపెనర్లు వైభవ్(21), ప్రభ్‌సిమ్రాన్(11)మరోసారి నిరాశపరిచారు.వైభవ్ 3 ఫోర్లు,ఓ సిక్స్‌తో టచ్‌లోకి వచ్చినట్లు కనపించినా.. కంటిన్యూ చేయలేకపోయాడు.రుతురాజ్ గైక్వాడ్(37), కెప్టెన్ తిలక్‌వర్మ(23), ఆయుష్ బదోనీ(15) ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలవకపోవడంతో భారత్-ఏ 125 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో సూర్యాంష్ షెడ్గే(66 బంతుల్లో 72; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ విప్రజ్ నిగమ్(49 బంతుల్లో 51; 6 ఫోర్లు)తో కలిసి మెరుపులు మెరిపించాడు. టాపార్డర్, మిడిలార్డర్ విఫలమైన చోట లోయర్ ఆర్డర్‌లో సూర్యాన్ష్, విప్రజ్ నిగమ్‌లు బాధ్యతాయుతంగా ఆడారు. 8వ వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని అందించి భారత్-ఏ స్కోరు 250దాటించాడు. చివరి బ్యాట్స్‌మెన్‌గా షెడ్గే అవుటవడంతో భారత్ 49.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది.

**స్కోర్లు సమం:** 266 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన శ్రీలంక-ఏకు అదిరే ఆరంభం లభించింది. తొలి వికెట్‌కు డిక్‌వెల్లా(37), అవిష్కా(22) 56 పరుగులు అందించారు. ఈ దశలో భారత్ బౌలర్లు సింధూ, నిగమ్, బదోనీ వికెట్లు తీయగా.. మరోఎండ్‌లో సదీర సమరవిక్రమ(113 బంతుల్లో 93) ధాటిగా ఆడాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా వనుజా సహన్‌తో ఆరో వికెట్‌కు 51 రన్స్ వియస్కాంత్‌తో కలిసి ఏడో వికెట్‌కు 35 రన్స్, చమిక గుణశేఖరతో కలిసి ఎనిమిదో వికెట్‌కు 33 రన్స్ జోడించి శ్రీలంకను విజయానికి చేరువ చేశాడు. చివర్లో సమరవిక్రమ అవుటవడంతో మ్యాచ్ టర్న్ తీసుకుంది. నిర్ణీత50 ఓవర్లలో 9 వికెట్లకు 265 రన్స్ చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి.

### భారత్-ఏకు పది రన్స్ పెనాల్టీ

ఈ మ్యాచ్‌లో శ్రీలంక-ఏ ఒక్క బంతి ఆడకుండానే స్కోరు బోర్డుపై పది పరుగులు చూసి అంతా ఆశ్చర్యపోయారు. కారణం తెలిసి షాక్ అయ్యారు. పిచ్ మధ్యలో బ్యాట్స్‌మెన్ పరిగెత్తినందుకు గాను భారత్-ఏకు పది పెనాల్టీ పరుగులు పడ్డాయి. దీంతో శ్రీలంక ఇన్నింగ్స్ స్కోరుబోర్డు 10/0తో ప్రారంభమైంది. భారత్-ఏ జట్టు బ్యాటింగ్ చేస్తున్నపుడు ఈ ఘటన చోటుచేసుకుంది. 35వ ఓవర్లో విప్రజ్ సింగిల్ తీసే క్రమంలో పొరపాటున పిచ్ మధ్యలో నుంచి పరిగెత్తాడు. దీంతో అంపైర్ అతనికి తొలి వార్నింగ్ ఇచ్చాడు. 37వ ఓవర్లోనూ విప్రజ్ మరోసారి పొరపాటున పిచ్ మధ్యలో నుంచే పరుగు తీశాడు. దీంతో రెండుసార్లు నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను అంపైర్... 5 పరుగుల చొప్పున మొత్తం పది రన్స్ పెనాల్టీ విధించాడు.






# ప్రపంచకప్‌లో గోల్స్ వర్షం : గ్రాండ్‌గా జర్మనీ, స్వీడన్ ఎంట్రీ

## నెదర్లాండ్స్‌ను నిలువరించిన జపాన్ * ఈక్వెడార్‌పై చివరి నిమిషం గోల్‌తో ఐవరీకోస్ట్ గెలుపు

**హోస్టన్:** అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ప్రపంచకప్ సాకర్ టోర్నీలో మాజీ ఛాంపియన్ జర్మనీ, హాట్ ఫేవరెట్ స్వీడన్ బోణీ కొట్టగా... ఐవరీ కోస్ట్ ఏకైక గోల్‌తో ఈక్వెడార్‌ను ఓడించింది. ఇక మరో అగ్రశ్రేణి టీమ్ నెదర్లాండ్స్‌ను జపాన్ నిలువరించింది. డ్రాతో ముగించింది.

హోస్టన్‌లో జరిగిన గ్రూప్-ఈ తొలి మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్ జర్మనీ గోల్స్ వర్షం కురిపించింది.తొలిసారి ప్రపంచకప్ ఆడుతున్న కురసావ్ జట్టును 7-1తేడాతో చిత్తు చేసింది. జర్మనీ స్టార్ ఫార్వర్డ్ కై హావర్జ్ రెండు గోల్స్ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. చిన్న దేశం కురసావ్ సైతం ఫుట్‌బాల్ అభిమానుల హృదయాలను గెలుచుకుంది.

### 21వ నిమిషంలో మ్యాజిక్

మ్యాచ్ ప్రారంభమైన నిమిషం నుంచే జర్మనీ దూకుడుగా ఆడింది. ఫార్వర్డ్లు కురసావ్ గోల్ పోస్ట్‌పై పదేపదే దాడులు చేశారు. 6వ నిమిషంలో జర్మనీ మిడ్‌ఫీల్డర్ ఫెలిక్స్ పెనాల్టీ బాక్స్ వెలుపల నుంచి కొట్టిన లోషాట్... నేరుగా నెట్‌లోకి దూసుకెళ్లింది. దీంతో జర్మనీ మొదటి గోల్ సాధించింది.జర్మనీ ఆధిక్యానికి 21వ నిమిషంలో కురసావ్ తెరదించింది. ఆ జట్టు తరఫున లివానో కొమెనెంసియా అద్భుతమైన గోల్ సాధించాడు. జర్మనీ డిఫెండర్లను తప్పిస్తూ ఎడమకాలితో కొట్టిన క్లాసిక్ షాట్ గోల్‌గా మారింది. ఈగోల్‌తో స్కోరు 1-1తో సమమైంది. ప్రపంచకప్‌లో కురసావ్‌కు మొట్టమొదటి గోల్.

### ఆ తర్వాతంతా జర్మనీలదే

కురసావ్ కొట్టిన గోల్ జర్మనీకి హెచ్చరికలా పనిచేసింది. జర్మనీ మరింత దూకుడు పెంచుతూ వరుసగా ఆరు గోల్స్ సాధించింది. నథానియల్ అందించిన కార్నర్ కిక్‌ను జర్మనీ డిఫెండర్ నికో స్కోటర్‌బెక్ బుల్లెట్‌లాంటి హెడర్ ద్వారా గోల్‌గా మలిచాడు. దీంతో జర్మనీ2-1 ఆధిక్యాన్ని సాధించింది.తొలి అర్ధభాగం ముగిసే సమయానికి 3-1తో ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్ధభాగంలో మరో నాలుగు గోల్స్ నమోదుచేసింది. జమల్ ముసియాల 47వ, నాథానియెల్ 68వ, డెనిజ్ ఉండవ్ 78వ, కై హావర్జ్ 88వ నిమిషంలో గోల్స్ అందించారు.

### గ్రాండ్‌గా ఆరంభించిన స్వీడన్

గ్రూప్-ఎఫ్‌లో ట్యునీషియాపై 5-1 గోల్స్ తేడాతో స్వీడన్ ఘన విజయం సాధించింది. 22 ఏళ్ల యాసిన్ అయారీ రెండు గోల్స్‌తో స్వీడన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆట ప్రారంభమైన ఏడు నిమిషాలకే యాసిన్ అయారీ స్వీడన్‌కు గోల్స్ ఖాతా తెరిచాడు. ఆ తర్వాత అలెక్సాండర్ ఐసాక్ (30వ) గోల్‌తో స్వీడన్ 2-0 లీడ్ సాధించింది. అయితే, ట్యునీషియా ఆటగాడు ఒమర్ రెకిక్ 43వ నిమిషంలో గోల్‌తో స్వీడన్ ఆధిక్యం 2-1కి తగ్గింది. కానీ, పదేపదే ట్యునీషియా గోల్ పోస్టుపై ఎటాక్ చేసిన స్వీడన్ ఫలితాన్ని సాధించింది. విక్టోర్ (59వ), మాట్టియస్ (84వ) గోల్స్‌తో స్వీడన్ విజయం ఖరారు అయింది. ఆట మరికాసేపట్లో ముగుస్తుందనగా యాసిన్ అయారీ మరో గోల్ సాధించి స్వీడన్‌కు తిరుగులేని 5-1 ఆధిక్యం అందించాడు. యాసిన్ పుట్టింది స్వీడన్‌లోనే అయినా మూలాలు ట్యునీషియావి. దీంతో గోల్స్ కొట్టిన రెండు సార్లు కూడా యాసిన్ సంబరాలకు దూరంగా ఉన్నాడు.

### చివరి నిమిషం గోల్‌తో ఐవరీ కోస్ట్

మరోవైపు గ్రూప్ ఈలో ఈక్వెడార్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐవరీ కోస్ట్ విజయం సాధించింది. 90వ నిమిషం వరకు ఇరుజట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. అయితే చివరి నిమిషంలో అమాద్ డియల్లో సాధించిన గోల్‌తో ఐవరీ కోస్ట్ ఈక్వెడార్‌పై 1-0 తేడాతో గట్టెక్కింది. గత 12 ఏళ్లలో ఫిఫా ప్రపంచ కప్‌లో ఐవరీ కోస్ట్‌కు ఇదే మొదటి విజయం.

### నెదర్లాండ్స్ ఆశలకు జపాన్ బ్రేక్

డాలస్ వేదికగా జరిగిన నెదర్లాండ్స్, జపాన్ గ్రూప్-ఎఫ్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠ రేపింది. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌చివరకు 2-2తో డ్రాగా ముగిసింది. ఈమ్యాచ్‌లో నెదర్లాండ్స్ కాస్త ఆధిపత్యం కనబరిచినా... చివర్లో కోకి ఒగావా గోల్‌తో జపాన్ ఊపిరిపీల్చుకుంది. నెదర్లాండ్స్ గెలుపు ఆశలపై నీళ్ల చల్లింది.

తొలి అర్ధభాగం గోల్ లెస్‌గా ముగిసింది. రెండో భాగంలోనే ఇరుజట్లు కలిసి ఏకంగా నాలుగు గోల్స్ నమోదుచేశాయి. తొలి 14 నిమిషాల్లోనే మూడు గోల్స్ వచ్చాయి. తొలుత నెదర్లాండ్స్ ఆటగాడు వాన్ వాన్ డైక్ 50వ నిమిషంలో తొలి గోల్ అందించాడు. 57వ నిమిషంలో జపాన్ ప్లేయర్ నకముర కూడా గోల్ సాధించి స్కోర్లను 1-1తో సమం చేశాడు. మరో ఏడు నిమిషాల్లోనే సమ్మర్‌విల్లే గోల్ చేయడంతో నెదర్లాండ్స్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కోకి ఒగావా హెడర్‌తో అద్భుత గోల్ అందించాడు. దీంతో 2-2తో డ్రా అవడంతో జపాన్ సంబరాలతో హోరెత్తించింది.

# 21 నుంచి తెలంగాణ టి20 క్రికెట్ లీగ్




**హైదరాబాద్, జూన్ 14(వార్త క్రీడా ప్రతినిధి)**
హెచ్‌సీఏ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టీజీ20 లీగ్ ప్రారంభానికి రంగం సిద్ధమైంది. జూన్ 21 నుంచి మొదలుకానున్న ఈటోర్నీ షెడ్యూల్‌ను విడుదల చేశారు. లీగ్‌లో 8 జట్లు పోటీపడుతుండగా.. ప్రతి జట్టు మిగతా అన్ని టీమ్‌లతో ఒక్కో మ్యాచ్ ఆడతుంది. తొలి మ్యాచ్‌లో పాలమూరు స్ట్రైకర్స్, అన్విత ఖమ్మం ఏసెస్ తలపడనున్నాయి. ఆ తర్వాత ప్రతి రోజు రెండు మ్యాచ్‌లు నిర్వహిస్తారు. జులై 7న లీగ్ దశ ముగుస్తుంది. పాయింట్ల పట్టికలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్‌కు చేరుకుంటాయి. జూలై9న ఎలిమినేటర్, క్వాలిఫయర్-1 మ్యాచ్‌లు.. జూలై10న క్వాలిఫయర్-2 మ్యాచ్‌లు జరుగుతాయి. 12న ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తారు. మ్యాచ్‌లన్నీ ఉప్పల్ స్టేడియంలో జరుగుతాయని నిర్వాహకులు ప్రకటించారు.

**టీజీ20 లీగ్ జట్లు:** పాలమూరు స్ట్రైకర్, అన్విత ఖమ్మం ఏసెస్, రంగారెడ్డి రైజర్స్, నల్గొండ నైట్స్, వరంగల్ వారియర్స్, మెదక్ ఫాల్కన్స్, హైదరాబాద్ ఈ ఛాంపియన్స్, కరీంనగర్ డైమండ్స్

# నితిన్, లికిత జోడీకి మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్

**పుణే:** ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నీలో హైదరాబాద్ ప్లేయర్లు సత్తా చాటారు. సుచిత్రా బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన నితిన్ కుమార్, లికితా శ్రీవాస్తవ జోడీ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ సాధించింది. టోర్నీలో పాల్గొన్న టాప్ జోడీ షట్లర్లను ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. కాగా నితిన్, లికితా జోడికి ఇది వరుసగా రెండో మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్. ఇటీవలే మరో జాతీయ టోర్నీలోనూ ఈ జోడీ టైటిల్ నెగ్గారు. మహిళల డబుల్స్ విభాగంలో శ్రేయ బాలా జీతో కలిసి లికితా శ్రీవాస్తవ రన్నరప్‌గా నిలిచింది. ఓవరాల్‌గా హైదరాబాద్‌లోని సుచిత్రా బ్యాడ్మింటన్ అకాడమీ ఆటగాళ్లను




ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయిలో పతకాలు కొల్లగొట్టేలా చేయడంలో విజయవంతమయ్యింది.




# అమెరికా- ఇరాన్ శాంతి ఒప్పందం
## సెన్సెక్స్ 736, నిఫ్టీ 231 పాయింట్లు వృద్ధి
# దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్

**ముంబై, జూన్ 15:** అమెరికా, ఇరాన్‌లు శాంతి ఒప్పందాన్ని ప్రకటించడంతో, భౌగోళిక రాజకీయ ఆందోళనలు తగ్గి, ప్రపంచ మార్కెట్లలో రిస్క్ అపెటైట్ పెరగడంతో ఇన్వెస్టర్ సెంటిమెంట్ మెరుగుపడింది. దీంతో భారత ఈక్విటీ బెంచ్ మార్క్ సూచీలు సోమవారం భారీగా లాభాలతో ముగిశాయి. బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 736.38 పాయింట్లు (0.97 శాతం) పెరిగి 76,264.33 వద్ద ముగియగా, నిఫ్టీ 231 పాయింట్లు (0.98 శాతం) లాభపడి 23,853.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ టెక్నికల్ అవుట్‌లుక్‌పై వ్యాఖ్యానిస్తూ, 24,000 మార్క్ ఒక ముఖ్యమైన తక్షణ నిరోధక ప్రాంతంగా మిగిలి ఉందని నిపుణులు తెలిపారు. "దిగువ వైపున, 23,800 జోన్ తక్షణ మద్దతు ప్రాంతంగా ఉంది. ప్రస్తుత సానుకూల నిర్మాణాన్ని కొనసాగించడానికి ఈ శ్రేణికి పైన నిలబడటం కీలకం," అని ఒక విశ్లేషకుడు పేర్కొన్నారు.నిఫ్టీలోని భాగమైన ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, సెషన్ సమయంలో పెట్టుబడిదారుల నుండి బలమైన ఆసక్తిని పొంది, అగ్రగామిగా నిలిచాయి.ఈ ర్యాలీ విస్తృత మార్కెట్లలో కూడా కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.29 శాతం పురోగమించగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 1.11 శాతం పెరిగింది. రంగాల వారీగా చూస్తే, రియల్ ఎస్టేట్ స్టాక్స్ లాభాలకు నాయకత్వం వహించాయి.నిఫ్టీ రియల్టీ సూచీ రోజులో 4 శాతానికి పైగా పెరిగింది. పెట్టుబడిదారులు దేశీయ వినియోగ ఆధారిత రంగాలలో తమ పెట్టుబడులను పెంచడంతో, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్, నిఫ్టీ ఆటో సూచీలు కూడా విస్తృత మార్కెట్ కంటే మెరుగైన పనితీరును కనబరిచాయి. అయితే, ఫార్మాస్యూటికల్ స్టాక్స్ విస్తృత మార్కెట్ ర్యాలీలో వెనుకబడ్డాయి, సెషన్ సమయంలో నిఫ్టీ ఫార్మా సూచీ అత్యంత బలహీనమైన రంగాల సూచీగా నిలిచింది.

పశ్చిమ ఆసియాలో నాలుగు నెలలుగా కొనసాగుతున్న సంఘర్షణను ముగించే లక్ష్యంతో అమెరికా, ఇరాన్‌లు శాంతి ఒప్పందానికి అంగీకరించాయన్న వార్తలను మార్కెట్ వర్గాలు స్వాగతించాయి. నివేదికల ప్రకారం, రెండు దేశాలు అన్నిరంగాలలో సైనిక కార్యకలాపాలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. దీనితో ఈ ప్రాంతంలో స్థిరత్వం మెరుగుపడుతుందనే ఆశలు చిగురించడంతో పాటు, ప్రపంచ ఇంధన సరఫరాకు అంతరాయం కలుగుతుందనే ఆందోళనలు తగ్గాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడంతో అన్ని రంగాలలోనూ విస్తృతంగా కొనుగోళ్లు జరిగాయి. ఫలితంగా, ప్రధాన, ఇతర మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య శాంతి ఒప్పందం ప్రకటన పశ్చిమ ఆసియాలోని సంఘర్షణకు సంబంధించిన ఆందోళనలను తగ్గించడంలో సహాయపడిందని, పెట్టుబడిదారులు రిస్క్ ఆస్తుల వైపు మళ్లడానికి ఇది ప్రోత్సహించిందని విశ్లేషకులు తెలిపారు.

గత నాలుగు నెలలుగా కొనసాగుతున్న అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు సద్దుమణిగే సూచనలు కనిపిస్తుండటంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. ఈ పరిణామం ముడి చమురు ధరలలో మరింత స్థిరత్వంపై అంచనాలను కూడా పెంచింది. దీనిని సాధారణంగా భారత ఆర్థిక వ్యవస్థకు, కార్పొరేట్ ఆదాయాలకు సానుకూలంగా పరిగణిస్తారు.

ఇంధన దిగుమతులపై అధికంగా ఆధారపడే భారత్ వంటి దేశాలకు ఈ పరిణామం పెద్ద ఊరటనిచ్చే అంశం. చమురు ధరలు తగ్గుదల వల్ల ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చి, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని మార్కెట్



# డాలర్‌పై బలపడిన రూపాయి

**ముంబై, జూన్ 15:** అంతర్జాతీయంగా చోటు చేసుకున్న కీలక పరిణామాలతో నేడు ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ భారీగా బలపడింది. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందన్న వార్తల నేపథ్యంలో ముడి చమురు ధరలు పతనం కావడంతో రూపాయి ఏకంగా 58 పైసలు లాభపడింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో 94.70 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన రూపాయి, ఆ తర్వాత మరింత పుంజుకుని 94.60వద్ద స్థిరపడింది. గత సెషన్‌లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 95.18 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధానికి ముగింపు పలుకుతూ శాంతి ఒప్పందం కుదిరిందని, దీనిలో భాగంగా వ్యూహాత్మక హర్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తారని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సానుకూల పరిణామాలకు ప్రధాన కారణమైంది.

### పతనమైన ముడిచమురు ధరలు

గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర దాదాపు 5శాతం పడిపోయి 83డాలర్లకు చేరగా, యుఎస్ డబ్ల్యుటిఐ కూడా 5శాతానికి పైగా తగ్గి 80 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ముడి చమురు ధరలు తగ్గడం భారత్‌కు పెద్ద ఊరటనిచ్చే అంశమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతిదారులలో ఒకటైన భారతదేశానికి, ధరలు తగ్గడం వల్ల దిగుమతి బిల్లు గణనీయంగా తగ్గుతుంది. ఇది దేశ కరెంట్ అకౌంట్ లోటు (సిఎడి)పై ఒత్తిడిని తగ్గించి, ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుంది.




# భారత్ ఇన్నోవేట్స్‌లో 30కు పైగా ఒప్పందాలు

**న్యూఢిల్లీ, జూన్ 15:** ఫ్రాన్స్‌లోని నైస్‌లో నిర్వహిస్తున్న 'భారత్ ఇన్నోవేట్స్'లో ఉమ్మడి పరిశోధన, విద్యార్థుల మార్పిడి కోసం అంతర్జాతీయ మార్గాలను బలోపేతం చేయడానికి 30కి పైగా అవగాహన ఒప్పందాలు, ఉమ్మడి ప్రకటనలపై సంతకాలు జరిగాయి. దీంతో భారత్ ఇన్నోవేట్స్ 2026 ప్రారంభ రోజు ఆవిష్కరణ ఒప్పందాలు, డీప్‌టెక్ భాగస్వామ్యాలు, వ్యూహాత్మక చర్చలతో నిండిపోయిందని సోమవారం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారతీయ, ప్రపంచ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆవిష్కరణ కేంద్రీకృత అవగాహన ఒప్పందాలు, ఉమ్మడి ప్రకటనలు కుదిరాయి. వీటిలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత, పరిశోధన సహకారం, స్టార్టప్ మద్దతును ప్రోత్సహించడానికి భారతీయ ఉన్నత విద్యా సంస్థలు లేదా ఇంక్యుబేటర్లు, ఫ్రెంచ్ లేదా గ్లోబల్ ఇంక్యుబేటర్ల మధ్య 12 ఒప్పందాలు జరిగాయి. భారతీయ ఆవిష్కర్తలకు సాంకేతిక అభి వృద్ధి, వాణిజ్యీకరణ, మార్కెట్ ప్రాప్యతను సులభతరం చేయడానికి ప్రముఖ గ్లోబల్ కార్పొరేషన్లతో 16 ఒప్పందాలు ఉన్నాయి.ఇంకా, విద్యార్థుల మార్పిడి, ఉమ్మడి పరిశోధన, ఆవిష్కరణలకు మద్దతు, విద్యా సహకారం, ప్రతిభ అభివృద్ధిలో సహకారాన్ని పెంపొందించడానికి 13 ఫ్రెంచ్ విశ్వవిద్యాలయాలు, 11 ఐఐటీలు, ఐఐఎస్‌సిలతో భాగస్వామ్య ఒప్పందాలపై సంతకాలు చేశాయి. అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్, ఇండియా-ఫ్రాన్స్ ఎటిఎల్ బ్రిడ్జ్, ఫ్రాన్స్‌లో మొట్టమొదటి స్కూల్ ఇన్నోవేషన్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రెండు దేశాల యువ ఆవిష్కర్తల మధ్య సహకారాన్ని సులభతరం చేయడం ద్వారా భారతదేశపు అటల్

# బెస్ట్ బ్యూటిఫుల్ ఎయిర్‌పోర్టులుగా
## నవీ ముంబై, గువాహతి విమానాశ్రయాలు

**ముంబై, జూన్ 15:** ప్రతిష్టాత్మకమైన ప్రిక్స్ వెర్సైల్స్ ఆర్కిటెక్చర్, డిజైన్ అవార్డుల ద్వారా తమకు చెందిన రెండు విమానాశ్రయ ప్రాజెక్టులు నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, గువాహటిలోని లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త టెర్మినల్ 2 ప్రపంచంలోని 'అత్యంత అందమైన విమానాశ్రయాలు 2026' జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఈ గుర్తింపుతో, వాస్తుశిల్ప నైపుణ్యం, సుస్థిరత, ప్రయాణీకుల కేంద్రీకృత డిజైన్‌కు గాను ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన ఏడు విమానయాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఈ రెండు భారతీయ విమానాశ్రయాలు స్థానం సంపాదించాయి.పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో ఏటా ప్రదానం చేసే ప్రిక్స్ వెర్సైల్స్ అవార్డులు, నూతనత్వం, సాంస్కృతిక గుర్తింపు, పర్యావరణ బాధ్యతలను మిళితం చేసే సమకాలీన వాస్తుశిల్ప విజయాలను ప్రశంసిస్తాయి. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 1, దాని విశిష్టమైన తామర పువ్వు ప్రేరేపిత వాస్తుశిల్పం, భవిష్యత్ డిజైన్‌కు గాను గుర్తింపు పొందింది. ఈ టెర్మినల్, సాంకేతికత, కళ, కార్యాచరణలను సమన్వయం చేసి, ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభవాన్ని అందిస్తూనే, ఆధునిక ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగాలనే భారతదేశ ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది. ఇదిలా ఉండగా, గువాహటిలోని లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 2, ఆ ప్రాంతపు పర్యావరణ, సాంస్కృతిక వారసత్వం నుండి ప్రేరణ పొందిన తన డిజైన్‌కు ప్రశంసలు అందుకుంది.ఈశాన్య భారతదేశానికి ఒక కీలక ప్రవేశ ద్వారంగా నిలిచిన ఈ టెర్మినల్, వెదురు ఆర్కిడ్ నుండి నిర్మాణ స్ఫూర్తిని పొందింది. ఇది ఆ ప్రాంతపు గొప్ప జీవవైవిధ్యాన్ని చాటిచెప్పే బయోఫిలిక్ డిజైన్ సూత్రాలను పాటిస్తూనే, సుస్థిరత, కార్యాచరణ సామర్థ్యాన్ని కూడా నిర్ధారిస్తుంది.







# ద్రవ్యోల్బణం 5.6శాతం ఉండే ఛాన్స్

**న్యూఢిల్లీ, జూన్ 15:** 2027 ఆర్థిక సంవత్సరంలో భారతదేశపు ప్రధాన ద్రవ్యోల్బణం సగటున 5.6 శాతంగా ఉండే అవకాశం ఉందని, 50 బేసిస్ పాయింట్ల కంటే ఎక్కువ వడ్డీ రేట్ల పెంపును ఆశించలేమని సోమవారం ఒక నివేదిక తెలిపింది. ఇంధన, ఎల్ నినో షాక్‌లు ఆహార, ఇంధన ధరలను పెంచుతున్నందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2026 మూడవ, నాల్గవ త్రైమాసికాలలో రెండుసార్లు వడ్డీ రేట్లను పెంచి, రెపో రేటును 5.75శాతానికి తీసుకువెళ్లే ఒక స్వల్ప వడ్డీ రేట్ల పెంపు ప్రక్రియను మాత్రమే చేపట్టవచ్చని హెచ్‌ఎస్‌బిసి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ నివేదిక పేర్కొంది. "ప్రస్తుతానికి మేము 50 బేసిస్ పాయింట్ల కంటే ఎక్కువ వడ్డీ రేట్ల పెంపును అంచనా వేయడం లేదు, ఎందుకంటే ద్రవ్యోల్బణంలో కొంత పెరుగుదలను ఆర్‌బిఐ తాత్కాలికమైనదిగా పరిగణిస్తుందని నమ్ముతున్నాము" అని ఆ నివేదిక తెలిపింది.

## ఏప్రిల్‌లో కరెంట్ ఖాతా మిగులు
# 4.7 బిలియన్ డాలర్లు



**ముంబై, జూన్ 15:** స్టాక్ మార్కెట్ల నుండి నికర విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల (ఎఫ్‌పిఐ) ప్రవాహం పెరిగినప్పటికీ, గత ఏడాది ఇదే నెలలో 4.8 బిలియన్ డాలర్ల లోటుతో పోలిస్తే, ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత్ 4.7 బిలియన్ డాలర్ల కరెంట్ ఖాతా మిగులును నమోదు చేసిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) సోమవారం విడుదల చేసిన ప్రాథమిక గణాంకాలు వెల్లడించాయి. ఈ నెలలో సేవల ఎగుమతులు పెరగడం, విదేశాలలో పనిచేస్తున్న భారతీయుల నుండి రెమిటెన్సులు అధికంగా రావడం వల్ల ఈ మిగులు సాధ్యమైంది. నికరసేవల ఎగుమతులు ఈ నెలలో 18.6 బిలియన్ డాలర్లకు బలపడ్డాయి, గత ఏడాది ఏప్రిల్‌లో ఇది 15.9 బిలియన్ డాలర్లుగా ఉంది. గణాంకాల ప్రకారం, సేవల ఎగుమతులు 37 బిలియన్ డాలర్లుగా ఉండగా, దిగుమతులు 18.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రధానంగా రెమిటెన్సులతో కూడిన నికర బదిలీలు, గత ఏడాది ఇదే నెలలో 9.4 బిలియన్ డాలర్లుగా ఉండగా, ఏప్రిల్‌లో 16 బిలియన్ డాలర్లకు గణనీయంగా పెరిగాయి. నికర ఆదాయ లోటు 3 బిలియన్ డాలర్ల నుంచి 1.9 బిలియన్ డాలర్లకు తగ్గింది. మూలధన ఖాతా విషయానికొస్తే, నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) గత ఏడాది ఇదే నెలలోని 1.6 బిలియన్ డాలర్ల నుంచి 2026 ఏప్రిల్ నాటికి 7.4బిలియన్ డాలర్లకు పెరిగాయి. అదే సమయంలో, దేశంలోకి స్థూల ఎఫ్‌డీఐ ప్రవాహాలు 5 బిలియన్ డాలర్ల నుంచి 11.4బిలియన్ డాలర్లకు రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి.అయితే, నికర విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు (ఎఫ్‌పిఐ) ఈ నెలలో 8.7 బిలియన్ డాలర్ల మేర బయటకు వెళ్లాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14